భక్తవిజయమను

పతివ్రతాచరిత్రములు.

రెండవభాగము.

ఇది స్త్రీలకు, బాలికలకు అత్యంతోపయోగ మగునటుల

వ్రాయబడినది.

ప్రకాశకులు:

కర్రా అచ్చయ్యా అండు సన్సు

బుక్కు-సెల్లర్సు, రాజమండ్రి.

మొదటికూర్పు 1000 ప్రతులు

కాకినాడ:

స్కేప్ అండ్ కో., లో కె. సుబ్బారాయుడు బ్రదర్సువారిచే

ముద్రింపబడియె.

1925. [వెల 0—8—0.

:o:

		పుట.
1	పుష్పవేణి దేవిచరిత్రము	1
2	అమృతవల్లి దేవిచరిత్రము	10
3	మందారవల్లిచరిత్రము	17
4	మీనాగ్ దేవిచరిత్రము	23
5	రత్నావతీచరిత్రము	28
6	లలితా దేవిచరిత్రము	36
7	రుక్మిణీ దేవిచరిత్రము	40
8	రత్నమాలికాచరిత్రము	48
9	కుంతీదేవిచరిత్రము	64
10	సరసాదేవిచరిత్రము	75
11	ఊర్మిళా దేవిచరిత్రము	77
12	లీలావతీచరిత్రము	83
13	సుభద్రాదేవిచరిత్రము	89
14	దేవకీదేవిచరిత్రము	95
15	చారుమతీ దేవిచరిత్రము	103
16	సతిసోనారాణిచరిత్రము	111
17	సక్కుబాయిచరిత్రము	118
18	వీరరాఘవదేవిచరిత్రము	122
19	సతీలీలావతిచరిత్రము	126
20	పద్మినీదేవిచరిత్రము	131

ఓం.

శ్రీరస్తు.

భక్తవిజయమను

పతివ్రతాచరిత్రలు.

రెండవ భాగము.

పుష్పవేణిదేవిచరిత్రము.

పూర్వము చోళదేశమునకు కాంచీపురము ముఖ్యపట్టణము గానుండెను. ఆపురవరంబును పుష్పరథుండను భూపాలు డేలుచుండెను. పుష్పరథునికి సంతానము లేనందున నాతడు మిగుల చింతించి యాపురంబున కామాక్షీసమేతుడై వెలసియున్న యేకాంబరనాథస్వామినిగూర్చి జాయాసహితుండై దీర్ఘకాలము తపంబొనర్చెను. అంత నాదంపతుల దీర్ఘతపస్సునకు మెచ్చి యేకాంబరనాథుడొక్కనాడు స్వధర్మిణీసహితుండై వృషభవాహన మధిరోహించి వారికి ప్రత్యక్షమై యిట్లు చెప్పెను, "ఓపుణ్యాత్ములారా! మీయొక్క తపఃప్రభావంబునకు నేను మిగుల సంతసించితిని మీకు గావలసిన వరముల వేడికొనుడు ప్రసాదించెద"ననిన యవ్వధూవరు లాదంపతులకు సాష్టాంగదండప్రణామంబు లాచరించి యనేక విధముల

నుతించి ముకుళితహస్తులై నిలిచి యిట్లు చెప్పిరి. "జగన్నుతులారా౦దుల కా
చిరకాలమునుండి మేము సంతానహీనుల మై యుంటిమి. కావుం గాను,
మాకొక పుత్రుని ప్రసాదింప ప్రార్థించు చున్నారము." అనిన వి సుగు
యాగరశకంఠుడాదంపతులను వీక్షించి "మీకొక్క పుత్రిక మాత్రము వములు. గా
గల్గు" నని నుడివి సతీసహితంబుగ నంతర్ధాన మొందెను. మేల్కా
అంత గొన్నిదినంబుల కాశంకరుని యనుగ్రహమున నాపుచి పరిశుభ
దినమున కొక్క పుత్రికారత్నం బుద్భవించెను. ఆబిడ్డకు పుష్పవే గృహాకృ
యని నామకరణంబిడి యతిగారాబంబున నామెను బెంచుచు, వేదకి యుపో
శాస్త్రపురాణేతిహాస ధర్మములయం దామెను నేర్పరురాలినిగ వచారము
జేయుచు, నత్యంత ప్రేమతో సాకుచుండెను. అంతగొన్ని దినంబులత్తే ష్టంబగ
కన్యకామణి పెరిగి పెద్దదై యావనవంతురాలయ్యెను. అంట్టి మగనిక
కొన్నాళ్ళకాతనికడకు సదాశివుండను నొకమహర్షి విచ్చేసెనుయుంబు గ
రాజాతనికి యర్ఘ్యపాద్యాదులిచ్చి పూజించి యుచితాసనంబునకనకవస్తు
గూర్చుండజేసి రాజు దీవనలందెను. అంత నమ్మహర్షి రాజున మోతుస
కుశలమడుగగా నతడు "మౌనివర్యా! తమవంటి తాపసోత్తముల దయాతుమార్గ
మామీద నున్నచో మాకేమికొదువ? అయినను తమరు మాగృ అం
హంబున గొన్ని దినంబులుండ ప్రార్థితులని విన్నవించి యాఋషిహాము
పుంగవుని తన గృహంబున గొన్నిదినంబు లుంచుకొని యొక్కదిన పుష్పవే
బున తన కుమారీరత్న మున్న యంతఃపురమునకు బంపించెనుగి కడవ
అచ్చోట పుష్పవేణి మునినిగాంచి నమస్కరించి యర్ఘ్యపాద్యాదులచేరిమితా
నతనిని బూజించి యుచితాసనంబున నాతనిం గూర్చుండబెట్టి వివిధో దికి వం
చారంబుల నతని పూజించుచు, పంచభక్ష్యపరమాన్నములు వెంట
బలగు పదార్థంబు లతనికి భోజనము బెట్టి యిట్లడిగెను. "మహాత్మా చి పురో
మూఢలు నవివేకలు నగుస్త్రీలకు నెవ్విధంబున పతివ్రతాప్రతనిసుకొ
భావంబు జేకురగలదు? ఆత్మజ్ఞానోదయ మెట్లు వచ్చును? అని యడిగిత్తమునిగ

కులాంగనదుల కాబుషివతంసు డెంతయు సంతసించి యిట్లు చెప్పందొ
కొప్పంగెను.

అనిన వి సుగుణభూషణీ! వినుము. ఈభూలోకమందు సతులకు పతులే
హాత్రిమ వములు. గావున నేనారీమణి యనుదినంబును తనభర్తకంటె ముందు
మేల్కాంచి భర్త పదారవింద ధ్యానము గావించి స్నానమాచ
నాపుంచి పరిశుభ్రమగు పుట్టంబులను ధరించి పతిపాదములు కండ్లనద్దుకొ
పుష్ప వే గృహకృత్యములను దీర్చికొని ప్రాణకాంతుడు పడకనుండి లేచు
చు, వేరికి యుపొప్పటనుండి యతని నర్ఘ్యపాద్యాది విధులం బూజించి షోడ
రాలినిగ పచారములు జేసి యాతనియనుమతిమీద వంటశాలకు జని
దినంబులర్త్తిష్టంబగు పదార్థంబులు పచనము గావించి వేళ కతని కన్నంబు
ం. అంట్టి మగనిమాట కెదురాడక సంచరించునేని అట్టి నాతికి ఆత్మజ్ఞాన
చ్చే సెనుయుంబు గలుగును! మఱియు మానవులకు జీవిత కాల మత్యల్పమగు.
సనంబునకనకవస్తువాహనపుత్రమిత్రకళత్రాది సంసార యోగంబుననుండుట
రాజున మోక్షసాధనమున కనేకవిఘ్నములు పొడసూపుచుండునని చెప్పి
ముల దయాక్షమార్గముకూడ నామె కుపదేశించి వెడలెను.

రు మాగ అంత గొన్ని నాళ్లకు పుష్పరథుండు తన పుత్రికారత్నమునకు
యాబుషివాహము జేయదలంచి వివిధ దేశపు రాజపుత్రుల చిత్రములను దెప్పిం
యొక్క దిన పుష్ప వేణికిచ్చెను. ఆమె యాపటములను బాగుగ వీక్షించి మిగుల
ంపించెను గి కడపట మాళవదేశ రాకుమారుని పటంబు దిలకించి తలవంకించి
ద్యాదులచరిమి తానందకందళితహృదయారవిందురాలై మిగుల లజ్జపడినిరాము
వివిధోక దికి వంచి కీలుబొమ్మవలె నూరకుండెను. ఈసంగతి గనిపెట్టి
ములు వెంటనే తనకుమార్తె నంతఃపురంబున కంపివైచి యొకనౌకరును
మహాత్మ్యాచి పురోహితుని కొనిరమ్మనిన యాతడును వెంటనే పురోహితుని
తివ్రతాప్రటనిడుకొనివచ్చి రాజసన్ముఖంబున నిడిచెను. పుడమీశు డాభూసు
అని యడిగిత్తమునిగాంచి నమస్కారమునుజేసి “ విప్రశ్రేష్ఠా ! నాపుత్రిక,

పుష్పవేణి సింధురయానవసవంతురాలై యింటనున్నది. ఇక నామె నింట నుంచుట పాడిగాదు. వెంటనే కన్యాదానం బియ్యదలచి యున్నాడను. గాన తమరు సుముహూర్తంబు నిర్ణయింపుడన పాతకుడు వల్లెయని యొక్క సుముహూర్తంబు నొకపత్రముపై లిఖించి రాజునకు సమర్పించెను. అట్టిశుభలేఖంగొని రాజు తగు దక్షిణతో నొకపండితుడగు బ్రాహ్మణుని చేతికిచ్చి మాళవభూపాలుని కంపెను. మాళవదేశాధీశుడును శుభలేఖంగొని మిగుల యానందించి తనకొమరుండగు సుప్రకాశునకు జూపి కళ్యాణమునకై పలయు ప్రయత్నములు గావించుచుండెను.

అంత సుప్రకాశు డొకనాడు తనజనకుని గాంచి "తండ్రి పతులు సతులను విడిచి యొంటరిగా నుండినపక్షమున మిగుల నపఖ్యాతులు దేగలరని త్రిమూర్తులగు బ్రహ్మవిష్ణు మహేశ్వరులు సహితము తమ భార్యల నెడబాసియుండక శివుడు పార్వతిని తనజటాజూట మందుంచుకొనెను. అట్లే విష్ణుమూర్తి తన వక్షస్థలమున లక్ష్మినిగూర్చుండ బెట్టుకొనెను. అదేప్రకారము బ్రహ్మ సరస్వతిని వాక్కున నిలుపుకొనెను. అదియునుగాక, జనకా! యీప్రపంచమున మిగుల పతివ్రతాశిరోమణియగు సతి లభించుట దుర్లభము. కావున నాకు వివాహావక్కరలేదు" అనిపలికి తండ్రి యెన్నివిధముల బ్రతిమాలుకొనినను వినక పెంకెపట్టుపట్టి "తాబట్టిన కుందేటికి మూడేకాళ్లన్న" సామెవలె తన పట్టినపట్టు వదలక తన మంత్రికుమారుండగు సునీతియను వానిని జతగాగొని యుత్తరాభిముఖుడై ప్రయాణమై పోవుచుండెను. మార్గంబులం దటవులలో వేటాడుచు కందమూలఫలంబులు భక్షింపుచు మహాఋషులను దర్శించుచు వారివద్దకు జేరి నమస్కరిం "ఋషిపుంగవులారా! నన్ను శిష్యునిగా జేసికొని మోక్షమార్గముపదేశింపు డని వేడుచుండ కట్టకడపట అచలుం డ నొక్క తాపసోత్తము డాతనియందు గరుణించి వారిద్దరి

తనశిష్యులనుగా జేసికొనెను. సుప్రకాశుండును సునీతియు ననేక దినంబులు తమ్మా మునీశ్వరుడు మెచ్చుకొనునట్లు వర్తింపుచు వేద వేదాంతాది పరతత్వంబు లెఱుంగుచుండిరి.

ఈకథ యిట్లుండ నచ్చోట పుష్పరథమహారాజు మాళవదేశపు రాజు తనకంపిన ప్రత్యుత్తరమును జూచి మిగుల ఖిన్నుడై తన పుత్రికనుజూచి అమ్మా! నేనంపించిన శుభపత్రిక చేరకము నుపే యారాకొమరుడు తనకు వివాహాపేక్ష లేదని విరక్తిబొంది మంత్రికొమరుండగు సునీతితోగలిసి దేశాటనమునకు బోయి నట్లు మనకు ప్రత్యుత్తరము వచ్చిచేరెను. అనిపలికి యాకమ్మను పుత్రికచేతి కందిచ్చె. పుష్పవేణి యాలేఖను కడవరకు జదివి తల్లిదండ్రులను వీక్షించి యిట్లనెను "జననీ జనకులారా! నేను ప్రయాణమై పోయి నాభర్తయగు సుప్రకాశుని వెదకికొనివచ్చెద. కాబట్టి నాకు వలసినంత ధనమును పరివారమును సప్లయిచేయుడు" ఈమాటలు విని తల్లిదండ్రులు అమ్మా! నీకాతఁ డింతవరకును భర్త గాలేడు, అయినను నీవాతని వెదకి తీసికొనివచ్చుట మాటలతో లేదు గావున నేనట్టి రాకుమారు నీభూవలయమంతయు వెదకియైన రప్పించెద. నాసైన్యము నంతను బంపియైనను వానిని తెప్పించి నీకు పతిగా గూర్చి డెబ్బది యాగంబుల వివాహ మొనర్చెద. చింతింపకుము. ధైర్యమునుండు మన యామాటలను లక్ష్యపెట్టక రాకుమారి తండ్రీ! నాప్రయత్నమున కడ్డము రాకుడు. నాభర్తను విడనాడి నేనొక నిమేషమైననుండనోప. నాముద్దు చెల్లించుడని చెప్పి మాఱువల్కక వేగముగా నొక పల్లకియందు గూర్చుండి తన సైన్యంబులు తోడ నంటిరా, నుత్తరాభిముఖురాలై ప్రయాణ మొనర్చుచుండెను. చోళరాజును, చేయునది లేక తనకూతు క్షేమమరయుటకై యప్పుడప్పుడు తన బంట్రోతుల నంపించుచు వర్తమాన మరయుచుండెను.

అంత నాపుష్పవేణీదేవి నదులను దాటుచు పర్వతముల నెక్కు చు దిగుచు నడవులలో బ్రయాణము జేయుచు, పుణ్యక్షేత్రములను వీక్షించుచు కొండగుహాలయందు సుచరిత్రాశునిగూర్చి వెదకుచుండెను. అచ్చట సుచరిత్రాశుడు అచలగురునిచే యాజ్ఞాపింపబడి పరమసాధ్వీ మణి తన్ను బరిణయ మాడనున్నదని విని మంత్రికుమారునిగూడి ఋషివర్యునిచే దీవనలంది పురంబునకు బోవుచుండెను. తమతమ వాహనముల నెక్కి ప్రయాణముచేయుచు నారాజకొమరుండును మంత్రి కొమరుండును మార్గమధ్యమున నొక వటవృక్షంబుక్రింద దిగి వన్యఫలంబులను భక్షించి జలంబునుద్రాగి యారేయి యచ్చోటనే బరుండి హాయిగా నిద్రించుచుండిరి. అంతనుంచినిశాసమయుమం దొక పెనుబాము విషముగ్రక్కుచు బుస్సుమనుచు శీఘ్రగతిని వీరిపైపున వచ్చుచుండెను. అంతకు ముందుగనే మేల్కాంచిన మంత్రికుమారు డిదిగాంచి రాజకుమారుని త్వరితముగ లేపి, సోదరా! పెద్దసర్ప మొకటి మంటలను వెడలగ్రక్కుచు మనపైకి వచ్చుచున్నది. లెమ్ము. లెమ్ము. అని హెచ్చరించగా వారిద్దఱును తమ విల్లమ్ములను ధరించి తత్క్షణమే యాయురగమును గొట్టిరి; గాని వారిద్దఱు వేసినయమ్ములలో నొక్కటైన నాభుజంగమునకు దగులనికతంబున నది చఱ్ఱున మంటలను గ్రక్కుచు వారివైపునకు వచ్చెను. మెఱుపుతీగవంటి యాకాంతికి తాళలేక వారిరువురు గనులుమూసికొనిరి. తత్క్షణమే యాపాము రాజ పుత్రుని గఱచి పారిపోయెను. వెంటనే సుచరిత్రాశునికి విషమువ్యాపింపగా నేలంబడి మూర్ఛిల్లి ప్రాణంబువిడిచెను. తనస్నేహితునికి వాటిల్లినవిపత్తునకు మిగుల వగచి మంత్రికొమరుం డేడువ నారంభించెను.

ఇంతలో పుష్పవేణి తన పరివారంబులతో ననేక దేశంబులు దిరిగితిరిగి విసిగి వేసారి యామార్గమునం బోవుచు మఱ్ఱిచెట్టుక్రింద దుఃఖించుచున్న మంత్రికొమరుని గాంచి సంగతి యెఱింగి యామెయు

వాశవముపైబడి హా, ప్రాణేశ్వరా ! యని గొల్లున నేడువ నారంభించెను. అవ్విధంబున దుఃఖించుచున్న పుష్పవేణినిజూచి మంత్రిపుత్రుడు అమ్మా! కష్టసుఖములు, కలిమిలేములు, కావడికుండలు, విధివశంబున వచ్చుచు బోవుచు నుండును, కావున విచారింపవలసిన పని లేదు. అనిచెప్పి యామె దుఃఖము నించుక ఉపశమనంబు జేసి యాపుష్పవేణికి గల వైరాగ్యమునకు మిగుల నచ్చెరువొందె యామెకు నమస్కరించి తల్లీ ! విచారించిన నేమి ప్రయోజనము ! గతజలసేతుబంధన మేమి ప్రయోజనము ! ఇకముందు జరుగవలసిన సంగతులను యోజింపుడని వచించెను. అంత పుష్పవేణికి గల వ్యసనము తగ్గించుకొని ధైర్యముదెచ్చుకొని చితిపేర్పింపజేసి చితియంటించగానే తాను గూడ నయ్యగ్నిగుండప్రవేశంబు గావించుట కుద్యుక్తురాలై యుండగా నామె పతివ్రతాప్రభావంబునకు మెచ్చి బ్రహ్మవిష్ణుమహేశ్వరులును, ఇంద్రాదిదేవతలు నచ్చోటికివచ్చి పుష్పవేణిం బట్టుకొని అమ్మా ! నీమనోదృఢమగు పతిభక్తికిని, నీవైరాగ్యమునకును మేము చాల యానందించితిమి. అనినుడివి వెనువెంటనే యారాకొమరుని పునర్జీవితుని గావించిరి.

సుప్రకాశు డమ్మయ్యా! యెంతనిద్రబోయి లేచినానని తెలివిగాంచి తన ముందర బ్రహ్మాదిదేవతలను గాంచి నమస్కరించి యనేక విధంబుల కొనియాడెను. అద్దేవతలును సుప్రకాశుని పుష్పవేణిని యాశీర్వదించి వారిద్ద రనేకవర్షంబు లీప్రపంచమున నష్టయిశ్వర్యములననుభవించి తదనంతరము మోక్షమునకు బోవునట్లు వరంబు లొసగి మాయమైరి.

తదనంతరంబు సుప్రకాశుడును, పుష్పవేణియు మంత్రికుమారుండును గలిసి తమసైన్యంబులను దోడ్కొని అచలగురుపు వద్దకు

బోయి యతనికి నమస్కరించి జరిగిన సమాచారంబెల్లను విన్నవించి యాతనివద్ద సెలవు పుచ్చుకొని మిగుల సంతోషముతో పరివారమును నడపుకొనుచు వచ్చుచుండిరి. ఇవ్విధంబున వచ్చుచుండు వార్త చోళదేశపురాజు చారులవలన విని భేరీఢక్కాది మృదంగ వాద్యములతోడను రథగజతురగపదాతులతోడను తన కూతుని యల్లుని నెదుర్కొని మిగుల నానందంబున తన పట్టణమునకు గొనివచ్చి తన పుత్రికయొక్క మాహాత్మ్యమునకు మెచ్చుకొనుచు నామెను వేనోళ్ల బొగడి ఆనందసముద్రమున మునిగియుండెను.

అచ్చట మాళవదేశాధీశుండును తనపుత్రుడగు సుప్రకాశుండు సునీతితోడ వచ్చి చోళరాజువద్దనున్నట్లు తెలిసికొని వివిధము లగువాద్యంబులతోడను చతురంగబలముతోడను సకలబంధు మిత్ర విద్వజ్జన పురోహిత వంది మాగధ కవిగాయకులతోడను, చోళదేశమునకు బోయి సుప్రకాశుని జూచి మిగులసంతసించి పుష్పవేణీ వృత్తాంతంబుగూడ నామూలాగ్రముగా నెఱింగి కోడలిని దగ్గరకు జేరదీసి తల్లీ! యింతచిన్నవయస్సుననే నీకింత పతిభక్తియుండుట మాపూర్వ జన్మసుకృతము సుమా! అహా! నారీరత్నమా! పతివ్రతాతిలకమా! సుగుణభూషణీ! జగన్మాతా! మావంశము నశించకుండ నిల్పి మమ్ముద్ధరించితివి. ఇంత గొప్ప పతిభావముగల నీవు మాకు కోడల వగుటయే మాభాగ్యము మాజన్మములు పావనంబయ్యె నని పెక్కువిధంబుల నుతించి చోళభూపాలుని జేరజేరి రాజా! యిక శోభనోద్యోగంబు సేయింపుమని యానతిచ్చెను.

తరువాత చోళరాజు పురమంతటను పచ్చని పందిళ్లువేయించి పురమలంకరింప జేయించి మంచిలగ్నమున తనముద్దులపట్టిని సు

ప్రకాశున కిచ్చి కళ్యాణంబొనర్చి కొన్ని దివసంబులు కూతు నల్లుని గృహంబున నిడికొని పిదప కొన్నాళ్లకు అల్లునికి ధనకనకవస్తువాహనాదులను, చతురంగబలముల బహుమతిగానిచ్చి పుత్రికకు తగిన సారె పెట్టి భూరిమంగళ వాద్యంబులతోడను, బ్రాహ్మణాశీర్వాదంబులతోడను, నృత్యగీతాదివాద్యవిశేషంబులతోడను వారిని మాళవదేశమున కంపించెను. అప్పటినుండి సుప్రకాశుండు తన పత్నియగు పుష్పవేణితోడ తన పట్టణము చేరి కొన్నాళ్లయిన వెనుక పట్టాభిషిక్తుడై చాలవర్షంబులు రాజ్యపరిపాలనంబొనర్చి పుత్రులతోడను పుత్రికలతోడను పౌత్రులతోడను అష్టైశ్వర్యంబులననుభవించుచుండెను. సుప్రకాశుని దేవేరియగు పుష్పవేణియు పతిభక్తిగల్గి వారిపాదారవిందధ్యానము సేయుచు పాదము లొత్తుచు వారినేదైవముగ పూజించుచు, వారినామమే తిరుమంత్రమనుచు పతిమాట కడ్డము చెప్పక పతితోడగూడి సకలభోగభాగ్యము లనుభవించి పిదప తనభర్తంగూడి పునరావృత్తిరహితమగునట్టియు, శాశ్వతైశ్వర్యమగునట్టియు బ్రహ్మానందపదవింబొందెను. కావున స్త్రీలు తమభర్తనే దైవముగ దలంచిన మోక్షము గలుగునని భావము

పుష్పవేణిదేవి చరిత్రము సంపూర్ణము

అమృతవల్లిదేవిచరిత్రము

అనేకశతవర్షంబుల క్రిందట నేపాళదేశమును ప్రతాపశౌర్య భుజబలుండును, సునీతివంతుడును, ఈశ్వరభక్తుండును, చంద్ర వంశోద్భవుండును నియమపరుండును, సుమంత్రిసామంతసహితుండును నగువిహ్వాలుడనురాజు పరిపాలించుచుండెను. శ్రీలకు నాలవాలమైన, యింతులకు మేలగు పరిమళావాస్యసంబయిన అమృతవల్లియను యింతి యట్టిరాజునకు పత్నియైయుండె.

అమృతవల్లి తన భర్తయగు విహ్వాలుడే దైవమని దలంచి యతని పాదారవిందములను పూజించుచు, యతనిసదాధ్యానించుచు, మంచి నడవడికతో ప్రవర్తింపుచు, అత్తమామలమాటలకు నుందు వల్లంకక వారిని నిత్యము పూజించి దీవనలందుచు, దేవతారాధనగృహమును పరిశుభ్రము జేసి దేవతారాధనకు వలయు పాత్రసామగ్రిల శుభ్రము జేయుచు, తదనంతరంబ వంటశాలం జొచ్చి అత్తమామలకును భర్తకును నిష్టమగు పదార్థములను పచనము గావించుచుండెను. మరియు పంచభక్ష్యభోజ్యములు, క్షీరాన్నము చిత్రాన్నము మొదలగు వాటినిగూడ సిద్ధము జేసి భర్త మొదలగువారి యందరి భోజనములైన తరువాత తాను గూడ భుజించుచుండెను. అంతియు కాక, తీర్థవాసులు, యాత్రికులు, సాధులు, సన్యాసులు, బావాజీలు, మఠస్థులు, స్వాములవార్లు భిక్షుకులు, అతిధులు నుత్తమబ్రాహ్మణులు, పౌరోహితులు మొదలగు వారెవరైన హఠాత్తుగా వత్తురేమోయని వలయుపదార్థములను జాగ్రత్తపరచుకొని యుండెను. ఒకవేళ అట్టివారెవరైన వచ్చిన యెడల, అట్టివారికి తానెదురేగి వారిని దీసికొనివచ్చి తగిన తాంబూ

ముందు కూర్చుండబెట్టి వారిపాదంబులు గడిగి యాజలమును తన శిరస్సున జల్లుకొని వారికి ప్రదక్షిణముచేసి నమస్కరించి, వారివారికి తగులయు పదార్థములతో సంతుష్టులనుగా జేసి వారలచే నాశీర్వాదంబులంది, భర్తభుజించిన పళ్ళెమునందు తాను భుజించుచు కాలము గడపుచుండెను. అందువలన నామె యతిథియభ్యాగతులకు యిష్టభోజనముల సమకూర్చుటకు కల్పవృక్షముగాను, తన చుట్టములకు కామధేనువువలెను, తన పతికి ప్రాణస్నేహితునివలెను గన్పట్టుచుండెను.

ఇట్లుండ నాపట్టణమునందలి విప్రుడొకడు గృహస్థాశ్రమమున నుండి, మిగుల దైవభక్తిగలవాడై యోగమభ్యసించి మోక్షమునకు వేచియుండెను. మోక్షము ఇంచుకసేపటిలో రానున్న సమయమున నాబ్రాహ్మణపుత్రుడతనిసమీపమునకు జేరి నమస్కరించి, హేజనకా! నాయుపనయనమునకుగాని, వివాహమునకుగాని శోధనమునకుగాని యొక్కదమ్మిడీయైననిలుపజేయక మీమేలు మీరు తలంచికొని పోవుట న్యాయమేనా? నాకేదియాదరువు? ఇక నేనెట్లు జీవింపనేర్తును? అని నమస్కరించి నిలబడెను. అట్టిబాలుని జూచి యావిప్రుడు ముఖమున చిఱునగవు నాట్యమాడ కొంతసేపాలోచించి బుడుతడా ! అందుకై నీవు విలపింప నవసరములేదు. నేనుచెప్పిన మాట వినుము, "శాంతము సముద్రముకన్న నెక్కువ" అనుమాటల నీ చీటియందు లిఖించియుంటిని. నీకాపదవాటిల్లు సమయమున నీవిపత్రికను గొంపోయి పుడమీశునకిచ్చినచో నీకష్టంబులు గట్టెక్కునని చెప్పి వెంటనే పరలోకగతుండయ్యెను.

అంత నావిప్రకుమారుడు తండ్రికిగల దహనసంస్కారములు కర్మలు మొదలగువానినెల్ల పూర్తిజేసి పదునైదుదినములైన పిదప పూటకు సహితము భోజనములేనందున ఆనాడు తన జనకుడు వ్రాసి

యిచ్చినచీటినిగైకొని రాజుగారి సమక్షమునకుం బోయి నమస్కరించి యాచీటి నాతని కరమునకిచ్చెను. పుడమీశుఁడును దానిని విప్పిచూచి యోగివ్రాసిన కడపటి యక్షరములవియే యని గ్రహించి ఆహా! శాంతము సముద్రముకన్న నెక్కువా?' దీనిని సోదాజూడవలెనని తలంచి తన చంద్రాయుధకవచములో నాచీటిని భద్రపరచి యోగికుమారునికి గొంతధనమిచ్చి పంపివేసెను. మరియొకనాడు రాజు రథగజతురగపదాతులతోడను మంత్రి సామంతాదిపరిజనంబులతోడను అరణ్యమునకు వేటకుబోయెను గాని ఎన్నిరోజులలో వచ్చునది భార్యకు జెప్పలేదు. ఆరాజుగారి యింట చిరకాలమునుండి చాకలిఅప్పిగాడనువాడు బట్టలు దుకుచు అంతఃపురమందలి గదులను బాగుచేయుచు దీపములలో చమురుపోసి వెలిగించుచు పడకలు దులిపి దుప్పట్లు పరచుటయు గలిగియుండెను. రాజుగారు వేటకుపోయినవర్తమాన మాతనికి దెలిసి రాజారోజున నిక రాడని గ్రహించియు తాను చిరకాలమునుండి రాజుగారి పడకమీద నొక్కసారి పరుండి చూడవలెనని కోరియు రాజుగారు హఠాత్తుగావచ్చునేమోయని భయపడుచుండిన వాడు గావునను, నాడు మంచిసమయమని తలంచి శీఘ్రముగ బజారునకుబోయి లవంగములు, ఏలక్కాయలు, జాపత్రి, కుంకుమపువ్వు, జాజికాయ పచ్చకర్పూరము మొదలగు సుగంధద్రవ్యములతో తాంబూలంబు సేసికొని, అత్తర్లు, రాజుగారి పరుపుమీదజల్లి తాను దానిపై బవ్వళించిచూచెను. ఆహా! ఈపరుపెంత మెత్తగానున్నది? దీనిమీద రాజుగారును రాణిగారును హాయిగా శయనించెదరుగాబో లనితలంచుచుండ వానికి కునుకువచ్చి కండ్లుమూతలుపడెను. అది శీతకాల మగుటవల్లను కిటికీ తెఱవబడియుండుటవలనను చలి హెచ్చుగానుండెను. అందువలన పరుపుపొడుగునా రాజుగారికై పరచియున్న రత్నశాలువ నాతడు ముసుగుపెట్టుకొని గాఢనిద్రపరవశు డయ్యెను.

అంత గొంతసేపటికి రాజు పట్టపుదేవియగు అమృతవల్లి చాకలిఅప్పిగాడు నిద్రించుచున్న తన శయనగృహంబునకు ఘల్లుఘల్లుమను అందెలచప్పుడుతోను టక్కుటక్కుమను మట్టెలచప్పుడుతోను వచ్చి పరుపుపై తన పతియే నిద్రించుచున్నాడని యభిప్రాయపడి కొంతసేపుచూచి, రాజేవేళనో తనకు దెలియకుండ గృహంబుబ్రవేశించి వేటబడలికచేత ముసుగుపెట్టుకొని గాఢనిద్ర జెందుచున్నాడని దలంచి యతనికి నిద్రాభంగ మగునను భయంబున రాజుగారిదుప్పటిని దీయక, మేల్కొలుపక, మాట్లాడక, చప్పుడు గాకుండ పడకపైనెక్కి తన శరీరము తన భర్తశరీరమునకు దగులనీయక గాఢనిద్రించుచున్నారు గాబోలని దలంచి రాజుగారిప్రక్కను దానుగూడ బరుండి హాయిగా నిద్రించెను.

అంత గొంతవడికి వనమునకు వేటకైపోయిన నృపాలుడు తిరిగి వచ్చి మంత్రిసమేతుడై నగరుజొచ్చి తాను తన శయ్యాగృహంబునకేగెను. శయ్యాగృహంబు ప్రవేశించగానే తనహంసతూలికాతల్పము మీాద బరుండి హాయిగా నిద్రించుచున్న తనభార్యను చాకలివానిని గాంచి మహాకోపోద్దీపితుండై కండ్లెఱ్ఱజేసి, పండ్లు పటపటయనికఱచి ఆహా! మిగుల మహాపతివ్రతాశిరోమణివలె నటించుచు వచ్చిన నా పత్ని యిట్టి దుర్మార్గురాలు గాబోలు. అందువలననే స్త్రీలను నమురాదనియు, అదుదానిబుద్ధి అసురబుద్ధియనియు జెప్పుదురు. ఛీ! ఛీ! దుర్మార్గులారా! మిమ్ములనిద్దరిని నాగరవాలుమునకెర జేసి యమసదనంబున కనిపెదనని దలంచి తనవరలోనున్న చంద్రాయుధము నూడబెరికెను. నాడు తాను యోగికుమారునికి గొంతధనమిచ్చికొనిన చీటి అంతరిక్షమునుండి పడినట్లు క్రిందబడగా రాజదిగాంచి ఆచీటి ఆకాశమునుండియే పడినదని దలంచి దానిని విప్పిచూచెను. అందు "శాంతమే

సముద్రముకంటె గొప్పది" అని వ్రాయబడియున్నది. అంత రాజుమ నస్సునకు కంగారుపుట్టినది, గావున తనచేతనున్న ఖడ్గమును తిరిగి యొర యందుంచి, వెంటనే మంత్రివద్దకుబోయి వానిని బిలిచికొని వచ్చి తాను వేటనుండి వచ్చినది మొదలు అప్పటివరకు జరిగిన వృత్తాంత మెల్లను మంత్రికి జెప్పెను. మంత్రియు సావధానమనస్కుఁడై విని చీటిని గైకొని తానుగూడ దానిని విప్పిచదివి, రాజును మీరధైర్యము జెందక తత్తరపడక యొక్కచోట గూర్చుండుఁడని చెప్పి, తానంతఃపురం బొక్కఁ డును బోయి సంగతులు దెలిసికొనునట్లు ఆజ్ఞగైకొని, శయనగృహంబు బ్రవేశించి చాటుననిలిచి తనచేతులతో తట్ట నారంభించెను. ఆచప్పు ట్లుచప్పుడు వినినంతనే మహాపతివ్రతాశిరోమణియగు అమృతఃప్ర శీఘ్రగతిని మేల్కొని మంత్రియుంకుట నెఱింగి యిట్లు చెప్పెను. మం త్రిశేఖరా! తండ్రీ! యీకార్యం బుచితమా? సకలకార్యంబు లెరి గిన తామిట్లుజేయుట ధర్మమేనా? భార్యాభర్త లిరువు రేకశయ్యపై నిద్రించుసమయమున తాము లోనికిరాదగునా? సమస్తధర్మంబులు తెలిసి తామే యిట్టిపనికిపూనుకొంటిరే. ఔరా! యెంతపనిజేసితిరని పలుకుచు నావలకుబోవుచుండెను. అంత నామంత్రిశేఖరుం డామెను వెంబడించుచు అమ్మా! నాయందంత యాగ్రహమేల? నేనేమితప్పొ నరించితిని? నేను తమకన్యుడగాను. తమ సేవకుడను. తమగర్భవాస మున జననమైనపుత్రునితో సమానుడను. గావున నాయందు దయ యుంచుమమ్మా! యనిపలికిన విని దేవేరి యిట్లుసెలవిచ్చెను. ఓమంత్రి శిఖామణీ! యెంతపనియున్నను శయనగృహంబునకు మీరు రాజెల్లు నా? దాసదాసీజనంబు లనేకమంది యుండగా వారలచేత గబురుచే యక మీరు రాజెల్లునా? యింతియు నానందేహంబు గాని నేను మరి యొకలాగున దలంచుటలేదు. అంత మంత్రి యాపతివ్రతను గాంచి, తల్లీ! భూమీశుఁ డడవికిబోయి వేటాడి తిరిగి శయనగృహంబునకే

ప్పుడు వచ్చిరి ? దయచేసి యీవివరమునుమాత్రము జెప్పుమమ్మా! యనిన నద్దేవి మంత్రీ! నా కాంతుడు మొదటిజామునకే వచ్చి శయన గృహంబున పరుండిరని చెప్పిన మంత్రి తిరిగి యిట్లు ప్రశ్నించెను. అమ్మా! నీవు రాజు శయనగృహంబు జొచ్చునపుడు గాంచితివా? యని యడుగ అమృతవల్లి తిరిగి నాభర్త యెందుండి యుందో చెప్పనో, యేదా రిని వచ్చి ప్రవేశించినారో నేనెఱుంగ. వారలకష్టముతో నలసి వచ్చి నిద్రజెందుచున్నారని వారిని మేల్కొలుపక యూరకుంటి నని చెప్పెను.

అంత మంత్రి అమ్మా! నీవిచ్చోటనుండుమని చెప్పి తాను తిరిగి శయనగృహంబు ప్రవేశించి పరుపుపై గాఢనిద్రాపరవశుడై యున్న అప్పిగానిని తట్టి లేపెను. ఆనౌకరదరిపడిలేచి మంత్రినిజూచి కంగారు పడి కాళ్లుచేతులు గడగడవణక కండ్లుమూతలుపడ నోట మాటరాక ముచ్చెమ్మటలుగ్రమ్మ కొయ్యవలె అట్టె నిలచిపోయి యుండెను. అంత మంత్రి సేవకునిజూచి, ఓరిమూర్ఖుడా! నీవీప్రక్కమీద పరుండుట కెవ్వ రాజ్ఞనిడిరి? నీప్రక్కను పరుండినవారెవరు? నిజంబు జెప్పుమని కండ్లెఱ్ఱ జేసి బలికిన వాడతిభయభ్రాంతుడై, స్వామీ! నాకు యీపడకమీద నొక్కసారి బండుకోవలెనని చిరకాలమునుండి యాస వొడమియున్న ది. రాజుగారూరలేరని దలంచి యింతకంటె మంచిసమయము దొరక దని పరుండగా నిద్ర పట్టిపోయినది. నేనొక్కడనే పరుంటినిగాని నాప్ర క్కనెవ్వరు పరుండలేదు. ఇదియంతయు నిజము. అని చెప్పిన సేవకుని మాటలువిని మంత్రి యదియంతయు నిజమే యని గ్రహించి వానిని కొంతవరకు పారాజవానుల కప్పజెప్పి యుంచుడని చెప్పి చిన్నగారాజు గారియొద్దకువచ్చి రాజా! సేవకునిమాటలును తమదేవిగారిమాటలును వింటిరిగదా! ఇకనేల తమకు సందేహము, వెంటనే సందేహమును విడిచి పెట్టుడు. ఇద్దరును నిర్దోషులేయని ప్రార్థించెను. రాజంతటితో తృప్తినొం దక తన సతియగు అమృతవల్లిని బిలిచి ఓసీ పాపీ! సేవకునిప్రక్క

హాయిగా పరుండి నిద్రించితివి. గావున నామనశ్శాంతికొఱకై సలసల కా
గు నూనెలో నీవు స్నానమాచరించిన నాతో తిరిగి సుఖంబుగ గాలక్షే
పము జేయవచ్చును. లేనిచో నీవు నీపుట్టినింటికిబోయి సుఖంబుననుండు
మని ఆర్డరిచ్చెను.

ఈమాటలన్నియు వినిన అమృతవల్లి సరే; యట్లేకానిండని
భర్తనొకచోటను గూర్చుండుమని మంత్రిసామంతాదిజనుల నందరిని
రావించి యొక్కచో గూర్చుండుడని భృత్యులకార్డరిచ్చి యొక
పెద్దగంగాళమును దెప్పించి దానినిండ నువ్వులనూనెనుబోయించి దా
నినొక పెద్దగాడిపొయ్యిమీదబెట్టి కాపించి తానందుబడుటకై సిద్ధపడు
చుండగా రాజదికనిపెట్టి యీమెతప్పక నూనెలో స్నాన మాచరించు
నని నమ్మి దాసీజనంబులచే నామె నాపుజేయించి దగ్గరకుబిలిపించి రా
జిట్లుచెప్పెను. కమలాక్షీ! నిన్ను ఖండించవలెనని నాయొరలోనిఖడ్గ
ము బయటికి నూడబెరుకుసమయమున నెవరో అశరీరులు యీ కాగిత
ము నాపక్కబారవైచిరి. అందువలన నిన్నప్పుడు చంపక విడిచిపెట్టి
నాను, గావున నీచీటివానూనెయందు విడిచెదననెను,

అంత నప్పుడు భూమీశునిగాంచి మంత్రి ఓమహారాజా! మనప
ట్టణములో నొకయోగికుమారుడుయీచీటినిచ్చెను. ఇందు శాంతమున
గరముకంటెను యెక్కువ యని వ్రాసియున్నందువలన మీర ట్లాగ
గాళంబులోవైచుట పాడిగాదు. గాని మీరు నేను చెప్పెడుమాటలన
పలికి యీచీటినందు వేసిన బాగుండును. గావున యీకాంత సత్యముగ
మహాపతివ్రతయయ్యేనేని యీపత్రి మెప్పటివలె నూనెలో నానిపో
కుండవలెనని చెప్పి మరీవేయుడనెను. ఆమాటలువిని రాజు తనకులదై
వమును మనస్సునస్మరించి ప్రార్థించి యీమె పతివ్రతయైనచో నీక
మ్మ యెప్పటియట్లె యుండుగాక! యని యందుపడవైచెను. ఆచీటి
మునుపటివలెనే యుండెను. అంత నామె తటాలునబోయి నూనెలో

జలకమాడెను. అప్పుడు రాజున్ను మంత్రిన్ని మిగిలిన చూపరులున్ను భయమునుజెంది యామెపతివ్రతామాహాత్మ్యమును మిగుల కొనియాడిరి. రాజు మిగుల సంతోషించి తనభార్యయొక్క పతివ్రతామాహాత్మ్యము వెల్లడిచేయుటకే యిట్లు గావించినానని సభయందు నుడివి భార్యంగాంచి సంతసించి కౌగిలించి సూరార్చుచుండగా త్రిమూర్తులును, అష్టదిక్పాలకులును, మొదలగు దేవతలు పుష్పవానలు గురిపించి భేరీకాహళతూర్యవాదంబులు సలిపిరి. ఇటువంటి మహావీర పతివ్రతాశిరోమణియగు తన దేవేరియున్ను తానున్ను వెనుకటికంటె విశేషమైన యిష్టముతో సకలసుఖంబు లనుభవించుచు రాజ్యపరిపాలనంబు సేయుచు చాలకాలంబుండి పుత్రపౌత్రులను జూచి తదనంతరంబ మోక్షపదవు లందుకొనిరి. గావున స్త్రీలు తమభర్తలనే దైవముగనమ్మి భర్త వేడినూనెలో నురుకుమన్నను యురికి తనకును, తన భర్తకును లోకమునకును ప్రఖ్యాతిని రప్పింపవలయును. ఇప్పటి స్త్రీలన్ననో యట్లుగాదు.

3 మందారవల్లిచరిత్రము.

చాలాదినముల క్రిందట ఘూర్జరదేశము నేలు సత్యానందుడను మహారాజు గలడు. ఆత డుదారగుణసంపన్నుడును, ధర్మాచారపరాయణుడును సత్యవంతుడును, దుష్టశిక్షకుడును, శిష్టరక్షకుడునై ప్రజలను బిడ్డలవోలె గాపాడుచుండెను. ఆదినములలో వర్షములుసస్యానుకూలము గవర్షించుచుండిన వనియు వసుంధర దున్నకయే ఫలించుచుండెననియు

నొక నమ్మిక గలదు; గావున నరులు తామా దేవతవాత బడకుండిరి, ఎన్ని యుండిన నేమి ప్రయోజనము? "అపుత్రస్యగతిర్నాస్తి" యను పెద్దల వచనప్రకారము పుత్రులంబడయని తల్లిదండ్రులకు గతులంలేవు అందువలన నా రాజు తనకు సంతానములేనందుకు మిగుల వగచి తనరాజ్యమెల్లను సుబుద్ధియను తనమంత్రివరేణ్యుని కొప్పగించి యాభూభర్త తనసతియగు కమలాంబనుగూడి వనములకేగి యచ్చోట శ్రీసదఖిలాండకోటిబ్రహ్మాండనాయకుండగు శ్రీమన్నారాయణుని గూర్చి ఘోరతపంబొనర్చెను.

అతి ఘోరముగా తపస్సు చేసిన వారికష్టమువలన భగవంతునికి వెంటనే యొకవిధమగు బాధ గల్గుననియు తత్క్షణమే భగవంతుడు పోయి తపస్సొనర్చుభక్తులకు తగినవరంబు లీయనిచో భగవంతుని కాబాధ తగ్గదనియు నొకనమ్మికగలదు, కావున యా మహావిష్ణువు లక్ష్మీసమేతుండై యా రాజదంపతులు తపం బొనర్చువనమున కేగి తన భక్తులం గాంచి "రాజశ్రేష్ఠా! మీ దంపతులతపస్సునకు నేగడుంగడు మెచ్చితి, గాన వలయువరం బొక్కటి వేడికొని మీపురంబునకు బోయి సుఖముగ యవని నేలుము. అన విని సత్యాసందుడా లచ్చిమగనికి సాష్టాంగదండప్రణామంబు లాచరించి లోకారాధ్యా! నాకు సర్వభోగంబు లుండియు చిరకాలమునుండి సంతానవిహీనుడనై యుంటిని గావున నొక్క పుత్రుని, నొక్క పుత్రికను దయసేయుడని వేడెను. అట్లే యిచ్చితి. శీఘ్రమున మీనగరంబున కేగుడని యాలక్ష్మీనారాయణు లదృశ్యము జెందిరి.

అంత నాభూమీశుడు కమలాంబను గూడి తన పట్టణంబున కేగి యెప్పటివలె రాజ్యము నేలుచుండెను మీదట గొన్నినాళ్ళకా కమలాంబ గర్భమును దాల్చి మరికొన్ని నెలల కొక శుభదినమున నొక పుత్రిని వడసినది. అంత నాపుడమిఱేడు విప్రులను రావించి యాశిసువు

పకు మందారవంతుడని నామకరణం బొనర్చి జాతకములు వ్రాయించి గోదానభూదానసువర్ణదానాన్నదానములను విపులముగా జేసెను. అంత నా బాలుడు శుక్లపక్షచంద్రునివలె నానాటికి వృద్ధిబొందుచుండెను.

ఇట్లుండ మరికొన్ని దినంబులకు పట్టపుదేవి తిరిగి గర్భమును దాల్చి కొన్నాళ్ళకొక యాడుశిశువుం గనెను. పుట్టినప్పుడే యాబిడ్డ మిగుల దేదీప్యమానమై వెలయుచు పాదములయందు పద్మపురేఖలను గలిగియుండెను. రాజామెకు మందారవల్లి యనునామకరణం బొనర్చి భూసురోత్తములచే జాతకనిర్మాణములను జేయించి దశదానములు జేసి యామెనల్లారుముద్దుగా బెంచుచుండెను. మందారవల్లియు శుక్లపక్షచంద్రునివలె దినదినప్రవర్ధమానయై వర్ధిల్లుచుండెను.

ఇట్లుండ నాబిడ్డలకైదవయేడు రాగానే, వారికక్షరాభ్యాసములు చేయించి వారికెల్లవిద్యలు నేర్పించుచుండెను. వారిరువురును కావ్యములను, రఘువంశము, కుమారసంభవము మొదలగువానిని శీఘ్రకాలములోనే పూర్తి జేసి, సకలవేదశాస్త్రపురాణేతిహాసములను గూడ ముగించిరి. అంత నామందారవల్లికి యుక్తవయస్సువచ్చినందున, రాజొకప్రత్యేకసౌధమామెకొఱకు నిర్మించి యామెకు నలుగురు చెలికత్తెలను జతగానిచ్చి యంతఃపురమునం దీగదైనజొరకుండునట్లుగా పాడుచుండెను.

అంత సత్యానందునికుమార్తె ప్రఖ్యాతి దేశములందు మిగుల భగవద్భక్తురాలనియు సౌందర్యమున రతిదేవికి దీసిపోదనియు మ్రోగిపోయెను. అందువలన ప్రతిరాకొమరుండును స్వయముగా వచ్చియు దమతమ ఛాయాపటముల నంపియు నామందారవల్లిని వివాహమాడవలెనని ప్రయత్నించుచుండిరి. తండ్రి యేబదియారు దేశముల చిత్రపటముల నామందారవల్లికి జూప యామె తండ్రింగాంచి జనకా! నే

నన్ని దేశముల రాజకుమారులపటములను వీక్షించితిని; గాని కళింగదేశపు రాజకుమారుడగు సులోచనుని కొక్కరును సౌందర్యమున సరిరారు. అదియునుగాక యాతని భగవద్భక్తియు. దానధర్మాది గుణములను నేననేక మారులు వినియుంటిని. గావున నన్నతనికిచ్చి వివాహము సేయుడన రాజందులకు సమ్మతించి వెంటనే మంత్రిం బిలిచి కళింగదేశపురాజున కొకశుభలేఖవ్రాసి పంపుమనెను. మంత్రియు బ్రాహ్మణులతో నాలోచించి యొక శుభముహూర్త మేర్పరచి యాశుభముహూర్తమునకు మందారవల్లిని వివాహమాడుటకై బయలువెడలి రాగోరుచున్నామని లిఖించి సత్యానందుని చేవ్రాలుచేయించి కొందఱ భటులకిచ్చి పంపించెను.

సులోచను డిదివరకే యామెపటమును గాంచి యామె గుణగణములను వినియున్నాడు, గావున తండ్రిజూపిన కమ్మను జూచి మిగుల సంతసించెను. అంత వారాకమ్మలోని శుభముహూర్తమునకు మహోత్సవముగా బయలుదేరి వచ్చిరి. సత్యానందుడును వారికుచిత సత్కారములు సలిపి డెబ్బదియాగంబుల వివాహంబొనర్చి, తన కూతునల్లుని గొన్నిదినంబులు తన గృహంబుననే యుంచుకొని యొక సుముహూర్తమున తనయల్లునికి దగినబహుమతులిచ్చి కూతునకు సారె పెట్టి కళింగదేశమునకు బంపివేసెను. అంత గొన్నాళ్ళకా సులోచనునితల్లిదండ్రులు స్వర్గస్తు లయినందున రాజ్యభారమంతయు దానే మోయుచు తన భార్యంగూడి సుఖంబుగా నుండెను. మందారవల్లి పతిని దైవంబుగా దలంచుచు పతినిపూజించుచు నిత్యమును పతిని దలంచుచు పతిమాట కడ్డముచెప్పక పతికిష్టమగు పదార్థములనే వంట గావింపుచు కాలము గడపుచుండెను.

అట్లుండ గొన్నిదినంబులకు రాజుగారి సేనయున్ను పరివారమున్ను గలిసి సమ్మెకట్టు గావించుకొని తామందరును గలిసి రాజును

త్రిని దత్తిరు వేసినచో తామే కడుసుఖముగ నారాజ్యమందలి వ్యమును హరింపవచ్చుననియు దలంచి రాజ్యమంతయు కొల్ల ని రాజును, మంత్రిని జంప నుద్యుక్తులై యున్న సమయమున రాజు మంత్రియున్ను చేయునది లేక ఎవరిభార్యలను వారు తీసికొని హస్యముగా చెఱియొకదారిని బారిపోయిరి. మంత్రియెట్లుపోయెనో జెఱుంగడు. రాజెటు జనెనో మంత్రి యెఱుంగడు.

ఈవిధముగా సులోచనుడు తన సతియగు మందారవల్లిని వెడ చుకొని యడవులలో నుండి పారిపోవుచుండెను. మందారవల్లియు ర్తకష్టములను తనకష్టములనుగా దలంచి, ఎండయనక వానయన ముల్లనక, మిట్టనక, చెట్టనక, చేమనక, గోయ్యనక, ప్పనక, డస్సియు, దప్పిగొనియు, ఆకలిగొనియు, బాధ డుచును భర్తతోడగూడి కొంతదూరము జని యచ్చోట గొంద యెఱుకలవా రిండ్లు గాంచి నాథా! మనమిచ్చోట మారువేషముల రహస్యముగా కాపురముండి యీయెఱుకులవారిసఖ్య మొన ర్చుకొని కాయకష్టమును జేసి జీవింపవచ్చుననెను. అందుల కా లోచనుడుగూడ సమ్మతించెను. అంత వా రాయెఱుకుల రిండ్లకు బోయి దమ వృత్తాంతమును మరుగు పఱచి చెప్పగా రును యాదంపతులయవస్థకు మిగుల చింతిల్లి వారికొక చిన్న టియాకులయింటిని గట్టియిచ్చి మంచము మొదలగు దమకున్న సా గ్రిలను వంటపాత్రిలనుగూడ యిచ్చిరి. అప్పటినుండియు వారా జును నాతని దేవినిగూడ దమతో పాటు కూలికి తీసికొని పోవుచు రి యింటికి దీసికొని వచ్చుచునుండిరి.

ఇట్లుండగా గొన్నాళ్లకు మందారవల్లి గర్భవతియై క్రిమముగా లు నిండవచ్చినందున దానుభర్తతోగూడ పోవుటకు వీలులేకుండె ఇట్లుండ నొకదినంబున యామె ప్రసవమై దేదీప్యమానంబగు క మగశిశువుం బడసెను. అంత నాగామెకు పురుడుపుణ్యములను

బోసి యెంతయు సహాయంబు జేయుచుండిరి. ఆబాలుండును క్రమ
మున బెరుగుచుండెను.

ఆయటవియందు చలి యధికము. అందువలన రాత్రులంద
ప్రతియెఱుకలవాని యింటియందును ముఖ్యముగా చంటిబిడ్డలున్న
యింటియందు పిడకలుగాని పేడనుగాని ఎరువుగా జేసికొని యొక
పెద్దకుంపటియందు బోసికొని నిప్పుంటించి యుంచుకొనుట యలవా
టు. అట్లే మందారవల్లియు నొకకుంపటియందు నిప్పును జాగ్రత్తగ
ట్టుకొని తన గుడిసెయందొకమూల మంచము ప్రక్కగానుంచెను
బిడ్డకు నాల్గవమాసముగావున మంచముపై వానినిబరుండబెట్టి కుంపటి
తరువాత మంచముక్రింద బెట్టవచ్చునుగ వాయని కణకణమండుచున్న
యంగారకణముల నాకుంపటి యందుబోసి మంచము ప్రక్కన యుం
చెను. భర్త మిగుల కష్టపడి వచ్చినందున తనభార్యతో తమక
ష్టంబుల గూర్చి యించుక సేపు మాట్లాడి తనతల నామెతొడపైనిడి ప
రుండియుండ నాతనికి గాఢముగా నిద్రపట్టెను. మందారవల్లి యట్టికష్ట
ములయందున్నను భర్తనే దైవముగ దలంచి భర్తకెదురాడక తాను
నివసించెడి యెఱుకలగూడెమే అమరావతీపురంబనియు తాను కాపు
రమున్న పర్ణశాలయే మహాదివ్యసౌధమనియు, తాను నిద్రించుచున్న
నులకమంచమే తనకు తతహంసతూలికాతల్పమనియు దలంచి భర్త
నామమే తిరుమంత్రముగ పఠించుచుండెను.

అంత నెదుటనున్న మంచముపై యిటునటు దొర్లుచున్న యాబిడ్డ
హఠాత్తుగా దొర్లి కుంపటిలో బడెను. మందారవల్లి యదిచూచి వెం
టనే లేవక లేచినచో తనభర్తనిద్రకు భంగమగునని తలంచి "నేను మ
హాపతివ్రతనని యిదివరకనుకొని భర్తనే దైవముగ పూజించుచుంటిని.
అట్టిపతివ్రత నగుదునేని నిప్పులకుంపటిలో బడిన నాబిడ్డ కానిప్పులకణ

లు మంచిగంధమువలె నుండుగాక" యనిచెప్పగా బాలు డాపెద్ద ంపటిలో బడియుండెను. గాని వానికెచ్చోటను గాలలేదు. అంత భర్తకు చాలసేపటికి మెలకువరాగా బిడ్డను కుంపటిలో చూచి యాశ్చర్యమంది సంగతి తెలిసికొని మిగులసంతసించి తనభార్య యొ క పాతివ్రత్యమును మిగుల కొనియాడెను. చూచితిరా? సోద మణులారా? ఆ మహాపతివ్రతప్రభావము! ఇప్పటివా రంత ంతపనులు జేయలేకపోయినను, భర్తను దైవముగా నమ్మి, యాతని పదములొత్తి యిష్టమగుపనులు జేసి, పతిమాటను జవదా టక, భర్తనామమును తిరుమంత్రముగా జపించి భర్త భుజించి లేచినయాకునందే దాముకూడ భుజించి, యాతనికి సదా హితవచ ంబు లాడుచు, మంచి కార్యములను తప్పక జేయగలుగుదురనియే మాయుద్దేశ్యము. స్త్రీలు తమకు వీలులేనికార్యములను చక్కబెట్ట లేకపోయిన వీలయిన కార్యములను (అనగా భర్తమాటల ప్రకార ము నడుచుకొనుటయే) యేలచేయరాదు?

4 మీనాళ్ దేవిచరిత్రము

క్రీస్తుశకములో పండ్రెండవశతాబ్దమునందు పటానులోనున్న గుజరాతుదేశమును కర్ణదేవుసాలంకి అనుమహారాజు పరిపాలించుచుండెను. ఆతడు రూపమున నవమన్మథుని మించి సకల విద్యావిశారదుడై యొప్పుచుండెను. ఆదినములలోనే జయకేశిఅనురాజు కర్ణాటకదేశము నేలుచుండెను. జయకేశికి సంతానము లేక లేక యొక

యాఁడుబిడ్డ జన్మించినది. తల్లిదండ్రులామెకు మీనాల్ దేవియను నామకరణం బిడి కడుగారాబముతోను మిగుల నల్లారుముద్దుగాఁ బెంచుచుండిరి. మీనాల్ దేవి పురాణేతిహాసములన్నిటిని పారాయణముచేసి శుక్లపక్షచంద్రునివలె వర్ధిల్లుచుండెను. ఆమెను జూచినవారు ఆమె యామహావిష్ణుభార్యయగు లక్ష్మీదేవియో, మారునిదేవియగు రతియో, యింద్రునివేశ్యయగు రంభయో యీభూలోకమునుజూడ వచ్చినదని భ్రమింపక మానరు. కర్ణాటకదేశమునందామెకు యీడువచ్చు సౌందర్యవతులుగాని, బుద్ధిగలవారుగాని యాఁడినములలో లేరనియే నొక్కివక్కాణింపవచ్చును. అంతనొన్నాళ్ళకామెకు యౌవన మంకురించెను. అందుచే నామెతండ్రి యామె నొక యంతఃపురమున నుంచి దాసీవాండ్రు నుపచారములకై నియోగించెను.

ఇట్లుండ నొకానొకరాత్రి మీనాల్ దేవి తన పరిచారికలతోఁ గూడి తన యంతఃపురమున గాఢనిద్ర నొందుచుండగా నామెకొక స్వప్నము వచ్చెను. ఆస్వప్నములో నామెయెదుట నొక సుందరపురుషుడు నిలబడి యుండెను. మారుని ధిక్కరించు సౌందర్యముగల యారాజును గాంచినతోడనే యామె యాతని మోహించెను. అంత గొంతసేపటికామీనాల్ దేవికి మెలకువవచ్చి తిరిగినిద్రపట్టక మనస్సాతనియందే నిలిపి మరునా డుదయముననేలేచి తనకు స్వప్నమునందు గనుపించిన రాజుయొక్క చిత్రపటమును నొకదానిని జ్ఞాపకమును బట్టి వ్రాసి యాపటమును తన వద్దనే యుంచుకొని మాటిమాటికి దానిని జూచికొని మురియుచుండెను.

ఇట్లుండ నొకరోజున మీనాల్ దేవి చెలికత్తెలలో నొక తెయగు చిత్రరేఖయనునది ఆచిత్రపటము నెత్తికొనిపోయి రాజునకు రాణికి జూపెను. తల్లిదండ్రులిరువురును మీనాల్ దే వద్దకు వచ్చి యీప

టమెవరిది? యెట్లువచ్చినదని యడుగ తనకు కలవచ్చినట్లును కలలో తనకు గన్పడినపురుషునిపటమును తానులిఖించినట్లును జెప్పి అట్టిరూపముగల పురుషుని తప్ప తదితరులను తాను వివాహ మాడనట్లును జెప్పెను. అంత గొన్నాళ్లకు కర్ణాటకరాజసభ కిద్దరు కవీశ్వరులు వచ్చి యాఛాయాపటమును గాంచి యది గుజరాతు దేశపుప్రభువగు సాలింకినిదనినిశ్చయించిరి. ఆసంగతి విని తక్షణమే జయకేశి తన కుమార్తెనాకర్ణదేవునకిచ్చి వివాహము గావించెదనని వార్తనంపెను. కర్ణదేవు సాలింకి వివాహపు సంగతివిని యారాయభారులను గాంచి "నేనట్టిస్త్రీని స్వయముగా గాని ఛాయాపటమునందుగాని జూచి నామనస్సుకిష్టమగు నేని తప్పక వివాహమాడెదను. గావునమీరు పోయి మీరాజుతో నట్లుజెప్పుడు" అనెను.

వెంటనే వారు గుజరాతు దేశమునుండి కర్ణాటక దేశమునకు పోయి తమతేని కావార్తను దెలిపిరి. అంత జయకేశి తనకుమార్తెయొక్క ఫొటోగ్రాపు • నొకదానిని దీయించి తిరిగి కర్ణదేవునొద్దకు బంపెను. కర్ణదేవుడా పటమును వీక్షించి యామె సౌందర్యమును మెచ్చుకొని, తప్పక యామెనే కళ్యాణ మాడవలెనని నిశ్చయించుకొని కర్ణాటకదేశమున కొక కత్తినంపెను. అంత సలక్షణముగా వివాహము జరుపబడినది. పిదప మీనాల్ దేవి తనయత్తవారింటి కంపబడినది. ఆనాటిరాత్రి భార్యాభర్తలిరువురు కేళిగృహమునందున్నప్పుడు కర్ణదేవుడు మీనాల్ దేవి తలమీద నున్నముసుగును దీసివైచి యామెను మోమును వీక్షించి ఆహా! చాయాపటమునం దున్నంతయందముగా నీమె యుండలేదు. వీరలందఱును నన్ను మోసముజేసి వివాహముజేసి నట్లుగా దోచుచున్నది. గావున నే నీమెను విసర్జించెదనని తలంచి యామెతో మాటాడ

కనే దివాలునలేచి యావలికిబోయెను. అప్పటినుండియు నా డామెతో మాట్లాడక యామెసంగతి యెత్తుకొనక తిరుగుచుండెను.

పిదప భర్త తనను విసర్జించినట్లును ఇక తనతో మాటాడన ట్లును గ్రహించిన యామీనాల్ దేవి అగ్నిప్రవేశము చేయుటకు సిద్ధ ముగానుండెను. కాని కర్ణదేవుతల్లియగు ఉదయమతికి తనకోడ లగ్ని ప్రవేశ మొనర్చుటకు సిద్ధముగానున్నదని తెలిసినందున యామెవచ్చి మీనాల్ దేవిని వారించియోదార్చెను. అందువలన మీనాల్ దేవి అగ్ని ప్రవేశము జేయు నుద్దేశ్యమును మాని సదా భర్తనే స్మరించుచు పూజిం చుచుండెను.

ఇట్లుండ జయకేశి తనయల్లునియొక్క మూర్ఖపట్టును తన కుమార్తెయొక్క అగ్నిప్రవేశపుసంగతుల నెఱింగి నృత్యగానముల యందు నిపుణతగలిగిన యొక కర్ణాటకియను స్త్రీని బిలిచి యిట్లుచె ప్పెను. "కర్ణాటకీ! నాయల్లుడగు కర్ణదేవు నాకుమార్తెయగు మీనాల్ దేవిని విసర్జించియున్నాడు. గావున నీవు గుజరాతుకు బోయి కర్ణదే వుని దర్శించి యారాజుచే మెప్పువడసి యెటులైన నీనిపుణతవలనవారిని తిరిగి యొకటిగా జేసినచో నీకు గొప్పపారితోషిక మిచ్చెదను" ఈ మాటలువిని యాకర్ణాటకి తత్క్షణమె పోయి కర్ణదేవుదర్బారునందు నాట్యమాడి యాతని సంతోషింపజేసెను. అదియును గాక; యారా జామె సౌందర్యమునకుగడుంగడు మెచ్చి యామెయందుమిగులప్రేమాను బద్ధుడైయుండి తన నాట్యము నొకదినమున నతని రహస్యమందిరమున నలుపుమని యాజ్ఞాపించెను. అందులకు కర్ణాటకి యిట్లుచెప్పెను. "భూపతీ! నేను తప్పక తమసెలవు ప్రకారమట్లే నృత్యము చేయుదును. గాని ముందుగా నేబోయి మీరు విడిచిన మీనాల్ దేవి నొకసారిచూచి వచ్చుట కాజ్ఞయివ్వ వేడెదను" పుడమీశు డందు లకంగీకరింప కర్ణా టకి బోయి రాజుభార్యయగు మీనాల్ దేవిని, తల్లియగు ఉదయమతిని

చూచి " అమ్మా ! మీనాల్ దేవీ! మీతండ్రి నిన్నును నీభర్తను కలుపుమిషతో నన్నిచ్చోటికి పంపెను. గావున నీవు నా వేషమును ధరించి రాజుయెదుట నృత్యము జేసి యాతని నానందింప జేయుము. నీవు వచ్చువరకు నేనిచ్చోటనే యుందు నని చెప్పెను. అందులకామె మెంతయు సంతసించి కర్ణాటకి యిచ్చిన దుస్తులను ధరించి తన యొక్క నాట్యము చేత రాజును సంతోషపరచెను. మీనాల్ దేవినే కర్ణాటకి యనితలంచి కర్ణదేవు ఆమె నృత్యమునకును సంగీతమునకును మిక్కిలి సంతోషించి మిగుల మోహపరవశుడై తన యేకాంతమందిరమునకున్నందున తత్క్షణ మామెచేయి బట్టుకొని లాగి తనకు వేశ్యగానుండు మనికోరెను. కర్ణాటకి వేషముతోనున్న మీనాల్ దేవి భర్తయొక్క కోరిక తిరస్కరించలేదు. అంత నారాజామె నొక రహస్యస్థలమున తన మందిరములో నుంచి యానాటిరేయి యామెవద్దకు బోయి యామెతో క్రీడించి సరసనల్లాపముల దేలిహాయిగా నిద్రించెను. గాని యామె తన భార్య యని గుఱుతించలేకపోయెను.

అంత మరునా డుదయమున లేచునరికి రాజున కొకవిధమైన విచారము బట్టుకొని, తత్క్షణము యాగదినుండి యవ్వలికిపోయి స్నానసంధ్యాద్య నుష్ఠానజపతపహోమాదిక్రియలను నిర్వర్తించుకొని దీర్ఘముగా తాను జేసిన పనినిగూర్చి యోచించి తానొక గొప్ప తప్పిదమును జేసినట్లు నిశ్చయించుకొనెను. కాబట్టి అట్టి నీచస్త్రీని గూడినందుల కాతడెంతయు పశ్చాత్తాపపడి పాపనివారణనిమిత్తమొక యినుప స్తంభము నెఱ్ఱగా గాల్పించి యట్టి స్తంభమును గాగిలించుకొనుటకై సిద్ధముగానుండెను. అంత మీనాల్ దేవి తత్క్షణమేపోయియుదయమతికి జరిగినసంగతి యంతయు సవిస్తరముగా వినుపింప. యుదయమతి పోయి తనకుమారుడైనకర్ణదేవున కీవార్తను వినుపించి యగ్ని స్తంభము గాగిలింపకుండ జేసెను. కర్ణదేవుడు తన భార్యయొక్క చమత్కార

మునకు మిగుల మెచ్చుకొని, తన భార్య మిగుల పతివ్రతాశిరోమణి యనియు తానామెను విసర్జించి కష్టపెట్టినట్లును గ్రహించి మిగుల విచారించి తనభార్యయొక్క సంగీతనృత్యవిద్యలను సాహసశౌర్యధైర్య గాంభీర్యాదులను మిగుల కొనియాడి తిరిగి డెబ్బదియాగంబుల నామెను వివాహమాడెను. ఊరిలోని జనులందరును మిగుల సంతసించిరి. అప్పటినుండియు కర్ణదేవుడున్ను మీనాల్ దేవిన్ని, దంపతులిరువురున్ను సుఖముగా కాలక్షేపము చేసిరి. మీనాల్ దేవి తనభర్తమాట కదురాడక యాతనినే దైవముగా దలంచి పతినామమే తిరుమంత్రముగా స్మరించుచు భర్తకిష్టమగు పదార్థములనే పచనము జేయుచు కాలక్షేపము జేయుచుండ కొంతకాలమున కొకకుమారుడు గలిగెను. ఆకుమారుడే గుజరాతుహిస్టరీ (చరిత్ర) యందు సిద్ధరాజైదేవుఅని ప్రఖ్యాతిగాంచిన మహాపురుషుడు. చదువరులారా! గ్రహించితిరా; మీనాల్ దేవియొక్క పాతివ్రత్యము. తనభర్త తన్ను విసర్జించినప్పటికి తన యత్తగారిమాటలువిని యెంతో యోపిక పట్టుకొని యెప్పటికైన సుదినములురావా! యని చివర కాతనిగూడి సుఖించెను.

5 రత్నావతీచరిత్రము

పూర్వము గంగానదీతీరమున కృష్ణసాగరమను నొక పల్లెయందు రథాంగపాణియను నొక భూసురోత్తముడు గలడు. ఆతనికి పూర్వార్జితమగు స్థిరచరాస్థులు విశేషముగా లేకపోయినను బొత్తిగా బీదవాడని చెప్పుట కెడమీయజాలము. చిన్ననాటనే యాతని తల్లి

డుప్రిలను గోల్పోయినందున యాతడు తన పిన్నతండ్రివద్ద బెరుగుచు
చ్చెను. తనకు వచ్చెడు కొలదిరాబడితోను పిన్నతండ్రి సహాయమును
లనను యాతడు చిన్ననాటనుండియు పంచమహాకావ్యములను శాస్త్ర
ుసందుగూడ పరిపూర్ణపండితు డయ్యెను.

అంత నొకపేదవిప్రునికుమార్తెను వెదకికొనివచ్చి యాతని
న్నతండ్రి రథాంగపాణికి వివాహమొనర్చెను. ఆమెపేరు పుష్పవల్లి
మె రథాంగపాణిగృహముజొచ్చి భర్తమాటలు తన కిష్టమైనవి మా
త్రమే వినుచుండెను. "చందనవనమున తుమ్మచెట్టు పుట్టినట్లు" ను
తులసివనములో గంజాయిమొక్క మొలచినట్లు" ను రథాంగపాణి
యింట పుష్పవల్లి పాదముబెట్టి తనభర్తమాటలు వినీవినకనడచుకొను
చుండెను. పుష్పవల్లి మిగుల దుష్టస్త్రీయనియు దుర్మార్గపు స్త్రీయ
నియు జెప్పుటకు కేవలము వీలు లేకపోయినప్పటికిని, మిగుల పతి
వ్రతాశిరోమణియని జెప్పుట కెడముండదు. ఎట్లయిననేమి; యాదం
పతు లిరువురు సుఖంబున కాలక్షేపము జేయుచుండ వారి కొకపుత్రి
కారత్నంబు జననమొందెను.

సకలవిద్యావిశారదుడగు రథాంగపాణి తనపుత్రికకు సాధు
హృదయ యని నామకరణంబిడి మిగుల నల్లారుముద్దుగాను కడుగా
రాబంబుగాను బెంచుచుండెను. ఆమెయు రూపమున రతీదేవిని మించి
శుక్లపక్షచంద్రునివలె దినదినప్రవర్ధమానయై వర్ధిల్లుచుండెను.
పంచమవర్షము రాగానే యామె కక్షరాభ్యాసము జేయించి యప్పటి
నుండియు తానే యామె విద్యావిషయమై కడుశ్రద్ధదీసికొని స్వయము
గా కృషిజేయుచు యామెను వేదశాస్త్రపురాణేతిహాసములందు
నేర్పరిని గావించుచుండెను. ఆమెయు సకలవిద్యలందు విశారదయై
యుండ వివాహపు దినములాసన్నమగుచుండెను.

రథాంగపాణి జ్యోతిశ్శాస్త్రవిద్యావిశారదుడై యున్నందున తన కుమారీరత్నముయొక్క భవిష్యత్తునంతయు నామూలాగ్రముగ జదివి తనపుత్రిక కెట్లయిన కష్టపడి నూరుసంవత్సరములు ఆయుస్సుగల వరకుమారునిదెచ్చి వివాహము చేయవలెనని దేశదేశములందు దిరుగుచుండెను. ప్రతిపల్లెయందును పట్టణమునందును గలభూసురోత్తముల గృహములకెల్ల జనుచు నచ్చోట పెండ్లికుమారులు గలరాయని ప్రశ్నించి వరుడున్నట్లు దెలిసిన యాతనిజాతకమును దెప్పించి తనజ్యోతిశ్శాస్త్రవిద్యచే యా వరుని భవిష్యత్తుకాలమంతయు వ్రాసికొని యాతని వయస్సెంతో దెలిసికొని నూరేండ్లకు దక్కువున్న యెడల యావధువు తన కవసరములేదని చెప్పి మఱియొకచోటికి బోవుచు నచ్చోటగూడ నట్లే చేయుచుండెను. ఈవిధమున నాతడు చాల కాలము పెక్కుపల్లెలు పట్టణములు తిరిగి తనకెచ్చోటను తగిన యల్లుడు దొరకనందున ప్రాణము విసిగి వేసారి యొక్కచోట మాత్రము నూరేండ్ల ఆయుర్దాయముగల్గిన యొక్క చిన్నవానిని గని యెంతయు సంతసించి యాతనికి తనపుత్రికనిచ్చి వివాహముచేసెదనని చెప్పి యాతనిని, యాతనిజననీజనకుల నొప్పించి యొక శుభముహూర్తమేర్పరచి యాదినమున వివాహమునకై బయలుదేరి రమ్మనెను.

అప్రకారమే వారును బయలువెడలి కృష్ణసాగరమునకువచ్చి రథాంగపాణి కుమార్తెయగు సాధుహృదయను వివాహము చేసికొని తమయింటికేగిరి. మరికొన్ని దినంబుల కావధూవరులు తిరిగి రథాంగపాణి యింటికివచ్చిరి. తనయల్లుని, మనుగుడుపునకై తనగృహంబున పెక్కునాళ్లుంచుకొని వానినెచ్చటికిని పోనీయక జాగ్రత్తగా గాపాడుచుండెను.

ఇట్లుండ నొకదినంబున రథాంగపాణి గంగానదికి స్నానమునకు బోవుటగాంచి యాతనియల్లుడు మామా! నన్నుగూడ మీ వెంట నదికి

స్నానమునకు వచ్చుట కాజ్ఞయియ్యుండనికోరెను. రథాంగపాణి యందుల కొప్పుకొనలేదు. అందువలన నాతని యల్లుడు రథాంగపాణిని పరిపరి విధముల వేడి మెట్టకేలకు అతని నొప్పించి తానుకూడ నదికి ప్రయాణమై స్నానమునకై పోవుచుండెను. ఇవ్విధంబున వారిరువురుకూడి గంగానదికి పోవుచుండ రథాంగపాణియల్లుడు మార్గములో నొక గంగిగో వొకవరిచేనునందు జొరబడి మేయుట గాంచి యతిశీఘ్రముగా బరుగెత్తికొనిపోయి దాని నవలికి గొట్టివేసెను. అదిగాంచి రథాంగపాణి అల్లుడా ! ఎంతపొరబాటుపని చేసితివి ! పాప మాగంగిగో వొకరిచేను జొచ్చిమేయుచుండ నీవేల దాని నవ్వలికి గొట్టివేసితివి ? మహాపాపమే గాకుండ ఆయుఃక్షీణముకూడ సంభవించినది ” అని మందలించెను. ఈమాటలు విని రథాంగపాణియల్లుడు తక్షణమే పోయి వలదువలదని మామగారు చెప్పుచున్నను వినక తిరిగి యాగంగిగోవు నావరిచేనులోనికి దోలివేసెను. అతడు తిరిగి మామగారివద్దకు రాగానే మామగారు తిరిగి యాతనినిట్లు మందలించెను. “ అబ్బాయీ ! నీవిదివరకు ఆవును చేనులోనుంచి బయటికిదోలివేసినందులకే నేను మిగుల విచారించుచుండ నీవు తిరిగి దానిని చేనులోనికి దోలివేసినావు. మొదట నీ వా యావును చేనులోనుంచి బయటికిదోలివేసి నందుకు పదియేండ్లును, రెండవసారి తిరిగి ఆవును చేనులోనికితోలినందుకు పదియేండ్లును మొత్తమిరువదియేండ్లు నీకు ఆయుర్దాయము తగ్గిపోయినది. ఇక నీకు 80 సంవత్సరములవయస్సు మాత్రమేగలదు. నేను యేరియేరి చాలా కాలము శ్రమపడి నూరేండ్లాయుర్దాయముగల అల్లుడు కావలెనని నిన్ను వెదకికొని వచ్చి నా కూతునిచ్చి వివాహము చేసినందులకు బాగుగా జేసితివి! నీకిక నెనుబదియేండ్లుమాత్రమే వయస్సు. అందువలన నాప్రయత్నమంతయు నిష్ప్రయోజనమగునది. అని చెప్పెను.

రథాంగపాణి యల్లునిపేరు లక్ష్మణదాసు. మామగారిమా
లన్నియు విని లక్ష్మణదాసు చింతాక్రాంతచిత్తుడై "మామా! న
నేను మిగుల పొరపాటుపని గావించినందులకెంతయు చింతిలుచ
న్నాడను గాని తిరిగి నాకు నూరేండ్లాయుర్దాయ మెట్లుకలుగునో వి
గోరెద" నని చెప్పెను. అందులకు రథాంగపాణి లక్ష్మణదాసుతో "
ల్లుడా! నీవు తక్షణమే పోయి మనయూరిచివరనున్న మాదిగకులస్థుడగు
రామనాథు డనువానిభార్యయగు రత్నావతిచే నాశీర్వాదములందిన
నీకు పాతివిముక్తి కలుగును. మరియు నీకు పోయిన యిరువదిసంవత్స
ములవయస్సు తిరిగి వచ్చి చేరును. అంత నీవు పరిపూర్ణాయుర్దాయ
వంతుడ వగుదువు" అని చెప్పెను. ఈమాటలు విని లక్ష్మణదాసు
"మామా! మాదిగకులస్థురాలగు రత్నావతిచే నాశీర్వాదము లందవ
లెననుచున్నారు. మాఅత్తగారిచే నాశీర్వాదము లందగూడదా? రత్నా
వతి మాఅత్తగారగు పుష్పవల్లికంటెను గూడ నెక్కువ పతివ్రతాతి
లకమా"? అని ప్రశ్నించెను.

అందులకు రథాంగపాణి "లక్ష్మణదాసూ! మీయత్తగారికిని
రత్నావతికిని మానవలోకమునకు నమర్త్యలోకమునకును గలవ్య
త్యాసమున్నది. నరకమెక్కడ? నాకలోకమెక్కడ? యేనుగెక్కడ?
రత్నావతి మహాపతివ్రతాతిలకము. పుష్పవల్లియన్ననో గయ్యాళిగంప.
కావలిసినచో వారిద్దరికిని గలతారతమ్యమును నీకే విశదపరచెదను.
రమ్మ" ని అల్లునివెంటనిడుకొని నేరుగా రత్నావతియింటికి బోయెను.
అంత రత్నావతిభర్తయగు రామనాథుని యింటినుండి యవ్వలికిగొని
పోయి తనయల్లుడు వినుచుండగానే యిట్లు చెప్పెను. "ఓరీ రామనాథూ!
నీభార్యకు గలపాతివ్రత్యమహిమ నాయల్లునికిజూపి యామెచే నాశీ
ర్వాదము లిప్పించవలెనని నీవద్దకు వచ్చితిని. కావున నీవు నాకీయుప
కారము జేయవలెను. వదన; నీవు వెంటనే యింటికిబోయి నీభార్యను

దాహము తెచ్చి యిమ్మని యడుగుదుము. తెచ్చియిచ్చిన వెంటనే దాని నవ్వల బారబోయుదును. తిరిగి యామె తెచ్చియిచ్చిన తిరిగి నీవు పారబోయుము. ఇవ్విధంబున నామె యెన్నిసార్లు తెచ్చియిచ్చినను పారబోయుచుండుము. ఆమె యేమిచేయునో మేమిద్దర మొకమూలనుండి చూచుచుండెదము" అన విని విప్రశ్రేష్ఠా! అట్లే గావించెదనని చెప్పి శీఘ్రమున నింటికిబోయి భార్యనుగాంచి 'ఓసీ! నాకతిదాహముగానున్నది. పానము చేయుటకు దేనినైన గొనిరమ్మన రత్నావతి రివ్వునబోయి కొంచెము మజ్జిగ నొకతప్పేలలో బోసికొనివచ్చి భర్తచేతికిచ్చెను. రామనాథుడు దానిని బరీక్షించి చూచినటులనటించి యవ్వల బారబోసెను. వెంటనే యామె మజ్జిగలో చీమలో, దోమలో, పలకలో, యున్నందున తనభర్త దాని నవ్వల బారబోసియుండునని తలంచి తిరిగి మరికొంతమజ్జిగను గొనివచ్చెను. దానినిగూడ రామనాథు డవ్వల బారబోయ రత్నావతి వెనుకటివలెనే దలంచి తిరిగి మజ్జిగను గొనివచ్చెను. ఇవ్విధంబున రత్నావతియింటనున్న మజ్జిగ, నీళ్లు, గంజి మొదలగు ద్రవపదార్థము లన్నియు దెచ్చియిచ్చివేసెను. ఆమెభర్త. పారబోయుచుండెను.

అంత యింటనున్న ద్రవపదార్థము లన్నియు సెలవైపోగా రత్నావతి కొంచెమైనను భర్తయందు విసుగుజెందక తనయందుగాని, తానిచ్చెడు పదార్థమునందుగాని యేదియో దోషమున్నదనుకొని యొకబిందెను, చేదను బుచ్చుకొని దగ్గరనున్న యొకబావియొద్దకు నీరుగొనివచ్చుటకై వేగముగా బోవుచుండెను. ఇదియంతయు నొకచోటనుండి వీక్షించుచుండిన యల్లుడుమామ లిద్దరును రామనాథునియొద్దకు జని యిక చాలు; నీభార్యను రమ్మని పిలువుమనిరి. ఆతడును ఆమెను బిల్చెను.

అంత మామ అల్లునితో "అల్లుడా! చూచితివా! రత్నావతి ఓపిక శాంతము, దయ, పతిభక్తి" అని చెప్పి "లక్ష్మణదాసూ! నీకు మరియొక దృష్టాంతరమును గూడ జూపెదను; ర"మ్మని చెప్పి రత్నావతి నొకచోటగూర్చుండ నియమించి యామె శిరస్సుపైన నొకజల్లెడనిడి బిందెడునీళ్లను దెప్పించి దగ్గరగానుంచుకొని చెంబుతో ముంచి యాజల్లెడయందు బోయుచుండెను. ఏమి యాశ్చర్యము! జల్లెడయందు నీరునిలిచియుండెను. ఏరంధ్రమునుండి పానీయము కారుటలేదుగాని యొక్క రంధ్రమునుండి మాత్రము నీరము కారుచుండెను. లక్ష్మణదాసదిగాంచి "రత్నావతీ! యెందువలన జలమొకరంధ్రమునుండి కారుచున్న"దని యడిగెను. అందులకు రత్నావతి యిట్లు ప్రత్యుత్తరమిచ్చెను. "అయ్యా! చెప్పెదవినుండు" నేనొకదినమున మంచముమీద గూర్చుండి నాబిడ్డకు పాలిచ్చుచుండగా అకస్మాత్తుగా నాభర్త తలుపుదీసికొని వచ్చెను. నేను వెంటనే మంచముమీదనుండి క్రిందికి దిగ యత్నించితినిగాని ఒకకాలు మంచముమీదను మరియొకకాలు క్రిందనుండగా నాభర్తకంటబడితిని; అందువలన నాకీపాపము సంభవించినది; గావున జల్లెడలోని యొక్కరంధ్రమునుండిమాత్రమే జలము కారుచున్నది. అనగా స్త్రీలు తమభర్త నిలబడియుండగా తాముకూడ నిలబడియే యుండవలెను గాని కూర్చుండరాదు. పడకగదియందు సహితము భర్త కూర్చుండియుండినప్పటికిన్ని భర్త కూర్చుండుమని యాజ్ఞాపించువరకు నిలబడి యుండవలసినదే.

అంత రథాంగపాణి అల్లునితో చూచినావుగదా! రత్నావతి పతివ్రతామహాత్మ్యము. అని రత్నావతిచే, తన యల్లునికి దీవనలిప్పించి యల్లుని వెంటబెట్టుకొని యిక నీయత్తగారి మహాత్మ్యము జూపెదను రమ్మని తనభార్యయగు పుష్పవల్లివద్దకు గొంపోయెను. వారిద్దరును

గలసి పుష్పవల్లి వద్దకు బోవుసరికి యామె ఏదియో పని జేసికొనుచుండెను. అంత రథాంగపాణి తనభార్యను కేకవైచి ఓసీ! నాకు మిక్కిలి దాహముగానున్నది. పానముచేయుటకై మజ్జిగను గొని తెమ్మని యడిగెను. ఆమెయు తనపనియంతయు ముగించుకొని మెల్లగా మజ్జిగ దీసికొనివచ్చెను. అంత రథాంగపాణి దానిని బరీక్షించి యవ్వలబార బోసెను. అంతపుష్పవల్లి భర్తనుగాంచి దాహము నవ్వలబారబోసితిరి. ఏందుచేత నని యడిగి విసుగుకొనుచు తిరిగి దాహము తీసికొనివచ్చెను. రథాంగపాణి దానినిగూడ క్రిందబారబోసెను. అంత పుష్పవల్లి మిగుల గోపగించుకొని భర్తనుగాంచి నీకేమి? దొర్లుదోవా? పొయ్యేకాలమా? లేక పిచ్చియెత్తినదా? అని పెద్దగొంతెత్తి కేకలువైచెను. అంత రథాంగపాణి తనయల్లునితో లక్ష్మణదాసూ! చూచినావుగదా? రత్నావతికిని మీయత్తగారగు పుష్పవల్లికిని గలవ్యత్యాసము! అని చెప్పగావిని అల్లు డానందము నొంది ఆహా! స్త్రీలలో అనేకరకముల వారు గలరని తలంచెను గావున స్త్రీలు తమభర్తయందు రత్నావతి వలె మిగుల పతిభక్తిగల్గి భర్తను దైవముకన్న నెక్కుడుగ దలంచి భర్తవాక్యమే నారాయణమంత్రమని యెంచి పతిమాట కడుగుదాటక యాతనికిష్టమగు పదార్థములను వండిపెట్టుచు భర్త భుజించి లేచిన పత్రమునందు భుజించి కాలక్షేపము జేసిన యెడల తప్పక విష్ణుసాయుజ్యమును, మోక్షమును సిద్ధించును.

రత్నావతీచరిత్రము సమాప్తము.

6 లలితాదేవిచరిత్రము.

వంగదేశమునందు పూర్వము రఘునాథ్ పూర్ అను పట్ట
ణముండుగలదు. అప్పట్టణము ఆకసమునంటు మేడలతోను గు
లు, గోపురములు, ధ్వజస్తంభములు మొదలగు వాటితోను, కను
మ్యమగు పూలవనములతోడను, మిగుల శృంగారమగు వీధులతో
ను, మిగుల పవిత్రులు పండితులునగువిప్రశ్రేష్ఠులతోడనునిండి మిక్కి
లియానందదాయకమై యొప్పుచుండెను. అవ్వీడునందొక వీధిచివర నొ
భూసురోత్తముని గృహముగలదు. అవ్విప్రుడు సకలవిద్యావిశారద
డును, పండితోత్తముడును, ధర్మాచారపరాయణుడునై మెలంగుచ
తనకు గలచిన్నకుటుంబముతో కాలక్షేపముజేయుచుండెను.

అంత గొన్నాళ్ళ కాతనికి సంసారమునందు కొన్ని కారణము
వలన మిగుల విసుగు,రోతజనింప నతడు సన్యసించి కాషాయవస్త్రము
లను ధరించి భార్యబిడ్డలకుగాని తల్లిదండ్రులకుగాని యప్పట్టణములో
వారికిగాని దెలియకుండగనే యొకనాటిరేయి లేచి వెడలిపోయెను
ఇట్లు పోయి యాతడు దేశాటనముచేయుచు భిక్షమెత్తుకొని తినుచ
భగవంతుని స్మరించుచు దైవభక్తికలిగి తిరుగుచుండెను. మరికొన్నాళ్ళ
కతనికిట్లు తిరుగుట గూడ యిష్టములేక తపస్సుకై వనాంతరములకు
బోయెను.

ఆవనములందు గృమ్మరుచు కాయకసరులను కందమూలఫల
బులను భక్షించుచు నొకచోట పర్ణశాలగావించుకొని కొన్నినాళ్ళ
తపస్సుజేసెను. నీరమ్మునుమాత్రమే త్రాగి మరికొన్నినాళ్లు తపస్సు
సెను. చివరకు నిద్రాహారపానీయములను మాని వాయుభక్షణసేయ

చు మరికొన్ని నాళ్ళును తపస్సుజేసి చాల కాలమైన పిదప తాను తపస్సుజేయుచుండిన చెట్టువైపు తేజెపారజూచెను. అంత నావృక్షము నంటబెట్టుకొనియున్న యొకతలక్రిందులపక్షి యాతని నేత్రాగ్నికోర్వజాలక చచ్చి క్రిందబడెను. అంత నాబ్రాహ్మణోత్తముడు తనతపస్సు పండినదనియు తానిక తపస్సాచరించవలసిన యగత్యము లేదనియు తలంచి వెంటనే యావనమునుండి తిరిగి జనప్రదేశములకు బోవుచుండెను. అంత మధ్యమార్గమున నొకకొంగ యాకసమునుండి పోవుచు రెట్టవైచెను. ఆరెట్టాపుడమిదయ్యముపైబడగా నాతడు మిగులకోపగించుకొని తీవ్రదృష్టితో పైకి జూడగా నాకసమునుండి యొకకొక్కెర బోవుచు నావిప్రునితీవ్రదృష్టికోర్వజాలక నేత్రాగ్నికి మాడి క్రిందబడెను. ఆతపస్సుగావించినవిప్రుని పేరు కమలాకరుడు.

అటుతరువాత కమలాకరుడు తనతపస్సునకెంతయు సంతసించి తాను కోపదృష్టితో జూచిన వస్తువెల్ల భస్మమగుచుండెననియు మరణించి నేలబడుచుండెననియు మిక్కిలి సంతసించి తానిక భగవంతునితో సమానముగానున్నట్లు దలంచి మిగుల గర్వమునొందుచు పట్టణములకును పల్లెలకును బోదలంచి యెట్టకేలకొకపట్టణము జేరెను.

ఆపీటిపేరు రాఘవపురము. రాఘవపురమునందొక పేద బ్రాహ్మణుని గృహంబుగలదు. అవ్విప్రుని పేరు రత్నాకరుడు. ఆతడు మిక్కిలి చదువరియు న్యాయవంతుడును ధర్మమార్గావలంబకుడును, భగవద్భక్తుడునైయుండెను. రత్నాకరుని భార్య పేరు లలిత. ఈమె మిగుల సౌందర్యవతి. వివాహమైన కొన్నిదినంబుల కత్తవారింటికివచ్చి అత్తమామలను పూజించుచు, మిక్కిలి పతిభక్తిగలిగి ప్రవర్తించుచువచ్చెను. ఆమె దినచర్యయెట్టిదన, వేకువజామున కోడికూయుగానే నిద్రనుండి మేల్కాంచి దంతధావనముజేసికొని పాచిపనియంతయు ముగించుకొని ఇల్లలుకుకొని చెంబులను తోముకొని సూర్యోదయము కాకుండ

గనే స్నానమాచరించి మరియొక పరిశుభ్రమైన వలువనుధరించి అత్తమామలు మేల్కొనువరకును భర్తలేచువరకును వేచియుండి వారినందఱి పడిగి యెవరికిష్టమగుపదార్థములను వారికి వండి వారందరు దమ కాలకృత్యములు అనగా స్నానసంధ్యాద్యనుష్ఠానజపతపము హోమామాదిక్రియలను ముగించకముందే సిద్ధము జేయుచుండెను.

అంత భర్త మడిగట్టుకొనుసరికి వారందఱికిని వడ్డనచేసి వలయు పదార్థములను జాగ్రత్తగా యెదుటనిలబడి కనుగొని భర్త విడిచిన శేషాన్నమును దాను భుజించి పిదప విస్తళ్లను దీసివైచి తిరిగి యింటిని శుభ్రముగానలికి తదనంతరక్రియలు ముగించుచు దినమంతయు నేదియో పని గల్పించుకొని చేయుచుండి యొక నిమేషమయిన నుచితముగా బోనీయక సాయంకాలముగూడ పెందలకడ భర్త కిష్టమగు పదార్థములనువండి యాతడు భుజించినపిమ్మటను అత్తమామల భోజనానంతరమందును పతిభుజించి లేచిన విస్తరియందు దానుభుజించి అందరును పరుండిన తర్వాత భర్త పాదముల నొత్తి విసనకఱ్ఱతో విసరి భర్తకు నిద్రపట్టినతరువాత తానుగూడ నిద్రించుచుండెను.

పదిరెండుగంటలయినది. అది మండు వేసవి కాలము. వేడివెలుంగాకసమున మండిపడుచుండెను. వడగాడ్పులు గొట్టుచుండెను. పైని తల మాడుచుండెను. క్రింద పాదములు గాలుచున్నందున మార్గస్థులు దమప్రయాణముల నొక చెట్టునీడనో యేదేని యొక యింటిపట్టునో మార్గాయాసము దీర్చుకొనుటకై విశ్రమించియుండిరి. ద్విజసంతానములు చెట్లమీద బరుండి యెండవేడిమికి తాళలేకుండెను. వెనుక జెప్పిన మనరఘునాథ్‌పూర్ ఫ఼ురనివాసు లొక్కరేనియు దమ గృహంబుల నుండి బయటికి వచ్చుటకు భయపడుచు దమ యిండ్లగుమ్మములకును కిటికీలకును పట్టివేళ్లచాపలను దిగవేసి శీతలోదకమును హాతే

జల్లించుచు దమ గృహంబులలోపలనే వడపప్పు, పానకము, కొబ్బరి
బొండములు, మామిడిపండ్లు, పనసతొనలు, తాటిముంజెలు మొదలగు
వానితో కాలక్షేపము చేయుచుండిరి. లలితాదేవి తన యింటివీధి
తలుపులను బార్లా తెఱచియుంచి లోపల భర్తకప్పుడే భోజనము
వడ్డించుచుండెను.

అట్టిసమయమున నొకపురుషుడు, సుమారు నలుబదిసంవ
త్సరముల ప్రాయమువాడు, చామనచాయ దేహముగలవాడు, కాషా
యవస్త్రములను దాల్చినవాడు, యేపుగా బెరిగిన గడ్డముగలవాడు,
జడలుగా జుట్టుకొనిన శిరోజములు గలవాడు, చేతనొకకమండలువును
మూపున నొక సంచిని గలిగి రఘునాథ్‌పూర్ పురవీధులబడి బిర
బిర నడచుచు వచ్చుచుండెను. ఈతడెవ్వడో క్రొత్తపురుషుడని మన
చదువరు లూహించెదరేమో? ఆతడే మనసన్యాసియగు కమలాక
రుడు, అట్లు వచ్చివచ్చి కమలాకరుడు లలితాదేవి యింటిగుమ్మములో
నాగి భిక్షపెట్టుమని కేకలిడెను. లలిత కీమాటలు వినబడినందున
నామె యించుక సేపటిలోనే కొనివచ్చెద వేచియుండుమని చెప్పి భర్త
భుజించి లేచిన పిదప దానుగూడ శేషాన్నమును భుజించి యిల్లు పాత్రి
లు శుద్ధిజేసికొని యప్పుడు భిక్షమెత్తుకొని వచ్చెను.

కమలాకరుడు, ఆహా! నేను మిక్కిలి తపస్సుగావించినాడను. నా
భయ మీయామెకావంతయైనను లేదుగదా? ఈమెకింత గర్వమేల? రెం
డుజాముల వేళ యింటికి వచ్చిన యతిథి నింతసేపీమె యేలనిలబెట్టవలె
ను! ఈమెకింత కావరమా యని తలచి మహాపతివ్రతాశిరోమణియ
గు లలిత భిక్షమెత్తుకొని రాగానే పండ్లు పటపట గొఱుకుచు కండ్లె
ఱ్ఱజేసి చూడనారంభించెను గాని భిక్ష పట్టలేదు. అంత లలితాదేవి
స్వామీ! శీఘ్రముగ భిక్షమును తీసికొని పోక జాగుచేసెదరేల? ఆల
స్యమయినందుకు క్షమింపుడన నాతడు భిక్షముపుచ్చుకొనక మరిం

త తీక్ష్ణముగా కండ్లెఱ్ఱజేసి చూడనారంభించెను. అప్పుడు లలిత స్వామీ! మీరంతతీక్ష్ణముగా కండ్లెఱ్ఱజేసిన, మాడిపోయి మతికెందుటకు నేను చెట్టుమీదనుండు తలక్రిందుల పక్షిని గాను. ఆకాశమునుండి పోవుచున్న కొంగను గూడ గాను; వలసినచో భిక్షముతీసికొని పోవుడు, అనగా విని కమలాకరుడు మిగుల భయకంపితుడై ఆహా! యీయమ్మకీ పక్షులసంగతి యంతయుగూడ దెలిసినది; దీనిని బట్టి చూడ యీ మగువకు దివ్యదృష్టి గలదనియు నీమె మహాపతివ్రతాశిరోమణి యనియు చెప్పక చెప్పుచున్నది; అని లోపల తలంచి అమ్మా! నా నేత్రదృష్టిచే భస్మంబయిన పిట్టలసంగతిగూడ నీకు దెలిసినది; నీకు దివ్యదృష్టిగలదు; నీవు మాతల్లివి; మహాపతివ్రతాశిరోమణివి. నేనింత కాలమునుండి తపస్సు జేయుచున్నానుగాని నాతపస్సు నీపతివ్రతామహాత్మ్యమునకు సాటిరాదని చెప్పి యామెకు సాష్టాంగదండప్రణామంబు లాచరించి యామెచే దీవనలంది భిక్షముకు గైకొని వెడలిపోయెను.

లలితా దేవి చరిత్రము సంపూర్ణము.

---

7 రుక్మిణీదేవి చరిత్రము

మహాభారత కాలమునందు భీష్మకుండను మహారాజు కుండిన నగరమును రాజధానిగా జేసికొని విదర్భ దేశమును పరిపాలించుచుండెను. ఆనరేంద్రునికి ఐదుగురు బిడ్డలు గలరు. అందు పెద్దకుమారునిపేరు రుక్మి. కడగొట్టు బిడ్డ యొకపుత్రిక. ఈమెనామధేయము రుక్మిణి. చిన్ననాటనుండియును తల్లిదండ్రులమాట జవదాటక వారికి

సమస్తోపచారములఁజేయుచు వారిమాటలకు మాఱాడక సకలసద్గుణగరిష్ఠయు, సకల విద్యావిశారదయు నై పెరుగుచుండెను. అంతలో గొన్నాళ్ళకు జవ్వనమంకురించెను. రుక్మియనువాఁడు పెద్దవాఁడయ్యెను వినయాదిసద్గుణములు తక్కువై అప్పుడప్పుడు తల్లిదండ్రులకు దన వ్యతిరేకభావమును జూపుచు, ప్రవర్తించుచుండెను.

భీష్మకుండు రుక్మిణి పసితనమునుండియు నామెను ద్వారకానగరమందు పెరుగుచున్న శ్రీకృష్ణమూర్తికి వివాహము జేయవలెనని తనసభలో ననేకపర్యాయములు మంత్రిసామంతాది పరిభృతులతో బలుకుచు వచ్చెను. అందునకు భీష్మకుని పెద్దకొమరుండగు రుక్మి యొప్పుకొనక "రుక్మిణిని రాక్షస సమానుడును మగధరాజనుతుడును నగు శిశుపాలునకిచ్చి వివాహము జేయవలెను గాని యెంత మాత్రమును శ్రీకృష్ణమూర్తికిచ్చి వివాహము జేయుటకు నేనొప్పుకొనను" అని పలుమాఱునుడువుచు వచ్చెను.

శ్రీకృష్ణుఁడు శ్రీమదాంధ్రమహాభాగవతములోని కథానాయకుడును విష్ణ్వవతారపురుషుండును భారతకథలో పంచపాండవుల కనేకవిధముల సహాయమొనర్చినవాఁడును, దుష్టశిక్షణకొఱకును, శిష్టరక్షణకొఱకును మానవుడై లోకమున నవతరించినట్లును, శ్రీమదాంధ్రమహాభాగవతములోను, తదితరగ్రంథములలో కడురమ్యముగా వర్ణింపబడియున్నది. ఈతని చరిత్రము కడు వర్ణనాతీతము. మఱియు నీతడు తన బాల్యమునందే యెన్నెన్నియో అత్యద్భుత కృత్యములొనర్చినాడు గావున దేశదేశముల యందీతని ప్రఖ్యాతి వ్యాప్తి నొందుచుండెను.

రుక్మిణి గూడ నీతని ప్రఖ్యాతిని గూర్చియు తనజనకుడు తన్నాకృష్ణునికే యిచ్చి వివాహముచేయుననియు పలుమాఱు విని

యున్నది గావున తాను తప్పక శ్రీకృష్ణునే యెట్లయిన వివాహ మాడవలెననియు దృఢమనస్కురాలై యుండెను. కాని, యొక్క సందేహము మాత్ర మామె కప్పుడప్పుడు జ్ఞప్తివచ్చి తన మనస్సును దిగలాగి భయమును గల్గించుచుండెను. అయినను ఆమె భగవంతుని మనంబున నిత్యము తనకు కృష్ణునే పతిగా జేయుమని ప్రార్థించుకొనుచు గౌరీపూజలొనర్చుచు కాలము గడపుచుండెను. పైననుదహరించిన రుక్మిణి సందేహ మేదో పాఠకవరు లెఱింగియే యుందురని నానమ్మకము. నిస్సందేహముగా నామెసందేహము తన యన్నయగు రుక్మి తన్ను శిశుపాలునకిచ్చి బలాత్కారముగ వివాహము చేయునేమోయని.

ఇట్లుండ కొన్నినాళ్ళకు భీష్మకుండు మంత్రిసామంతాది పరిజనంబులతో గొలువు దీరియుండి రుక్మిమొదలగు తన బిడ్డలందరితోను రుక్మిణిని శ్రీకృష్ణునకిచ్చి వివాహముచేయుటకు నిశ్చయించితినని చెప్ప రుక్మిలేచి తండ్రీ! మనరుక్మిణిని గొల్లడై పుట్టిన యానల్లనయ్యకియ్య నాకిష్టము లేదు. అతడు తన బాల్యమునుండియు కూడ జేసిన దొంగతనములును మోసములును విన్నియున్నిగావు అట్టివానికి నాముద్దులచెల్లెలినిచ్చి కళ్యాణమొనర్ప మీకుమనస్సెట్లాడెను. మీరెన్ని జెప్పినను నేనొప్పుకొనను. వచ్చేపంచమిస్థిరవారం రోజున నా సహోదరిని తప్పక శిశుపాలునకిచ్చి వివాహము జేసెదను. ఇందులకు మీరొకవేళ మీయసమ్మతము జూపినను నేను బలాత్కారముగనైన నాతనికిచ్చి తప్పక వివాహము జేసెదనని చెప్పి దివాలువ లేచిపోయి యొక శుభపత్రికను లిఖించి తన చేవ్రాలందునిడి యొకనౌకరుచేతికిచ్చి దానిని మగధదేశమునకు గొనిపోయి శిశుపాలునకిమ్మని బంపి దానుపెండ్లిప్రయత్నములో నుండెను. భీష్మకుండు కూడ రుక్మియొక్క మూర్ఖపు పట్టునకు మిగుల కోపగించి చేయు

నది లేక తానుగూడ పెండ్లికి వలయుపదార్థములను సిద్ధము చేయించి పచ్చని యాకులుగల పందిళ్ళను వేయించుచుండెను.

ఈసమాచారమంతయు దెలిసికొని రుక్మిణి మిక్కిలి విచారించి డోలాయమానమనస్కురాలై, ఇట్లు విలపింప దొడగెను. "ఆహా! దైవమా! నేను చిరకాలమునుండి శ్రీకృష్ణుని గుణగణంబులను వినుచు తప్పక యాతనినే కళ్యాణము జేసికొనవలెనని తలంచి యుంటిని. కాని మా పెద్దన్నగారగు రుక్మి నన్ను శిశుపాలునకిచ్చి తప్పక వివాహము జేసెదనని నాతండ్రితో ప్రతిజ్ఞ పట్టియున్నాడు. నేనేమి చేయగలదానను. పురుషుడైన నాతండ్రియే యేమియు చేయజాలకున్నాడు గదా: అబలనైన నేనేమి చేయగలను. అయినను కొదువగాదు. అందఱుస్త్రీలును జేయు సాహసకార్యమే నేనును చేసెదను. శిశుపాలుడు నన్ను వివాహ మాడినయెడల వెంటనే ఖడ్గముచే బొడుచుకొనిగాని, గరళంబుద్రాగిగాని నూతబడిగాని ప్రాణత్యాగము జేసెదను. అబలనైనప్పటికిని నాకు వీలయినంతప్రయత్నము జేసి యెట్టులైన శ్రీకృష్ణునే పరిణయ మాడదలంచెదను. ఇందుల కేమి యోచన? ఒక్కటితోచుచున్నది. అదియే మంచియాలోచన, అంతకంటె వేరొండు యుపాయము గానరాదు." అనితలంచి పరుండి నిద్రించెను.

రాత్రి సుఖముగా నిద్ర పట్టకపోయినను మరునాడు ప్రాతఃకాలముననే లేచి రుక్మిణి ఉదయాహ్నికక్రియలు నిర్వర్తించుకొని రహస్యముగా తానెఱిగియున్న యొక బ్రాహ్మణునికి వర్తమానమంపించి యాతనితో విప్రోత్తమా! మీరు నాకు జనకుని వంటివారు. మీ వలన నాకొక్క కార్యము గావలసి యున్నది. అదిపరమరహస్యముగానుంచవలెను. ఆకార్యము నెఱవేర్చుకొని వచ్చిన పిదప బాకొక

గొప్పబహుమానమిచ్చి మిమ్ములను సంతోష పెట్టెదను. కావున నామాట కడ్డుపెట్టక సావధానమనస్కులరై యాలకింపుడు.

నాతండ్రియగు భీష్మకుడు ద్వారకానగరవాసియగు శ్రీకృష్ణమూర్తి పలుమారు తనసభలో నుతించి యాతని నాకు పాణిగ్రహణ మొనర్ప వలెనని తలంచుటయు నాపెద్దన్నయగురుక్మి నన్ను శిశుపాలుని కిచ్చెదననియు పలుమాఱు వచించియున్నారు. రేపు వచ్చే పంచమిస్థిర వారము రోజున నన్ను శిశుపాలునికిచ్చి వివాహముగావించెదనని నాపెద్దన్నయగు రుక్మి ప్రతిజ్ఞపట్టి యున్నాడు. మజ్జనకుడు గూడ తనకిష్టము లేకపోయినను అన్నగారిప్రతిజ్ఞవలన నావివాహమున కొప్పుకొనవలసి వచ్చెను. నాకు శిశుపాలుని నెంతమాత్రము పరిణయము గావించుకొనుట కిష్టము లేదు. ఇక మూడు దినములు మాత్రమే వివాహమునకు గడువున్నది. పరమాత్ముడగు నాశ్రీకృష్ణుడే వచ్చి నన్ను వివాహ మాడనిచో నాప్రాణములీ బొందిలో నిల్వజాలవు. కావున నోభూసురోత్తమా! నీవు నేడే ద్వారకానగరంబునకు వెడలిపోయి మహావిష్ణువగు నాకృష్ణునితో పైన నేను జెప్పిన సమాచారమంతయు నామాటలుగా విన్నవించి మఱియు నిట్లు చెప్పుడు "వచ్చే మందవారము రోజున నే నూరివెలుపలనున్న శ్రీగౌరీయాలయమునకు మంగళస్నాన మాచరించి పూజకై యొంటరిగా బోయెదను. అట్టితఱి మీరు వచ్చి నన్ను ద్వారకకు గొనిపోయి యచ్చోట పరిణయము గావించుకొని నాకు ప్రాణదానము సేయుడు. మీరవ్విధంబున వచ్చి నన్ను వివాహము జేసికొననియెడల నేను ప్రాణత్యాగము జేయుట నిశ్చయము. అందువలన గలిగెడు మహాపాపమునకు మీరుగూడ కారణభూతులగుదురు."

ఈమాటలన్నియు విని యావిప్రోత్తముడు చింతాక్రాంతచిత్తుండై "అమ్మా! మీరంతతత్తరపడనేల? ప్రాణత్యాగము జేయనేల?

తప్పక యాశ్రీకృష్ణుడు వచ్చి మిమ్ము వివాహము జేసికొని మీకోరి క సిద్ధింప జేయును ఇందునకు నేబోయి వారి శక్తిసామర్థ్యములను పూర్తిగా విని యోగించి యెట్లయిన కృష్ణుడు మిమ్ములనే వివాహమాడునట్లొడంబరచి వచ్చి యాశుభవర్తమానము మీకు రేపే వినిపించెదను. ఇప్పుడే బయలుదేరి వెడలిపోయెద; మీరు ధైర్యమనస్కులరై యుండు" డని చెప్పి దారిభత్యమునకై తగుమాత్రము ద్రవ్యమడిగి పుచ్చుకొని తత్క్షణమే వెడలి ద్వారకకు బయనమయ్యెను.

రుక్మి శిశుపాలునకొక శుభలేఖ నిట్లువ్రాసి పంపెను; "శ్రీమద్రమానాథచరణసేవాసనాథచిత్తులై శమదమాద్యనంతగుణపూర్ణులై, మగధపురీసింహాసనవాసీనులైయుండు శిశుపాలరాజర్షి చంద్రులకు కుండినగరపు రుక్మి నమస్కారపురస్సరముగ నొనరించు విజ్ఞాపనము.

అయ్యా!

మా సహోదరియగు రుక్మిణిని మజ్జనకుండు ద్వారకయందలి శ్రీకృష్ణునకిచ్చెదననియు నేను తమకిచ్చెదననియు ప్రతిజ్ఞలు పట్టియున్నారము; గావున వచ్చేపంచమీస్థిరవారము రాత్రి ౨౨-౧౦ఘడియలవేళ శుభముహూర్తమేర్పరచి నేనీకమ్మను తమకు వ్రాసియుంటిని; కాబట్టి మీరు కుటుంబ, పరివార, బంధు, మిత్ర సహితముగాను చతురంగబలములతోడను బయలువెడలి వచ్చి నా సహోదరియగు రుక్మిణిని వివాహము గావించుకొని వెళ్లగోరెదను.

చిత్తగించవలెను.

కుండినగరము
వైశాఖశుద్ధ౫సౌమ్యవారము } ఇట్లు తమవిధేయుడు.
రుక్మి

ఈకమ్మను పూర్తిగా జదువుకొని శిశుపాలుడపరిమితానంద కందళితహృదయారవిందుడై తన పరివారమును హెచ్చరించి చతు

రంగ బలములను సమావేశము జేయించుకొని బంధుమిత్రులనుగూడి గజరథతురగపదాతులతోడను భేరీమృదంగాది వాద్యములతోడను బ్రాహ్మణాశీర్వాదంబులతోడను కామినుల మంగళధ్వనులతోడను జరాసంధునిగూడ దోడ్కొని బయలుదేరి పోయి కుండినపురము జేరెను. అచ్చోట రుక్మి శిశుపాలుని కేర్పరచిన తావులందు శిశుపాలాది జరాసంధులును తక్కుంగలపరివారంబును డేరాలను వేసికొని యందు విడిసి యుండిరి.

ఈకథ యిట్లుండ రుక్మిణి తనలో తానిట్లు వితర్కింప దొడగెను. "నాయన్నగారగు రుక్మి నేను బ్రాహ్మణుని రహస్యముగా ద్వారకకు బంపిన సమాచారము దెలిసినచో నాతనువున ప్రాణము లుండనీయడు; ఈసరి కాబ్రాహ్మణోత్తముడు తిరిగివచ్చుచుండవలయు; శ్రీకృష్ణుడేమన్నాడో! ఇట్టిదొంగవివాహమును, యధర్మపు వివాహము నేల జేసికొనవలెనని తలంచియూరకుండునో, నాయదృష్టమెట్లున్నదో? సరే దైవమున్నా" డనుకొనునంతలో తానుబంపిన విప్రశ్రేష్ఠుడు తిరిగివచ్చి అమ్మా జయము; జయము; మీకు శుభమగుగాక. నేనుపోయి శ్రీకృష్ణునకీవర్తమాన మంతయు జెప్పగా నాతడు సరే; తప్పక రథము మీద నేటిమధ్యాహ్నము వచ్చిమిమ్ముగొంపోయి వివాహము గావించుకొనెదననియు ధైర్యముననుండుమనియు చెప్పినాడు గావున నేడు గౌరీయాలయమునకు పోయెడి మార్గములో నాతడు రథారూఢుడై వచ్చి నిన్నందుపైన యెక్కించుకొని పోవును. తప్పక నీయాప్సితార్థ మీడేఱును. శుభము! శుభము.!

ఇదంతయు విని రుక్మిణి అపరిమితానందయై వెంటనే యావిప్రునికి తన కంఠంబునంగల హారము నొకదానిని బహుమానముగానిచ్చి పంపివేసి తాను మంగళస్నాన మాచరించి జననీజనకులతో జెప్పి యుద్దజి చెలికత్తెలను దీసికొని పూజసల్పుటకై గౌరీయాలయమునకు

బయలుదేరిపోయెను. గౌరీపూజయు యనంతోడనే తిరిగి వచ్చు సమయమున అకస్మాత్తుగా శ్రీకృష్ణుడు రథారూఢుడై వచ్చి గౌరీయాలయమునకును కుండినసగరమునకును మధ్యమార్గము లోరథమునాపి రుక్మిణి నందెక్కించుకొని తీవ్రముగ పోయి ద్వారకయందు సుఖంబుగా వివాహాము జేసికొనెను.

రుక్మిణి చెలికత్తె లీవర్తమాన మందఱికిని నివేదింపగా రుక్మి తన సహోదరిమీదను శ్రీకృష్ణుని మీదను మండిపడి శిశుపాల జరాసంధులను హెచ్చరించి తనసేనను శిశుపాలునిసేనను గూర్చుకొని వారందఱును గలసి శ్రీకృష్ణునితో యుద్ధముచేయుటకై ద్వారకకు బోయిరి. అచ్చోట శ్రీకృష్ణుడును తనపరివారమును గలసి శిశుపాలుని చతురంగబలమును తృటిలో నోడించి శిశుపాలుని, జరాసంధుని బట్టుకొని చావగొట్టిరి. వారు ప్రాణముస్న జాలునని కాల్బలము జూపిపారిపోయిరి. రుక్మిమాత్రము శ్రీకృష్ణునిచేత పట్టుబడినాడు. రుక్మిని యమునిసదనంబున కంపెదనని చంపబోగా శ్రీకృష్ణునికి బిరాన నడ్డమై రుక్మిణి నాథా! నాసహోదరుని చంపవలదు. విడిచిపెట్టుడు. ఇంతవరకు మీరతనికి బెట్టిన చిక్కులే జాలునన, శ్రీకృష్ణు డందులకు సమ్మతించి తన బావమఱదిని చంపివేయక నాతని యవమానపరచుటకై యాతని మీసమును గడ్డమును దెగగొఱిగించి గొంటినిండనున్నపుబొట్లను బొడిపించి విడిచిపెట్టెను.

అంత శ్రీకృష్ణుడును రుక్మిణియు సతీపతు లిరువురును సుఖంబున నుండిరి. రుక్మిణి మొదట శ్రీకృష్ణునే తనమనంబున వరించినది గావున తిరిగి యామనస్సే యింకొకరిపైకి బోనీయ లేదు. ఒక స్త్రీ యొక పర్యాయ మొకపురుషుని వరించినచో యాస్త్రీ కాతడే భర్తగాని యితరులు గారు అందువలన నారుక్మిణి దైవస్వరూపుడగు శ్రీకృష్ణునే వివా

హము గావించుకొని యాతనినే దైవస్వరూపునిగ నెంచి యాతనికి మారాడక యాతని పదారవిందములనే డెందంబున నిల్పి యాతని నామమే నారాయణమంత్రముగ నెంచి యాతనికయిష్టమగు పనులను జేయనొల్లక కాలయాపనము జేయుచు సుఖంబుగ నుండెను.

8 రత్నమాలికాచరిత్ర.

పూర్వము కాంభోజదేశము నేలు చంద్రచూడమహారాజు సంతానములేక మిక్కిలి విచారించి మంత్రింగాంచి "మంత్రిశేఖరా! అపుత్రస్యగతిర్నాస్తి, యను పెద్దలమాటప్రకారము నాకెన్ని సంపద లుండిననేమి? సంతానవిహీనుడనై యున్నచో గతులు దొరకవు నరే గదా! నాతదనంతరము రాజ్యమేలుట కెవ్వరు నుండరు; ఇందునకు నేను భార్యంగూడి యాపరమేశ్వరునిగూర్చి ఘోరతపం బొనర్చుటకై వనములకేగెదను. నేను వచ్చువరకు నీవు ప్రజలను బిడ్డలవలె గాపాడుచు రాజ్యమేలుచుండుము" అని సమస్తమును మంత్రియధీనము గావించి తానును తనభార్యయుం గూడి తపస్సుకై ఘోరాటవులకు బోయిరి.

అడవిలో నొక్క రమ్యస్థలమున వసించుచు సతీపతు లిరువురును నిద్రాహారములు మాని యుప్పరమేశ్వరునిగూర్చి ఘోరతపం బొనర్చుచుండిరి. అంత గొన్నాళ్లకు శంకరునికి కరుణజనింప పార్వతీసమేతుండై చంద్రచూడమహారాజునకు ప్రత్యక్షమై "రాజా! నీవు చాలకాలమునుండి ఘోరతపం బొనర్చుచున్నావు. నీతపంబునకు మేము మిగుల మెచ్చుకొంటిమి. నీకు వలయువరంబు వేడిన ప్రసాదించి పంపివేసెదము. శీఘ్రమున వేడుము; గాని యొక్కటిమాత్రము వినుము; నీకు సంతానము గావలసిన యెడల ఆయుర్దాయము లేనిమగవాడు గావ

లేవా ? అయినుపతనము లేని ఆకుదిగావలెనా? చెప్పుము; అనగా విని చంద్రచూడుఁడును నాతనిభార్యయు నీలకంఠుని యొక్కయు గౌరి యొక్కయు పాదములబడి సాష్టాంగదండప్రణామంబులాచరించి స్వామీ! పుట్టిచచ్చినను పుత్రుఁడే మేలు గావున నొక్క పుత్రుని దయ చేయుఁడు; ఆశిశువునకు ఆయుర్దాయ మిచ్చుభారముగూడ మీదే. అని చెప్పగావిని యాదంపతులిరువురు కరుణించి యిట్లు చెప్పిరి “ రాజా! నీకొక శుభముహూర్తమున నొక్క దివ్యమైనపుత్రుఁడు జన్మించును; గాని యాశిశువునకు పండ్రెండుదినములమాత్రమే యాయుర్దాయము” ఇదివిని చంద్రచూడమహారాజును నాతనిదేవియు గరళకంఠుని పాదములు వదలక స్వామీ ! మీారు మాకట్టిపుత్రుని దయచేసి యొక క్షాత్రదుఃఖములో దింపుట తప్ప యేమిప్రయోజనము. ఎట్లయిన కరుణించి యాబిడ్డ దీర్ఘాయుష్మంతుఁడై యుండునట్లు ప్రసాదింపుఁడు” అని పరిపరివిధముల వేడ చిరునగవు మోమున చెంగలింప యాలోకారాధ్యుఁ డిట్లనుశివెను; “ పుడమీశా ! నరే! నీపుత్రునకు పదునొకండవ దినముననే యొకవయసువచ్చినకన్యకనుజూచి వివాహము జేసినచో నాతఁడు దీర్ఘాయుష్మంతుఁడై యుండుననుటకు సందియము లేదు; కావున నట్లు చేయు”డని చెప్పి వెంటనే యాసతీపతు లిరువు రంతర్ధానమైరి.

పిమ్మట చంద్రచూడమహారాజు తనసతితోఁ గూడి తిరిగి తన పట్టణమునకు జని మంత్రిం గాంచి జరిగినవర్తమానమంతయు జెప్పి తిరిగి యెప్పటివలె రాజ్యమేలుచుండెను. మంత్రిశేఖరుఁడును రాజున కికముందు పుట్టఁబోవు పుత్రున కెట్లు వివాహము జేయుదునా యని మంత్రాలోచన జేయుచుండెను. అంత నృపాలుని సతీమణి గర్భము దాల్చి నవమాసములు నిండగానే యొకశుభదినమున నొక దివ్యమైన పుత్రుని బడసెను. అంత రాజు పట్టణమంతయు పచ్చనిపందిళ్లు వేయించి

గొప్ప మహోత్సవము గావించి భూసుర శ్రేష్ఠులను రావించి వారిచే నాశిశువునకు జాతకనిర్మాణమును జేయించి విప్రులకు గోదాన భూదానసువర్ణదానములు మొదలగు పెక్కుదానంబులొనర్చి మంత్రింగాంచి మంత్రీ! యీశ్వరప్రసాది యగు నీశిశువునకు చంద్రకాంతుడని నామకరణంబొనర్చితిని; గాని శీఘ్రముగ కర్తవ్యమాలోచించి పదునెకండవ దినముననే వివాహము జేయుటకై నీవేమి యాలోచించితివి ? అనియడుగ మంత్రి రాజుతో నిట్లు విన్నవించెను. "భూపతీ! కళింగ దేశము నేలు సింహకేతుని కొక్కచక్కని ముద్దులపట్టిగలదు. ఆమె యిప్పుడు నిండు యౌవనవంతురాలై యున్నది. సౌందర్యమున లక్ష్మిగాని రతీదేవిగాని యామెకు సరిరారట. ఆమె కిప్పుడు పదియారువత్సరములవయస్సు. ఆమె నట్లయిన మనచంద్రకాంతునికి వివాహము గావించిన మిక్కిలి శ్రేయస్కరముగా నుండును, ఇందులకేది యుపాయము ? నాకొక్కటి మాత్రము తోచుచున్నది. అందులకు మీరొప్పుకొనినయెడల మన కార్యము నెఱవేరగలదని నానమ్మకము; ఏదియన నాకుమారుని చిత్రపటము నొకదానిని వ్రాయించి యాతడు మీ కుమారుడేయు, నాతనికి వధువు కావలసి యున్నదనియు చెప్పి మన పరిచారకులను కళింగదేశపురాజు నొద్దకు బంపుదము. అందులకు వారొప్పుకొనినచో నేటికి పదునొకండవనాడే శుభముహూర్తమునిగూడ వ్రాయుదము; అని చెప్పగా విని రాజెంతయు సంతసించి సరే; యట్లే కానిమ్మని చెప్పెను.

అటుపిమ్మట నామంత్రిశేఖరుడొకకమ్మను వ్రాసి యందు దన కుమారుని చిత్రపట మొకదానిని బొందుపరచి లేఖయును రాజుచే వ్రాలు చేయించి దానినిచ్చి యొక నౌకరుచేత కళింగ దేశపురాజగు సింహకేతునియొద్దకు బంపించెను. సింహకేతు డాచిత్రపటమునుజూచి యాతని రూపమున కెంతయు సంతసించిదానిని దనభార్యకీయగా నామె

యు మిగుల నానందించి దానిని దనకూతునకు జూపెను. అప్పుడు రత్నమాల యాచిత్రపటమందలి రాకుమారుని యందమున కెంతయు సంతోషించి తప్పక చంద్రకాంతునే వివాహము జేసికొనవలెనని మనస్సున నిశ్చయించియుండెను. తరువాత సింహకేతుడాకమ్మనందఱికి జదివి వినిపించగ వారందఱు మిక్కిలి సంతోషించి యాసుముహూర్తమే మంచిదనిరి. అంత రాజు మంత్రింగాంచి మంత్రిశేఖరా! మనరత్నమాలకు చంద్రచూడమహారాజకుమారుండగు చంద్రకాంతున కీయ నిశ్చయించితిమి గావున దశమినాడు వారేర్పరచినముహూర్తమునకు వారిని బయలుదేరి రమ్మని యొకకమ్మను వ్రాయుము. మఱియు నీవు పెండ్లిప్రయత్నముల జేయించుచుండుము. అన విని మంత్రి యట్లే యొకకమ్మను వ్రాసి సింహకేతునిచే వ్రాలుచేయించి యొక భటునిచే చంద్రచూడమహారాజునకు బంపించి పెండ్లిప్రయత్నములు చేయించుచుండెను.

పిదప సింహకేతునివద్దనుంచివచ్చిన లేఖను జదువుకొని చంద్రచూడుడు నాతని మంత్రియు కడుసంతసించి పెండ్లికై తగుప్రయత్నములు గావించుచుండెను. అంత ముహూర్తము సమీపించుచుండ మంత్రి యొక వడ్రంగిని బిలిచి రెండడుగులున్నర పొడవు, అడుగున్నర వెడల్పున, అడుగున్నర యెత్తున, అడుగుభాగమున చిన్నచిన్న రంధ్రములుంచి యొక కొయ్యపెట్టెను తొందరగా తయారుచేసికొనిరమ్మని చెప్ప నాతడట్లే యొక కొయ్యపెట్టెను జేసికొనివచ్చెను. అంత చంద్రకాంతు నాపెట్టెయందు బరుండబెట్టి దానికి తాళమువేసి మంత్రికుమారుని పెండ్లికుమారునిగ జేసి యాతనికిగూడ చంద్రకాంతుడే యని నామంబిడి యామాయచంద్రకాంతు డెట్లు ప్రవర్తించవలెనో యది యంతయుబోధించి నగరమునం దంతటను పచ్చనిపందిళ్లు వేయించి రాజును, మంత్రియును, అంతఃపుర స్త్రీలును రథగజతురగ

పదాతులతోడను, బంధుమిత్రులతోడను, తక్కుంగల పరివారజనంబులతోడను నవమినాడే బయలుదేరి కళింగదేశమునకు తరలిపోయిరి. సింహకేతుమహారాజును దక్కుంగల బంధుగులను మిగుల యాదరించి తగు విడుదులలో నుంచెను.

దశమినాడు ముహూర్తసమయమున మాయచంద్రకాంతుడు పెండ్లికొమరుసిగ పనిచేయుచు చంద్రకాంతుని కంఠంబున నొక చీటిగట్టి పరుండబెట్టిన కొయ్యపెట్టెను తనయుం దిడుకొని యందు తనయిష్టదేవమున్నాడనియు పెండ్లికుమార్తె యేమిచేసినను ఆపెట్టెకే జేయవలసినదనియు పౌరోహితులకు వధువునకును గూడ జెప్పి యట్లుచేయించుచుండెను, తానేదిచేయవలసివచ్చినను పెండ్లికూతును ముట్టక చేసినట్లే భావింపవలెనని చెప్పుచు గడపివేయుచుండెను. అంత భేరీమృదంగాదివాద్యములు దిక్కులు పిక్కటిల్ల వివాహమయ్యెను. తరువాత ఐదుదినములవఱకును గలకార్యక్రమముగూడ జరగిపోయెను. అంత కార్యమున కారాత్రి ముహూర్తము బెట్టి దంపతుల నిర్వురనొక కేళీమందిరమున కంపిరి. మాయచంద్రకాంతుడు తనపెట్టెనుగూడ తనతో దీసికొనిపోయెను. తలుపులు మూయబడియుండెను. సతీపతులిరువురు గదిలోనుండిరి.

అంత మాయాచంద్రకాంతు డెంతసేపటికిని మాటాడక పాన్పుపై పవ్వళించక సతితో కేళీవిలాసముగా నుండక గదియందొక్కచో నిలబడియుండెను. చాలసేపటివరకుచూచి చూచి రత్నమాలిక యెట్లయిన తానే మాటాడింపదలచి నాథా! యెంతసేపటికి నాతో మాటాడక యిట్లున్నారేమి? ఈఫలాహారములను స్వీకరింపు డని యేవియో భక్ష్యములనీయగా మాయాచంద్రకాంతుడు, కాంతా! నన్నట్లు నాథా యనిపిలువకుము, మరియు భక్ష్యములను ముందుగా మాకులదైవము

బెట్టవలెను. కావున నాపెట్టెమీద నుంచుమనెను. అంత నామె పదార్థముల నాపెట్టెమీదనుంచి యింకను యెన్నియో మాటలా చి చూచెనుగాని యాతడు తగిన జవాబులను కొలదిగాను ముక్తసరి నుమాత్రమే యిచ్చుచుండెను. రత్నమాల యటు పిమ్మట చంద్ర ంతుని ముట్టబోగా నాతడు నన్ను ముట్టవలదని చెప్పి మౌనముగా క్కచోట గూర్చుండియుండెను. అంత నక్కాంత యిట్లు విలపింపదొ గెను. "ఆహా! యిదేమి కర్మము! నాపూర్వజన్మప్రారబ్ధము బోలు! మజ్జనకుడు సంతానము లేక లేక నన్ను గగ యల్లారుము గా బెంచి పెద్దదానిగ జేసి నేటికి వివాహము జేయ నాభర్త యిట్టి మూర్ఖపుపట్టుబట్టి యున్నాడేమి! ఈతడు వెఱ్ఱివాడా? మాయమర్మ ము లెరుగని మూర్ఖుడా? మూర్ఖుడే గానిచో యేల నాతో సరససల్లా పములాడడు? ఆహా! నేనట్లనవచ్చునా? నాపతి యెందులకో యిట్లు ట్టుపట్టినాడు. తగిన కారణముండక యిట్లు చేయడు కావున నేబోయి ప్రతిమాలి విసకున్న సాహసించి యాతని నెట్లయిన ముట్టుకొని పరు ప్రవద్దను లాగికొని వచ్చెదనని ధైర్యముతో మాయాచంద్రకాంతుని ముద్దుకునబోయి పైనిబడబోవ యాతడామెను గట్టిగా విదల్చివైచెను. అంత నామె నేలంబడి మూర్ఛిల్లి మైమఱచి నిద్రించెను.

అంత మాయాచంద్రుడిట్లు తలపోయజొచ్చెను. "ఇన్నాళ్లీరమణి మెంతో సేవ యెట్లయిన నన్నుగూడదలంచి యనేకవిధముల ప్రియ ప్రించి పిలుగాక యిప్పుడు నేను త్రోసివేసినందున మూర్ఛిల్లినది. క నేనెట్లయిన నీమెనుండి తప్పించుకొని యవ్వలకు బోవలెను. ట్లు పోయిన సత్తరుణి యించుక సేపటిలో లేచి నన్ను గానక యెంత ము విలపించి యీపెట్టెను దెఱచిచూచి పెట్టెయందున్న శిసువే తన భర్తయని భావించుకొనును గావున నేనిప్పుడునే మెల్లగా తలుపుదీసి

కాని పారిపోవలయును" అని మెల్లగా తలుపుదెఱచి మంచిసికాసన యమున బయలుదేరి తన దేశమునకు బోయిచేరెను. చంద్రచూ మహారాజును వాతని జనంబులు నిదివరలోనే సెలవుగైకొనిపోయిరి.

పిమ్మట గొంతసేపటికి రత్నమాల తెలివిదెచ్చుకొని మూర్ఛనుండి లేచి పతినిగానక దిక్కులుపరికించి గదియం దన్నిచోట్లను వెదకి ఆహా! నాభర్త యెచ్చటికిపోయియుండును? నాధైర్యసాహసములుచూడవలెనని అవ్వలనెచ్చోటనైన దాగియుండెనా? లేక యెచ్చటికైనబోయెనా? గదియందన్నిమూలల పఱుపుమీదను గూడ వెదకితిని. ఎచ్చోటను గాన్పించడు. మజ్జనకు డేల నన్నిట్టి యమాయకునికి పరిణయ మొనర్చెను? నానాధు డేల నన్నుగూడక లేచి పోయెను?" అని మిగుల దుఃఖించి పొంగిపొరలివచ్చుచున్న దుఃఖము నాపుకొని నాపతి యీపెట్టెయందు తన యిష్టదైవమున్నా డనియు దానినిప్పుడు దెఱువవలదనియు జెప్పియుండెను. పెట్టెతాళముచెవిగూడ దాసని దగిలించి వెడలిపోయినాడు. నేనిప్పుడే పెట్టెనుదెఱచి యిందేమియున్నదో చూచెదగాక యని మెల్లగా పెట్టెవద్దకుబోయి తాళమును దీసిచూచునప్పటి కామె యాశ్చర్యమును భయమును, నేమని చెప్పవచ్చును. అందుదేదీప్యమానమైన యొకచక్కని మగశిశువు సౌందర్యమున నవమన్మథునిమించి ప్రకాశించుచుండెను. మొట్టమొదట రత్నమాల యీశిశు వెవ్వరో, ఈతని నీపెట్టెలో నెందులకుంచిరో యని తత్తరపడినది. కాని క్రమముగా దిటవుపహించి యీతడెవ్వరైయుండునో పరీక్షింతమని యాబాలు నటునిటు గదల్చి బయటికిదీసి పరీక్షించి చూచుచుండెను. అంత కంఠంబున నొకచీటి గాన్పింప దానినివిప్పిచూచి చదువ నారంభించెను. ఆచీటిలోని సంగతు లీక్రిందవ్రాయబడినప్రకారముగా నున్నవి.

"శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండనాయకుండగు సర్వేశ్వరుని వరంబున చంద్రచూడమహారాజున కుద్భవించిన చంద్రకాంతుడను నీశిశువున కాలోకారాధ్యుని యాజ్ఞచే పుట్టిన పదునెకండవ నాడే యొకయుక్తవయస్సువచ్చిన కన్యకను వివాహము జేయవలసియున్నది. అందువలన చంద్రకాంతునకును రత్నమాలికకు వివాహముజేయవలసివచ్చినందున పదునొకండుదినముల వయస్సుగలిగిన యీశిశువునకే రత్నమాలిక సతియైయున్నది." ఈయుత్తరమును జదువుచుండగా రత్నమాలకు శరీరము కంపమొందజొచ్చెను. భయముచే వణకజొచ్చెను. విచారముచే దుఃఖంపజొచ్చెను. కమ్మపూర్తికాగానే యామె శిశువు నాపెట్టెలో తనకు దెలియకుండగనే బడవైచి నేలబడి మూర్ఛిల్లెను. పిదపగొంతవడికి మూర్ఛనుండి మేల్కాంచి, తిరిగి యాచీటిం జదువుకొని అక్కటా! నేనెంతపాపిష్ఠిని? పదునొకండుదినములవయస్సుగలిగిపురుడుపుణ్యములైన దాటని యీపసికందును బెట్టుకొని నేనేమి చేయగలను? ఈశిశు వెప్పటికి పెరుగును? నాకోరిక యెప్పుడు సిద్ధించును? వీనిని బెంచుటెట్లు? ఇంతకును నాపురాకృతఫల మిట్లున్నది. ఈసమాచారము దుర్జనుండగు సింహకేతునికి దెలిసినచో సింహమువలె మండిపడి నామామగారికి హాని జేయయత్నించును. కావున నేనీనిశాసమయముననే యీశిశువును దీసికొని బయలుదేరి యడవులకు బోయిన నాతండ్రి నన్నుగానక యెచ్చటనో మరణించినదనుకొని నామామగారి కపకారము జేయయత్నించడు" అని యెంతోసేపాలోచించి యాచీటి నాపెట్టెలో దెంపి పారవైచి పెట్టినచోట నేయుంచి పిల్లవానిని దీసికొని మెల్లగా బయలువెడలి అర్ధరాత్రముననే వెళ్ళిపోయెను. తెల్లవారువఱకును నడచినందున నామె కాయాస మెక్కువై శరీరమున ముచ్చెమటలుపోయ శరీరము శుష్కించ నోరుదడియారి నాలుక పిడచగట్టుకొని పోయెను, తనచంకనున్న శిశు వేడువజొచ్చెను. పాప

మా రత్నమాలికవద్ద నా నిర్జనారణ్యములో నా శిశువున కిప్పుట కే
గలదు ?

పిదప కొంతవడి కొకవిమలజలాభిఖ్యంగలిగిన కాల్వవద్ద
బోయి దంతధావనంబుచేసి యాశిశువు నెత్తుకొని రాయనక, కొండన
ముల్లనక, మిట్టనక, పులియనక, పుట్టనక, గొయ్యనక, గొప్పన
డస్సియు, దప్పి జెందియు 'అక్కటా! నాకుద్బాధ కెట్లయిన నోర్చుకొ
దును గాని యీశిశు వేమపు దినజాలకున్నాను. ఈశిశువు నెట్లు బెంతును
పులులారా! మీరైన నన్ను మ్రింగ రాదా? గిరులారా! నాతల బడర
దా ? మారుతములారా! నన్నెచటికైన గొనిపో రాదా? భూమ్యా
కములారా! మీరేకమై నన్ను నలచివేయు"డని గోలున నేడ్చుచు
దములుపొక్క లెక్క మెల్లగా నడచిపోవుచుండెను. ఈవిధంబున నా
శువునకు పాలుబోయక యుగ్గుబెట్టక యంతనీరమును వన్యఫలరసము
ను ద్రావించితానుకూడ వన్యఫలములను భక్షించుచు రెండు మూ
హోరాత్రములు తిరుగునరి కొక్కెమొడ నొక బ్రాహ్మణుడును బ్రా
హ్మణియును గన్పట్టిరి. వారే ప్రచ్ఛన్న వేషముతోనున్న పార్వతీప
రమేశ్వరులు. వారక్కాంతను జూచి, కాంతా ! నీవెవ్వరిదానవు ? ఏక
తంబున నిట్లొంటరిపాటున నీనిర్జనారణ్యంబున దిరుగుచున్నావు?
ఆశిశువెవరు ? అనియడుగ రత్నమాలిక తనవృత్తాంతంబును తనయొ
ద్దనున్న శిశువృత్తాంతంబును వారలకు సవిస్తరముగా వినుపించెను.
అంత నాబ్రాహ్మణదంపతులు "రత్నమాలికా! నీయందు మాకు కరు
ణ జనించినది. మేము విప్రవేషధారులమైన పార్వతీపరమేశ్వరులము.
విధివశంబున నీకిట్లు సంప్రాప్తమయ్యెను. నీవు విచారించవలదు. అనతి
కాలములో నీభర్తనుగూడి సుఖింతువు. నిక్కలిధైర్యంబుగనుండుము.
మేము నీకొక ఘుటికను బ్రసాదించెదము. అది యీపిల్లవానియొద్ద
నుంచిన వాని కాకలిదప్పు లడగును. కావున నట్లుచేసి యాశిశువును

సాకుచుండుము. నీశాంతగుణమునకును జ్ఞానమునకును పాతివ్రత్యము నకును మిగుల సంతసించితిమి. ఇదిగో ఘుటికను గైకొనుమని ఘుటికను ప్రసాదించి వెంటనే యంతర్ధానమైరి.

అటుపిమ్మట రత్నమాలిక కొంతధైర్యమునవలంబించి పిల్లవాని నెత్తికొని ఘోరారణ్యములలో దిరుగుచు వానిని బెంచి పెద్దవానిగ జేయుచు ముద్దాడుచు మాటలు నేర్పుచు నాధాయని పిలుచుచు తనభర్తచే నెవ్వాడు ప్రాణేశ్వరీ యని పిలిపించుకొందునా యని యువ్విళు లూరుచుండెను. అంత దినములుగడచి వారములలోనేకెన్ని, వారములు నెలలుగా మారి నెలలుగడచి సంవత్సరమై, రెండు మూడు నాలుగు సంవత్సరములుగడచి పంచమవర్షము ప్రవేశించెను. అంత రత్నమాలిక తనభర్తయగు చంద్రకాంతుని కక్షరాభ్యాసము జేయింప దలచి యొకపురంబుజేరి యచ్చోట నొకపల్లెటూరిబడిలో నక్షరాభ్యాసము జేయించుటకై తానేస్వయముగాపిల్లవానినెత్తికొని గురువుగారియొద్దకుబోయి నమస్కరించి స్వామీ! యీబాలుని కక్షరాభ్యాసముజేయించి చదువుజెప్పుచుండిన మీకందులకు వచ్చుజీతము నిచ్చుచుండుటమాత్రమేగాక మంచిబహుమానము గూడ నిచ్చెదను" అని యొక్కజెప్పి తానాపురంబుననున్న గృహంబున కరిగెను. రత్నమాలికయొక్క సౌందర్యమును జూచిన మంత్రికుమారుడును రాజకుమారుడును యెట్లయిన చంద్రకాంతుని జంపి రత్నమాలికను వివాహముజేసికొనవలెనని యత్నించుచుండిరి. పల్లెటూరి వీధిబడిపంతులుగారు, శిష్యులు, పెద్దబ్బాయి మొదలగువారిసంగతివివరించుటెంతయు నవ్వు పుట్టించును.

ఇది యిట్లుండ చంద్రకాంతు డాపురంబుననే జదువుకొనుచు నేనుగుచుజూచిన దానిని పల్లెములో బెట్టి తెమ్మనియును, లేనియెడల

కోపగించియును, తాను సింహముమీఁద సవారిచేయుదునని చెప్పియు ను రత్నమాలిక యని పిలుపుమనిన రత్నమాలిక యనలేక అమ్మయ్యో! అంతపేరు నానోరెట్లుబట్టును? రమాలిక యని పిలిచి యును, రత్నమాలికను సంతోషపెట్టుచుండెను. ఇవ్విధంబున రెండు మూఁడు సంవత్సరము లాపురంబున జదువుసరి కాలేసి విద్యాజ్ఞానము ను దానితోపాటు లోకజ్ఞానమును గలిగి యప్పుడప్పుడు బాణవిద్య, విలువిద్య నేర్చుకొనుచు మిగుల శూరు డగుచుండెను. రత్నమాలిక చంద్రకాంతునిచే ప్రియా యని పిలిపించుకొనుచుండెను.

చిరకాలమునుండి యెట్లయిన రత్నమాలికను వివాహము జేసి కొనదలచిన రాకొమరుండును, మంత్రికొమరుండును నొక దినంబున చంద్రకాంతునితో "స్నేహితుడా! మనము వనములకు విహారార్థము బోవుదము వచ్చెదవా యని యడిగి వానినొప్పించి గురువుగారియొద్ద నాదినమునకు మువ్వురు సెలవుపుచ్చుకొని వారందరుగలసి రాకుమారునియింటిపైపుగా బోయిరి. అచ్చట రాకొమరుండును మంత్రికొమరుండును దమ తమ ఖడ్గములను కరంబుల నిడికొని బయలుదేరి చంద్రకాంతుని దోడ్కొని రత్నమాలికతో జెప్పకుండగనే బయలుదేరి యడవులకుబోయిరి. చంద్రకాంతుని ఘోరారణ్యంబులోనికి గొనిపోయి యచ్చోట నొకకొండచరియ ప్రక్క నొకశిలావేదికపై గూర్చుండ నియమించి రాకొమరుండును మంత్రికొమరుండును "ఓరీకుంకా! మేమునిన్నిచ్చటికి దీసికొనివచ్చిన కారణంబేదియో తెలియునా? నిన్ను మాఖడ్గములకెఱగానిచ్చి మాయమ్మను పెండ్లియాడుటకే యని చెప్పిరి. సుమారేనిమిదేండ్ల ప్రాయముగలిగిన యాబాలుడు నిరాయుధుడైనందున భయకంపితగాత్రుడై "అన్నలారా! నన్నేలజంపెదరు. నేనేమియెగ్గొనరించితిని. రక్షించి పుణ్యముగట్టుకొనుడని వారిపాదములబడి పరి పరి విధముల వేడెనుగాని రాగుండియలుగల వారిహృదయము లించుకైనను

కరగ లేదు. అంత నాబాలుడు సోదరులారా ! సరే; నన్ను చంపివేయ వచ్చునుగాని నాయిష్టదైవమును గూర్చి యొక్కసారి ప్రార్థించుకొననిం డనివేడి వారియనుమతి వడసి యప్పరమేశ్వరుని ప్రార్థించెను. అంత నాశంకరునికి యనుగ్రహముపుట్ట నొక వాడియయిన ఖడ్గమును క్రిందబడవైచి ఆకాశవాణిరూపముగా గొన్ని వాక్యములు పలికెను. చంద్రకాంతు డాఖడ్గమును కేలంగైకొని ధైర్యమవలంబించి " ఓరీ దుర్మార్గులారా ! యీసారిరండు. మిమ్ములసిద్ధజేని నాఖడ్గమున కెఱగా నిచ్చెదనని చెప్పగా వారిద్దరు ఓరీ తుచ్ఛుడా! నీవన నెంత? నీఖడ్గమెంత? రమ్మురమ్మని త్రోసివైచిరి. అంత రాకొమరుండును మంత్రికొమరుండును చంద్రకాంతునియొద్దనున్న శివప్రసాదితఖడ్గముచే మడిసిరి.

అంత, పురంబున రత్నమాల, చంద్రకాంతు డెప్పటికిని గృహంబునకు రాకుండుట గని తిన్నగా గురువుగారియొద్దకుబోయి యడుగ నాతడు "అమ్మా! నేటిదినంబున రాకొమరుండును మంత్రిపుత్రుడును వనములకు వాహ్యాళి యరిగెద మని సెలవడుగగా నే నందులకియ్యకొంటిని. అంత చంద్రకాంతుడు దానుగూడ సెలవడిగి వారిని వెంబడించెను.వారుమువ్వురును గలసి యడవికి బోయిరి. ఈసరికి తిరిగి వచ్చుచుందురని నానమ్మకము. " అనిచెప్పిన విని రత్నమాల అయ్యొవారియొద్దసెలవుగైకొని వెదకుటకై యడవికి బోయెను. అయ్యడవిలో నొక్క శిలావేదికవద్దను భూపాలపుత్రుండును ప్రధానునిసుతుండును జచ్చిపడియుండుటగని మిగుల భయమొంది, హా ! చంద్రకాంతుడా! మీరు మువ్వురును గలసివచ్చితిరని గురువుగారు వచించియున్నారు గదా ! అట్టియెడ వీరిద్దరిని జంపివైచి నిన్నురక్షించిన మహానుభావులెవ్వరు ? నీవెచ్చటనుంటివో గదాయని మిగుల విచారించుచు "చంద్రకాంతుడా !" యని కేకలిడుచు నయ్యడవులందు గ్రుమ్మరుచుండెను.చంద్రకాంతుని కా మాటలు వినబడుచుండెనుగాని యాధ్వని యే

కనే యట్లు పిలువుమంటిని గావున ప్రియా యని పిలువుమన విని చంద్రకాంతు డత్యుగ్రుడై మండిపడి " ఓసీ, పాపీ ! దుర్మార్గురాలా! నీవంటి యాడు దీలోకమున లేదు. చిన్ననాటనుండి నన్ను గనిపెంచి నాకు వయస్సురాగానే నన్ను వివాహము జేసికొని సుఖయింపవలె ననుకొంటివా ? ఆహా! స్త్రీజనము నెందైన విశ్వసింపవచ్చునా? యువతు లెంతలేసి పనులైన జేయగల్గుదురు. కొన్ని విషయములలో నబలలకున్న ధైర్యసాహసములు పురుషులకు లేవు. నూతబడిగాని నదిలోబడిగాని, విషము మ్రింగిగాని చచ్చిపోవుటకును మగనినిగొట్టి ముజ్జలెత్తుటకును, బంధుజనంబులను విడిచిపెట్టి పారిపోవుటకుగాని యపకీర్తి దెచ్చుటకుగాని వారికే జెల్లునుగాని యితరులకు జెల్లవు. అందువలననే కదా, పెద్దలు "దుష్టస్త్రీలొండొరులతో తఱుచు గయ్యములాడుదురనియు ముప్పది జుట్టులొక్కచోట నిముడునుగాని, మూడుకొప్పులొక్కచోట నిముడవనియును, ఒక్కఆడుదియున్న నగ్నిహోత్రము బుట్టుననియు, ఇద్దరు జేరిన జలనిధు లింకుననియు, ముగురాడువారు జేరిన నగణితముగ పట్టపగలు చుక్కలు పొడుచుననియును వచించియుండిరి. వారిపలుకు లసత్యములా? రత్నమాలా ! నీ నా నిజవృత్తాంతంబులు జెప్పనియెడల నిన్ను నాఖడ్గంబున కెరగా జేసి యిప్పుడే యమసదనంబునకనిపెదను. అని చెప్పగా విని రత్నమాల గడగడవణకుచు గద్గదస్వరముతో తనయొక్కయు, చంద్రకాంతునియొక్కయు పూర్వవృత్తాంతంబుల వినిపింప కాంతుడు నమ్మక తనకరవాలమును బైటికిలాగి తళుక్కున ఝళిపించి "ఓసీ! దుర్మార్గురాలా! మెడవంచి ధైర్యముగ నుంచుము. నీకంఠంబు నిప్పుడే తెగవేసెదను."

అప్పుడు రత్నమాలిక భయముచే వణకుచు తన యిష్టదైవమును భర్తను మనంబున స్మరించుచు నిలబడెను. అప్పుడు చంద్రకాంతు

డామె కుత్తుకను దెగవేయఁబోగా నాకాశవాణి యిట్లు పలికెను "చంద్రకాంతుడా ! ఆగు మాగుము. రత్నమాలిక నీతో జెప్పిన మాటలన్నియు యథార్థములు. ఆమె నీభార్యయే గావున యింతటినుండి యామె నేలుకొమ్ము. ఈశ్వర ప్రేరేపణచే నట్లు సంభవించినది" ఈమాటలు విని చంద్రకాంతు డదరిపడి "ఆహా! రత్నమాలికా! నే నెంతపొరబాటు జేయుచుంటిని. తెలియక జేసిన నా నేరమును మన్నించి నన్నేలుకొనవే డెదవని పాదములపైబడి ప్రార్థింపబోవ రత్నమాలిక మొదట బెట్టు సరిగానుండియుగూడ తరువాత దనకాంతుని లేవనెత్తి కౌగిలించుకొనెను. అప్పటినుండియు వారిరువురునుగలసి తమరాజ్యమునకు బోవసమకట్టి యడవులలో గ్రుమ్మరుచు బయలుదేరిరి.

అట్లు వారు తమ నగరమునకు బోవుచుండగా యెండవేడిమికి తాళజాలక మిగులడస్సిదప్పి గొని సమీపమున గాన్పించుచున్న యొక కుటీరమునకుబోయిచూడ నందొక యోగి వారినాదరించి వారికి దాహ శాంతిజేసి యించుక సేపు విశ్రమించి పొండనెను. ఈయోగి యెవ్వరో మాచదువరులే యూహింపగలరు. ప్రచ్ఛన్న వేషమునన్న చంద్రచూడమహారాజే; కుమారునకు దాహమిచ్చిన యోగి.

అట్లు దాహ మిచ్చినచంద్రచూడుడు ఆసతీపతు లిరువురను గాంచి భ్రమించి వీరిద్దరు నాకొమరుండును కోడలునై యుండరుగదా? చూడ నట్లే గాన్పించుచున్నారు. అని మఱియు "ఆహా ! నేనట్టియదృష్టవంతుడనుగాను. మనస్సునట్టు నేరక యట్లు దలంచుచుంటిని గాని తిరిగి నాసుతుని నాతనిసతిని జూచుభాగ్యము నాకు లభించునా ? అయినను వీరి నే యడిగిచూచెదగాక యని చంద్రకాంతునిజూచి వారి వృత్తాంతంబడుగ నాతడుతనవృత్తాంతంబంతయు జెప్పియు యోగివృత్తాంతంబంతయు దెలిసికొని యాతడు తనతండ్రియే యని గ్రహించి యావృత్తాం

తంబు దూరమున రమ్మని తొందర జేయుచు నిలబడియున్న రత్నమాలకు జెప్పి వారు ముగ్గురునుగలసి తమరాజధానికి బయలుదేరిపోవుచుండిరి. మార్గమధ్యంబున చంద్రచూడమహారాజు తాను ప్రచ్ఛన్నవేషములో నుండుటకు గారణముల జెప్పగా విని చంద్రకాంతు డత్యుగ్రుడై యుండిపడుచు సింహకేతునిపని బట్టెదగాక యనిచెప్పి పురంబు జొచ్చి తగుసైన్యమును సమకూర్చుకొని కళింగదేశముపై దాడివెడలి మామగారగు సింహకేతునినోడించి తనరాజ్యమును దానుబడసి సుఖంబుగనుండెను. చంద్రచూడమహారాజు తన పుత్రుండగు చంద్రకాంతునకు పట్టముగట్టి కొలదికాలములో స్వర్గస్థుడయ్యెను. చంద్రకాంతుడు రాజ్యమేలుచు అష్టైశ్వర్యములు బడసియుండెను. రత్నమాలిక తన భర్తను దైవముగ దలంచి యాతని మాటలకు మారు పల్కక భర్తనే పూజించుచు సంపదతోను సంతానముతోను తులదూగుచుండెను; గావున స్త్రీలు తమ భర్తను దైవముగ దలంచి రత్నమాలికవలె శ్రేయస్కరమైనను మహాపతివ్రతాశిరోమణు లగుటకు దమశక్తికొలదిని ప్రయత్నించెదరు గాక.

కుంతీదేవిచరిత్రము.

యాదవకులమునందు శూరు డనువాతని కనేకమంది కుమార్తెలు గలరు. అందు కుంతీదేవి జ్యేష్ఠపుత్రిక. ఈమెను కుంతిభోజుడను వానికి పెంపకమిచ్చిరి; గావున నామె కుంతిభోజుని యింట నుండి యనేక విప్రవరులకును, అతిథులై వచ్చిన మునులకును తండ్రి యిష్టమువడసి మిక్కిలిగా దానధర్మములు చేయుచుండెను, ఈమెను

గూర్చి వినిన దుర్వాసుడను మహర్షి గూడ భోజనమునకై యొక నా
డామె వద్దకు వచ్చెను. కుంతియు నమ్మునిశ్రేష్ఠునకు గోరిన పదార్థ
ములనిచ్చిన సంతుష్టుండై యమ్మునివరుం డీమంత్రంబున నీ వే వేల్పు
లను గోరిన నా వేల్పులు నీకోరినయట్టి పుత్రకుల నిత్తురని యాపద్ధర్మం
బుగా నొక్క దివ్యమంత్రంబు బ్రసాదించి వెళ్లిన నమ్మంత్రశక్తి
యెఱుంగ వేడి యొక్కనాడు రహస్యముగా గంగకుబోయి యవ
గాహనంబుసేసి, యక్కన్య యామంత్రము దన హృదయమున నిల్పి
సూర్యుని కర్ఘ్యము విడచి "అంబుజమిత్రా! నీయట్టిపుత్రకుని నాకు బ్ర
సాదింపు" మని వేడెను. తత్క్షణమే కమలమిత్రుడు దనతీవ్రతను
దగ్గించి యాకసమునుండి యావనజాక్షి వద్దకు వచ్చెను. అక్కన్య
యు వాని తేజోరూపంబులు చూచి విస్మయంబును భయంబును గడు
సంభ్రమంబును గలిగి వడవడవడంకుచున్న దాని నోడకుమని సూ
ర్యుండు ప్రసన్నుడై నీకోరినవరం బీవచ్చితినని, గుంతియు లజ్జావన
తవదనయై యొక్క బ్రహ్మవిదుండు నాకుం గరుణించి యిమ్మంత్రం
బుపదేశించిన దానిశక్తి నెఱుంగ వేడి యజ్ఞానంబున నిన్ను రావించిన
యీయపరాధంబు సహింపవలయు. ఎఱుగక జేసిన నానేరమును
మన్నింపుడని సూర్యభగవానునకు మ్రొక్కెను. సూర్యుండును నీకు
దుర్వాసుం డిచ్చినమంత్రంబు శక్తి నెఱుంగుదు. మదీయదర్శనంబు
వృథగాదు. నయభిమతంబు సేయుము ననినం గుంతి యిట్లనియె. నేను
మంత్రశక్తి నెఱుంగక యట్లు వేడితి. కన్య యిట్లు కోరదగదు. నాకు
గర్భము వచ్చినచో నాజననీజనకులును చుట్టములును నన్ను గేలి
సేయరా? అనిన విని యినుడు దానికి గరుణించి నీకు సద్యోగర్భంబున
బుత్త్రుడుద్భవిల్లు. నీకన్యాత్వంబు దూషితంబుగాదు. భయపడకుము.
అని వరంబిచ్చిన తత్క్షణమే యక్కన్యకకు నంశుమంతునంశంబునం

గాసీనుండై మహాతేజస్సుతోను భూలోకమంతకును వెలుగువచ్చెనన్నట్లుగాను కర్ణుడు పుట్టెను. (కర్ణుడనగా కర్ణములోనుంచి పుట్టుకొని వచ్చినవాడు. కర్ణమనగా, చెవి) అంత వేడివెలుం గాకసమునకుం జనెను.

పిమ్మట కుంతి కొడుకును జూచి చాల విస్మయంబంది యేమి చేయుటకును తోచక యిట్లు విలపింపదొడంగెను "ఆహా! ఆమునిపుంగవుం డీ మంత్రమును నాకేల యుపదేశించెను? ఉపదేశించినను నేనేల యామంత్రశక్తి నెఱుంగ వేడి లోకబాంధవుని బ్రార్థించితి? కువలయమిత్రుడేల నాకు గర్భమిచ్చి పోవలెను? ఇట్టిసమయమందునే నాకు పుత్రుడేల యుదయించెను? లోకము నామీద వేయు నపవాదములకే నెట్లునిల్వగలను? జనులందఱికిని యెప్పటికయిన తెలియకుండునా? నేనీ బాలు నిప్పు డేమి చేయవలయును? ఇంటికి గొనిపోయినచో తల్లిదండ్రులును బంధువర్గంబును పరిహాసము చేసి నవ్వుదురు. ఇచ్చట విడిచిపోవ మనసొప్పదు. అని తటపటాయించుచున్న సమయంబున సూర్యుని మాయచే నవరత్నములతో స్థాపితంబయిన యొకపెట్టె నదీప్రవాహవేగంబున కుంతి యొద్దకు గొట్టుకొని వచ్చెను. వెంటనే దన కుమారు నందుంచి యామందసము లోతునీళ్లలోనికి గెంటివైచి కుంతి యింటికి జనెను.

అంత నాపెట్టె నొక సూతుడు పట్టుకొని మూతదెఱచిచూడ నందు దేదీప్యమానుడగు నొక్క మగశిశువు గన్పించెను. తన భార్య రాధ బిడ్డలు లేనందున నాతడాశిశువును పెంచుమని రాధకప్పగించెను. ఆమె మిగుల సంతసించి కుమారుంగని పాలిచ్చి శుక్లపక్ష చంద్రునివలె బెంచుచుండెను. కర్ణునికి రాధ ప్రస్తుతము తల్లిగనుండెను గనుక రాధేయుండనియు వసునివహాంబుతో వచ్చుటంజేసి వసుసేనుండనియును పేర్లు గలిగి సూతగృహంబున బెరుగుచుండెను.

ఆకథ నట్లుండనిచ్చి మనము మఱియొకసారి కుంతివద్దకు రావలసియున్నది. కుంతిని అంబాలికకొమరుండైన పాండురాజు వివాహమాడెను. మఱియు భీష్ముని యనుమతంబున మద్రిరాజు పుత్రిక మాద్రియనుదానినిగూడ పెండ్లియాడి భరతకులరత్నాకరుండై పరాక్రమంబున నెవ్వరిని మెచ్చక యపారబలసమేతుండై సర్వదిగ్విజయార్థంబై బయలుదేరి యుత్తరదిక్కునసున్న రాజులందఱికిని దన కీర్తిని వెల్లడింప జేసికొనెను. అంత ననేకమందిరాజులు వచ్చి పాండుభూపాలుని దర్శించుకొని పోవుచుండిరి. ఇవ్విధంబున ననేకకప్పంబులను హయంబులను గజంబులను ప్రోవుచేసికొని తన గురువుకడకు వచ్చి చేరెను. పాండురాజు వినయవిధేయత్వంబులకు మిగుల మెచ్చికొని ధృతరాష్ట్రుడు పుట్టుగ్రుడ్డివాడు; పాండునృపాలుని సవతితల్లికొమరుండు, అప్పటిరాజు, అశ్వమేధయాగములు చేసి భూసురులకు యథోచితంబుగ దానంబులు సలిపి, మహీప్రజలకు సంతోషంబును జేయుచు సుఖంబున నుండెను.

పిదప నొకనాడు పాండురాజు తన ప్రథమభార్యయగు కుంతిని, ద్వితీయభార్య యగుమాద్రిని దోడ్కొని వేటకై యరణ్యంబునకు బోయి యచ్చోటనే కాలము బుచ్చుచుండెను. ధృతరాష్ట్రు డాతనికి వలయుపదార్థంబులను బంపుచుండెను. ఒకదినంబున వేటాడుటకెచ్చటను మృగములు దొరకనందున రతిసల్పుచున్న నొక మగలేడిని, నాడులేడిని రెండమ్ములు వదలి చంపెను. అందు మగలేడి కొనయూపిరితో నుండగనే మనుష్యవచనంబుల నాపాండురాజున కిట్లనియె. నేను గిందముడను మునిని. మృగములు నిత్యమిట్లు రమించుకొనుచుండును. వాటిసంతోషమె మందునో జూడవలయునని నేను నాభార్యయు మగలేడి యాడలేళ్లై యీయడవిలో సంతోషముగా నుంటిమి. మృగంబులమైయున్న

మమ్ము వధియించిన నీకు పాతకము లేదు. వేటలాడుటయు మృగంబుల జంపుటయు రాజులకు కర్తవ్యంబే యయినను పరుగెత్తలేనటువంటిన్ని, భార్యపోయి శరీరము తెలియక యున్నటువంటిన్ని, ప్రసవించుచున్నటువంటిన్ని, జబ్బుగానున్నటువంటిన్ని మృగమును యెఱుకలవాండ్రయినను చంపరుగదా! అట్టియెడ సర్వమెఱింగిన నీవిట్టి యధర్మపుబని జేయదగునా? అని తన్ను దూషించి పలికిన మాటలు విని పాండునృపాలు డిట్లనియె. "పగవారినిగాని తనకు వనములో గాన్పించిన మృగములనుగాని క్షత్రియు లూరక విడువరు గదా! అందువలన నే నట్లుగావించినది సత్యము. అది నాతప్పే యయినయెడల మన్నింప వేడెద ననవిని యాలేడి రాజా! మన్నించుట కేమున్నది. నేను నాభార్యతో సంగమము జేయుచుండిన సమయమున నీవేసిన బాణములవలన మృతి నొందుచున్నాను గావున నీవు నట్లే నీభార్యలతో సంగమము జేయు సమయముననే భార్యతో సహితంబుగ మరణించెద వని చెప్పి యాలేళ్లు ప్రాణములు విడిచెను.

అంత పాండురాజు దుఃఖాక్రాంతచిత్తుండై ఆహా! యెంత గొప్పకులమున జన్మించినను, యెంతజ్ఞానము గల్గినను పూర్వజన్మకర్మఫలంబు లనుభవింపక తీరదు గదా! నాకిట్టి దుర్వ్యసనంబు కర్మవశంబున సంభవించినది. ఇక నేను కామక్రోధలోభమోహమదమాత్సర్యములను విడిచి మునివృత్తినుండి కందమూలమ్ముల నారగించుచు కాలక్షేపము జేసెదను గావున సతులారా! మీరు హస్తినాపురంబున కేగి సుఖంబుండు డన విని వారలు బాష్పపూరితనయనలై యిట్టి యుగ్రతపంబు విడిచి మమ్ము విడువక యట్టి యాశ్రమంబున నుండి తపంబు సేయునది. మేము నిన్ను విడచి పోవజాలము. నీవు మమ్ము విడిచినయెడల నిప్పుడే ప్రాణంబుల విడుతుమనిన కుంతీమాద్రుల నిశ్చయంబెఱింగి యట్లేని నాయొద్దనే యుండుడు. నేను

వానప్రస్థాశ్రమంబుననుండి వల్కలంబులు గట్టి ఉదయమధ్యాహ్న సాయంకాలములందు స్నానం బాచరించుచు కందమూలఫలములను భక్షించుచు పితృదేవతల వాక్సలిలవన్యఫలంబులం దనుపుచు గ్రమంబున దేహమోక్షణంబు సేయుదునని చెప్పి తనయొద్ద నప్పటికున్న ధన కనకవస్తువాహనము లన్నియు బ్రాహ్మణులకు దానము చేసెను.

పిదప పాండురాజు కుంతీమాద్రులను గూడ ఋషిపత్నులనుగా జేసిన ధర్మపత్ను లయ్యిరువురు తనవలెనే తపస్విను లై తోడ వచ్చుచుండ నుత్తరాభిముఖుండై యరిగి నాగశైలమును చైత్రరథమును, హిమవంతంబును దాటి గంధమాదనపర్వతమున కొంత కాలంబు నివసించి యింద్రద్యుమ్నంబను కొలనును హంసకూటంబును నతిక్రమించి యనేకయతీశ్వరులు తపస్సు జేయు శతశృంగంబను పర్వతంబున మునిబృందము మెచ్చునట్లుగా ఘోరతపస్సు జేసెను. అంత నచ్చోట ననాయాసంబుగ స్వర్గంబున కరిగెడు తాపసోత్తములజూచి మీర లెందు బోయెదరని యడిగిన నప్పాండురాజునకు వారలిట్లనిరి. "పాండురాజా! హరిని పూజించుటకై మునీశ్వరులును పితృసంఘములును స్వర్గమునకు బోదురన విని పాండురాజు దానుగూడ తనయిద్దరి భార్యలను దీసికొని యచ్చోటికి బోదలంచిన నందులకు ఋషిగణం బిట్లనియె. మీరు సంతానవిహీనులైనందున నచ్చోటికి రాజాలరు గావున నిచ్చోటనే యుండుము. మఱియు నీ వపుత్రకుండవు గావు. దైవాధిష్టితంబయిన సంతానంబు నీకు ధర్మానిలశక్రాశ్వినుల వరంబున నగు. అక్షయలోకంబులువడయుదువు గావున సంతానార్థంబై యత్నంబు జేయుమనిన మిగుల దుఃఖించి మృగశాపంబుదలంచి తనవలన సంతానంబు గలుగదని యెఱింగి యొక్కనాడు రహస్యముగా కుంతికిట్లనియె. పత్నీ! సంతానములేనివా రెన్ని దానములు, దపములు, యజ్ఞ

ములు, యాగములు క్రతువులు జేసినను మోక్షంబంద నేరరు గావున ధర్మపద్ధతిగా వారు సంతానము గలుగుపద్ధతి నాలోచింపుము. పుత్రులు లేకుండ జీవించినను మృతిజెందినను నొక్కటే గనుక ధర్మసతీ! ధర్మసంతతి వడయుమను పూర్వము కేకయరాజైన శారదండాయని యను నాతడు సంతానమును గనుట కశక్తుండైనందున తనధర్మపత్ని విశ్రుతసేనను బుత్రార్థంబు నియోగించిన నదియు విప్రులవచనములప్రకారము బుణ్యస్నాతయై పుంసవనహోమంబు సేయించి ఋత్విక్కులవలన దుర్జయాదులయిన ముగ్గురుపుత్రులం గనెను. పుత్రలాభంబున నిక్కలి పుణ్యముగలదు. అది ధర్మంబయిన యాచారంబే యనిన విని కుంతియిట్లనియె.

భరతకులములో శ్రేష్ఠుడవై పుట్టినవో రాజా! నీకు మేము ధర్మపత్నులమైయుండి యొరులను మనస్సున దలపగలమా? భవత్ప్రసాదంబున మాయందు బుత్రోత్పత్తియగు నెట్లనిన దీనికనుగుణంబైనది యొక్క పుణ్యకథ తొల్లి పౌరాణికులవలన వినియుంటిని. దానిని జెప్పెద జిత్తగింపుమని పాండురాజునకు గుంతి "వ్యుషితాశ్వుండను గొప్పమహారాజు భద్రయను తనభార్యయందు సంతానము వడయనేరక నిరంతరము కామములోమునిగి చివరకు మరణించుచున్నపుడు భార్య తానుగూడ మరణించెదననియు లేనిచో తనకు సంతానము గలుగు పద్ధతిజెప్పి పొమ్మనియు పడుగ నాతడామెను ఋతుమతివైన యష్టమ దినంబున తన్నుదలపుమని చెప్పి చనిపోవ నామెయు నట్లే రావింప ముగ్వురు సాల్వులును నల్వురు మద్రులును మొత్తమేడ్వురు పుత్రులం బడసెను." అందులకు పాండురాజు కుంతితో నిట్లనియె. "ఓకుంతీ! సతి పతియాజ్ఞలేక నెట్టిపనినైన జేయదగదు. భర్తచే నియోగింపబడిన దానిని జేయకపోయినచో దోషంబని మనువు చెప్పియుండెను. మఱియు పతియాజ్ఞాపించిన దానిని జేయనినాడు భార్యకుం బాతకంబని

యెఱింగియేకదా, పూర్వము కల్మాషపాదుం డనురాజర్షి చేత నియుక్తుడై వానిభార్య మదయంతి యనునది వసిష్ఠువలన నశ్మకుండను పుత్త్రుం బడసెను! నాజన్మకూడ నట్టిదే. మహామునియైన కృష్ణద్వైపాయనునివలన కౌరవకులంబు వృద్ధిపొంద నే ముద్భవిల్లితిమి గావున నీవిన్ని కారణంబులు విచారించి నానియోగంబు జేయుము." అని పుత్త్రముఖావలోకనలోలత్వంబున దీనవదనుండై కుంతీదేవిని వేడిన నక్కుంతి పుత్త్రోత్పాదనోన్ముఖయై కుంతిభోజునింట దనకొకదినంబున దుర్వాసుడు జెప్పిన మంత్రంబురీతి భర్తకు జెప్పి యమ్మంత్రంబున కిదియవసరంబయ్యె. నే నేవేల్పును బూజింతును! ఆనతీయుండనిన సంతసిల్లి కుంతికి బాండురాజిట్లనియె. "చిన్నదానా! వేల్పులలో బెద్దయగు నాతని, ధర్మమున సత్యమున నుండునాతని దలంపుమని నియోగించిన గుంతియుం బతికి బ్రదక్షిణంబు జేసి నిర్మలమైన మనస్సుగలదై దుర్వాసుడిచ్చిన మంత్రంబు విధిమతంబు జేసి ధర్ముని నారాధించిన నాధర్ముండును యోగమూర్తిధరుడై విచ్చేసి వరంబిచ్చిన గుంతీదేవియు నతనియనుగ్రహంబున గర్భంబుదాల్చి నెలలునిండగానే యొక్కచక్కనిశిశువుంగని ధర్మరాజని నామంబిడెను. దేవతలు వానికి యుధిష్ఠిరుడని పేరు బెట్టిరి.

అటుపిమ్మట పాండుధరణీపతి కుంతితో "అంబురుహదళాక్షీ! అయ్యనిలదేవు దయవలన మిక్కిలి బలవంతుండగు నింకొక్క పుత్త్రుని గను మన గుంతి యెప్పటివలె వాయుదేవు నారాధించి తత్ప్రసాదంబున గర్భంబు దాల్చి మాసములు నిండినతరువాత శతశృంగశైలముమీద నొక్క కుమారుని గనెను. అతడు పురిటిలోనుండగా నొక్కనాడు పర్వతముమీదనుండి క్రిందికి దొరలిపోయెను. అతడు దొరలిపోయినదారియెల్ల పిండికిందయ్యెను. దేవత లాతనికి భీమసేనుడని నామంబిడిరి. ఈసమయమందుననే అట హస్తినాపురమందు

గాంధారికి దుర్యోధనాది నూర్వురు పుత్రులును దుస్సలయను పు
త్రికయు బుట్టిరి.

పిదప కుంతీదేవి భర్తయనుమతి నింద్రు నారాధించి యాతని
యనుగ్రహంబున నర్జునుని గనెను. అట్లే భర్తయనుమతినిబొంది
కుంతి యశ్వినీదేవతలను బ్రార్థించి వారికి మాద్రిని జూపిన వారి
ప్రసాదంబున మాద్రి కిరువురు బిడ్డలు పుట్టిరి. ఆకాశవాణి వారికి
నకులసహదేవు లని నామకరణంబిడెను. అంత గొన్నాళ్లకు పాం
డురా జాయచలముమీదనే పరలోకగతుండగుటం జేసి కుంతియు
మాద్రియు వారిపుత్రులును తక్కుంగల మునులు నచ్చోట జేరి
విదారించుచుండగా కుంతి మాద్రికిట్లనియె సహోదరీ! విచారింప
కుము. కురునాథుని పెద్దభార్యనగు నే నాతని విడచి యెట్లుండ
గలను. నేనుగూడ నాతనితో సహగమనంబు చేయుదును గాన
నీవు మనబిడ్డల నందఱిని జాగరూకతతో బెంచుకొనుము అన విని
మాద్రి "అక్కా! కురువంశమునకు గొడుకులను గని భర్తకు మ
హాప్రియము చేసినదానవు నీవు. మహాపుణ్యాత్మురాలవు. నేనిట్లు
పతియిష్టంబు దీర్పలేకపోతిని. గావున నేను పతితోడనే యేగెద
ను. మఱియు నే నిందుండి పుత్రుల రక్షింపజాలను. నన్నడ్డుపెట్ట
క పుత్రులనందఱిని సంరక్షించుచుండుమని చెప్పి కుంతీదేవి
కొక్కొని మునిసహస్రంబులకు మ్రొక్కి మద్రరాజసుత భర్తతో
నగ్నిప్రవేశ మయ్యెను.

అప్పుడు మహామునులు కుంతిని నామెపుత్రుల నూరార్చి
కుంతితో "అమ్మా! నీవు మహాపతివ్రతవు. ఇందఱికొడుకులను బుట్టించి
నీభర్త పరలోకమున కరిగెను. నీవిప్పు డాలస్యముచేయక హస్తి
నాపురమందున్న కురువృద్ధులకడకు గొనిపొమ్ము." అని చెప్పి
వారిలో గొందఱు సహాయముగా వచ్చి కుంతిని పంచపాండవులను

హస్తినాపురంబు జేర్చి వారి బలపరాక్రమము లందఱికి జెప్పి వ్యాసభీష్మధృతరాష్ట్రులకప్పగించి జాగ్రత్తగా బెంచుచుండు డని చెప్పి ఋషు లంతర్ధానంబు నొందిరి.

అంత ధృతరాష్ట్రుడు తన బిడ్డలను తన సోదరునిబిడ్డలను నిష్పక్షపాతబుద్ధితో పెంచుచున్నంత పాండవులు క్రమంబున బెరిగి పెద్దవారైనకొలది జనులు వారిని మిక్కిలి నుతించుచుండిరి. దుర్యోధనుడు పాండవులయందు నీర్ష్య గలవాడై భీముని నీత పందెములో జంపుటకై ప్రయత్నించెను. గాని భీము డందు మునిగి నాగలోకము జూచి తిరిగి బ్రతికి యింటికి జేరెను. ఒకనాటిదినంబున ధృతరాష్ట్రుని పెద్దకొమారుండగు దుర్యోధనుడు పాండవులలో ధనుర్విద్యానేర్పరియగు నర్జునునికి పరాభవము జేయ దలంచి యొక సభను గావించి యాసభయం దెవ్వరికౌశలంబును వారిని జూపుమనెను. అటుపిమ్మట కర్ణునకును అర్జునునకును ద్వంద్వయుద్ధము జరిగెను. తరువాత కౌరవపాండవులు గురుదక్షిణార్థంబు ద్రుపదుని బట్టుటకు జని అర్జునుడు ద్రుపదుంబట్టి కట్టి తెచ్చెను. దుర్యోధను డంత దండ్రితో దన మనోదుఃఖంబు జెప్పి మాయోపాయంబుచే పాండవులను కుంతిని కాశీపురంబునకు బంపించెను.

దుర్యోధను డొకలక్కయింటిని నిర్మింపజేసి, వారణావతమునందు గొంతకాల మాలక్కయింట నివసింపుడని కుంతిని నామె కుమారుల నందు కాపురము పెట్టెను. అంత నొకనాటిరాత్రి యాగృహంబునకు నిప్పంటించుమని యొకనికి నియమించెను. ఈసమాచారము ముందుగనే పాండవులకు దెలిసినందున లక్కయింటి పావడిలోనుండి పురమువెలుపలనున్న యడవిలోని కొక నేలసొరంగమును త్రవ్వించుకొని యుంచి నిర్ణయింపబడిన నాటిరాత్రి

దుర్యోధనునిమనుజునికంటె ముందు వారే యుంటించి కుంతిని
దోడ్కొని సొరంగమునుండి యడవులకు జేరుకొనిరి. అచ్చోట
కుంతికి దాహమైనందున నాచీకటిలో యిక నడువనోపక భీముని
బిలిచి నాయనా! పానీయమును గొనిరమ్మన భీముడు బోయి నీర
మును గొనివచ్చునంతలో వారందరును గాఢనిద్రం జెందిరి. అంత
నిద్రాభంగము చేయుట కిష్టపడక భీముడు వారిని గాచుచుండ
హిడింబాసురు డనురక్కసు డాప్రాంతముననే నివసించుచున్నం
దున తన చెల్లె లగుహిడింబిని బిలిచి సోదరీ! నీవు పోయి యచ్చో
టనో నరులున్నారు. వారిని గొనిరమ్మన నామె పోయి భీముని మో
హించి తనరూపమును మార్చి తన్ను పెండ్లిచేసికొమ్మని కో
రెను. ఆలస్యమైనందున నామె యన్న యచ్చోటికి రాగా భీము
డు వానిని దూరముగా గొనిపోయి సంహరించెను. పిదప తల్లియా
నుమతిని భీముడు హిడింబిని వివాహమాడి యామెతో గొన్ని ది
నములుండి ఘటోత్కచుని గని తిరిగి కుంతిని సోదరులను దోడ్కొని
యేకచక్రపురమునకు బోయిరి.

ఏకచక్రపురమున భీముడు బకుడను నసురుని కుంతియా
నుమతిని వడసి ద్వంద్వయుద్ధమున సంహరించెను. పాండవులు
మాధుకరవృత్తిని జీవించుచు బ్రచ్ఛన్నవిప్రవేషధారులై తి
రుగుచు ద్రౌపదీస్వయంవరమును గూర్చి విని తల్లియాజ్ఞ గై
కొని యచ్చోటికి బోయిరి. ద్రౌపదీస్వయంవరమునకు బోయిన
రాజాధిరాజు లందరును మత్స్యయంత్రమును గొట్టలేక సిగ్గుపడి
నిలుచుండగా నర్జును డెక్కి మత్స్యయంత్రమును దెగగొట్టెను.
ద్రుపదరాజకొమరితయగు ద్రౌపది మిగుల సంతసించెను
గాని యచ్చోట దుర్యోధనాదులకును పాండవులకును నొక గొప్ప
యుద్ధము జరగెను. దుర్యోధనాదులు పారిపోయిరి. పాండవులు నొక

కుమ్మరులయింట నున్న తమ తల్లియొద్దకు వచ్చిరి. అర్జునుఁ డమ్మా! నాకొక ఫలము దొరకినది; యేమిసేయు మన్నా"వని యడుగ, నాయనా! అన్నదమ్ములైదుగురును సమముగా బంచుకొనుడనెను. కావున ద్రౌపదిని పంచపాండవులు వివాహమాడిరి.

ఇదివరలో ధృతరాష్ట్రుడు పంచపాండవులు లక్కయింటంబడి మరణించిరని విని యెంతయు దుఃఖంచెను గాని తిరిగి వారు బ్రతికియున్నారని విని యెంతయు సంతసించి. ద్రుపదుని పురమగు పాంచాలదేశమందున్న కుంతిని కుమారులతోడను కోడలితోడను హాస్తినాపురంబునకురప్పించి వారికర్ధ రాజ్య మిచ్చి యింద్రప్రస్థమును రాజధానిగ జేసి ధర్మరాజునకు పట్టాభిషేకము జేయించిన నచ్చటకుంతీదేవి తన కుమారులతోడను కోడలగు ద్రౌపదితోడను సుఖంబుగనుండెను. వింటిరా చదువరులారా! ఆకుంతీదేవి వివాహమైన దాదిగ పుత్రులు పెద్దవారగువరకునుగూడ ననేకకష్టంబులను బడుచుండెను పతి యిష్టప్రకారము నడచుకొనిన స్త్రీయే పతివ్రత. గావున స్త్రీలు తమ భర్తల కెదురాడక చెప్పినదెల్ల వినుచు, నిత్యమును భర్తపదారవిందములనే పూజించుచు, వానినామమునే స్మరించుచు కాలము గడపుచుండవలెను. భర్త దుర్మార్గుడై దుర్మార్గపుపనులను జెప్పినను చేసిన యువతికి పతివ్రతాభంగము కానేరదని మనువు చెప్పియున్నాఁడు.

11 సరసాదేవిచరిత్రము

పూర్వకాలంబున బృహదుండను నొక మహార్షి కలడు. అతని భార్య సరసయనుపేరుగల మహాపతివ్రతాశిరోమణి. ఆమె ముల్లోకమండలివారు మెచ్చునట్లుగ భర్తను పరబ్రహ్మంబుగ దలంచి పిశ్వల

మైన మనస్సుతో నతని ననేకవిధముల బూజసేయుచు నతనిమాట జవదాటక మనస్సునకు సంతోషమగు కార్యముల నెల్ల జేయుచు నతని కయిష్టంబయినపనులు సేయక, నతని మనస్సున కానందము బుట్టునట్లు మెలగుచు సదా భర్తృపాదారవింద ధ్యానంబుననే ప్రొద్దుపుచ్చుచుండెను.

అట్లుండ నొకదినంబున నొక యోగపురుషుం డాబృహదుండను ఋషివద్దకు వచ్చి యతనిచే నర్ఘ్యపాద్యాదివిధులం బూజలంది యతని జూచి యిట్లనెను. " మునివర్యా! నీయాశ్రమంబునకు చుట్టుప్రక్కల ఎనుబది మైళ్ళ దూరంబులో నెచ్చోటను లేని తేనెయరటిపండ్లు నాకు దెచ్చిపెట్టి విందుసేయుము " అనవిని యాతడేమి చేయుటకును దోచక ఆకసమువంకను భూమివంకను జూచుచు " ఓరా! యిట్టి మహనీయుడుకోరిన నాఫలంబులం దెచ్చి యివ్వలేని నాతపఃప్రభావంబెందులకు అని" తనలో దాను వితర్కించుకొనుచు మిక్కిలి విచారంబునుం బొందగా వెంటనే యాతనిభార్య యాసమాచారమును విని " ప్రాణేశ్వరా! చింతింపకుడు. మీదయయున్నచో మనకేమి కొదువ యని భర్తయనుమతి వడసి పంచాక్షరీమంత్రరాజంబు నొక్కసారి స్మరించిన మాత్రంబున నాఫలము లుత్పన్నంబులయ్యె. అంత నాఫలంబుల నెత్తికొనిపోయి వారి యాశ్రమంబునకు విచ్చేసినమునీశ్వరునకి వినయభయభక్తులతో సమర్పించిన నాయతి యాఫలంబులంజూచి యానందించి యామె తపఃప్రభావంబునకు మెచ్చి తద్దంపతుల నాశీర్వదించి తనమార్గమునఁబోయెను. యువతులు తమపతులను దైవంబుగాదలచి వారికెదురాడక హితంబులు బల్కుచుండవలయును.

12 ఊర్మిళాదేవి చరిత్రము.

పూర్వ మయోధ్యాపురము నేలు దశరథమహారాజునకు కౌసల్య కైకేయి, సుమిత్ర యనుముప్వురు భార్యలు గలరు. అక్కాలమున నాతని రాజ్యమునందు జారచోరులు లేరనియు, సమయానుకూలముగ వర్షించుచుండెననియు జెప్పుదురు. దశరథమహారాజున కెన్నియుండి ననేమి ప్రయోజనము "అపుత్రస్యగతిర్నాస్తి" యనువేదవచనప్రకారము పుత్రులులేనివారికి గతులు లేవనియు తనమరణానంతరము రాజ్యమొరులపాలగుననియు మిగుల విచారించి యాభూపతి ఋషులయాజ్ఞవలన పుత్రికామేశ్వరీయజ్ఞమును జేసి యందువచ్చిన పాయసమును తన భార్యలు ముగ్గురికి నిచ్చెను.

అంత కౌసల్యా కైక సుమిత్రలుగర్భంబులుదాల్చి మాసములు నిండగానే కౌసల్య రామునింగనెను; కైక భరతునిగనెను; సుమిత్ర లక్ష్మణ శత్రుఘ్నులను బడసెను. దశరథుడు పుత్రోత్సాహముచే భూసురులకు ధనకనకవస్తువాహనములను దానముచేసి వారిచే నబ్బాలురకు జాతకనిర్మాణములు గావించెను. రామలక్ష్మణభరతశత్రుఘ్నులు దమశైశవావస్థనుగడపి బాల్యావస్థను బ్రవేశించి యైదేండ్లునిండగానే వారందరికి తండ్రి యక్షరాభ్యాసము జేయించెను. రాముడును లక్ష్మణుడును జతగాను భరతుడును శత్రుఘ్నుడు నొకజతగాను మెలగుచుండిరి. నల్వు రన్ని విద్యలందును పరిపూర్ణులైరి.

ఇట్లుండగా విశ్వామిత్రు డనుమహర్షి గొప్పయజ్ఞమును జేయుచు రక్కసులు తన యజ్ఞమును పాడుచేయుచుండ నబ్బాధనుపడ

జాలక వారినిజంప తన వశముగాక దశరథునివద్దకు వచ్చి రాముని తన యాగసంరక్షణార్థమై యంపుమనియు బ్రతిమాలి రామలక్ష్మణులను దీసికొని బయలుదేరిపోయెను. మధ్యమార్గములో రాముడు తాటకి యను రాక్షసిని సంహారించి విశ్వామిత్రుని యాశ్రమంబునకుజని య చ్చోట ననేకరక్కసులను సంహారించి విశ్వామిత్రుని యాగమును సంరక్షించి యాతనిచే గొన్నిమంత్రంబులుపదేశింపబడి గొన్ని యస్త్ర ములనుగొని విశ్వామిత్రుని యాజ్ఞపడసి మిథిలాపురమునసీతాస్వయం వరమునకై రామలక్ష్మణవిశ్వామిత్రులు బయలుదేరి పోయిరి.

అప్పుడు మిథిలానగరమును జనకమహారాజేలుచుండెను. ఒక నాడు యజ్ఞమునుజేయదలంచి యాన్పొలందుభూమిని దున్నుచుండగా నాగటిచాలునందు ఒకచక్కని యాడుబిడ్డ దొరకెను. ఆమె కాతడు సీత (అనగా నాగటిచాలు) యని నామకరణంబిడి పెంచుచు యుక్త వయస్సురాగానే స్వయంవరము చాటించెను. ఆస్వయంవరమున నెవరు తనయింటనున్నశివధనుస్సును నెక్కుబెట్టెదరో వారికి తన కూతునిచ్చి వివాహముచేయుదునని ప్రకటింప రాజాధిరాజులు వచ్చి యాశివధ నుస్సు నెత్తనైన లేక యవమానపడి పోవుచుండిరి.

అట్టిసమయమున శ్రీరామచంద్రుడాధనుస్సును సభలోనికి దెప్పించి సభవారందఱును మెచ్చునట్లావింటి నెక్కిడగానది ఫళఫళ విరిగి రెండుఖండము లయ్యెను. అంత జనకమహారాజు తనకూతురగు సీతను రామునకును రెండవకొమరితయగు ఊర్మిళను లక్ష్మణునికినిచ్చి వివాహములుచేయించి తన యల్లుళ్లకు తగినబహుమతులిచ్చియు పుత్రికలకు సారెపెట్టియు తగుపరివారముతో నయోధ్యకు సాగనం పెను. అచ్చట వారందఱు సుఖంబుగ నుండిరి.

పిమ్మట గొన్నిదినంబులకు దశరథుడు తన పెద్దకొమరుండగు శ్రీరామచంద్రునికి పట్టాభిషేకము జేయుదునని ప్రకటించెను. అంత

మంథరచే ప్రేరేపింపబడినదై కైకేయి తనకు పూర్వము దశరథుడిచ్చెద నన్న వరములరెంటిని నిప్పుడే కోరుకొనెను. ఆవరములకు ప్రకారము దశరథుడు రామునికి పట్టాభిషేకము జేయక భరతునికి పట్టము గట్టి శ్రీరాముని నడవులకు బంపవలసివచ్చెను. కాని దశరథుడా వృత్తాంతంబును రామునకు జెప్పుట కనుమానింప రాముడు తానే స్వయముగా బయలుదేరి యడవులకు బోయెదనని తండ్రి యాజ్ఞవడసి పితృవాక్యపరిపాలనార్థమై యడవులకు బయలుదేరెను. అంత సీతగూడ పతితో బయనమయ్యెను. రాముడును లక్ష్మణుడును మొదటనుండియు జతగా నొకతల్లిబిడ్డలవలె బెరుగుచుండిరని యిదివరలోనే జెప్పియుంటి మిగదా! వారిద్దరు నొకరినొకరు విడచి యెన్నండును బ్రవర్తించెడివారు కారు. అందువలన లక్ష్మణుడు దానుగూడ సీతారాములతో బయనమయ్యెను.

ఇచ్చటనుండియే మనయూర్మిళాదేవికథ ప్రారంభము. ఊర్మిళ లక్ష్మణునిభార్యయని వెనుకనే మీరు జదివియున్నారు. సీతాలక్ష్మణులడవికిబోవ పయనమైయుండ నూర్మిళ దానుగూడ పతితో వచ్చెదనని పయనమయ్యెను. అంత లక్ష్మణు డామెతో "యువతీ! నీవు ఘోరారణ్యములలో నెండయనక వానయనక, గుట్టనక మెట్టనక, డస్సియు దప్పి జెందియు ముండ్లలో నడువజాలవు. సింహవ్యాఘ్రంబుల గర్జనలకును, కొండచిలువలు మొదలగునురగముల బుస్సులకును నీవోపజాలవు. ఇచ్చటవలె నరణ్యములలో తతహంసతూలికాతల్పంబులు, దాసదాసీజనంబులునుండరు. వాహనంబులుగూడ నుండవు. ఎంతదూరమైనను నడచిపోవలెను. కందమూలమ్ములు భక్షించవలెనుగాని పంచభక్ష్యపరమాన్నము లుండవు. ఒక్కొక్కప్పుడు నీరముగూడ దొరకదు. కావున నీవిచ్చోటనేయుండుము. మేము పదునాల్గుసత్సరములు శీఘ్రకాలంబులోనే గడపి తిరిగి వత్తుమనెను.

అట్టి పలుకుల నాలకించి యూర్మిళ లక్ష్మణునితో "నాథా! పతికి పతితోడిదె స్వర్గము. పతిపక్కను లేనిభార్య స్వర్గమందున్నను హిమధాముడు లేని రాత్రివలెను, పద్మములు లేని కొలనువలెను హీనమై యుండును. మీ రన్నియిడుములబడుట కొప్పుకొని యరణ్యమునకు బోవుచుండ నిక నట్టియిడుమ లోర్వజాలనిదాన నే నా? మీతో నున్న యెడల పడియరణ్యమైనను నాకొక్క స్వర్గమువలెనుండును గావున నన్ననుగ్రహించి మీవెంట రానియ్య వేడెద" నని యెన్ని చెప్పినను వినక లక్ష్మణు డామె నచ్చోటనే యుండుమని చెప్పి అన్నగారితోను వదినెగారితోను బయనమై యడవులకు బోయెను.

అదిమొదలు ఊర్మిళ, ఆహారమును దినక జలమును గ్రోలక, నిద్రయుం జెందక యహర్నిశములు పతి యెప్పుడువచ్చునా, పదునాల్గెప్పుడువచ్చునా యని పతినామమే స్మరించుకొనుచు తనయంతఃపురమున తాను బరుండియున్న గదికి లోప గడియవైచి పరుండియుండెను. తన భర్తవచ్చువఱకును తానన్నపానీయాదులు ముట్టననియు, తన్నంతవరకెవ్వరు మాటాడింప వలదనియు, తానంతవరకవి యక్కరలేకుండగనే జీవించియుండగలననియు జెప్పినందున దాసదాసీజనంబు లామెను బలుకరింపరైరి.

అంత నామె యాగదియందొక తల్పముపై బరుండి కదలక మెదలక భర్తనే తలంచుకొనుచున్నందున నామె యొడలినిండను సాలెగూళ్లుపట్టి రోమములుపెరిగి జటలుగా వేసికొనుచుండెను. మఱికొంతకాలమున కామె శరీరమంతయుపుట్టలతో గప్పబడియుండెను శరీరము శుష్కించిపోయి అవయవములు పటుత్వముదప్పి యుండెను.

ఇట్లుండ సీతారామలక్ష్మణులు పదునాల్గేడు లరణ్యవాసము ముగించుకొని తిరిగి యయోధ్యాపట్టణమునకు వచ్చిచేరిరి. అంత వారందఱు కౌసల్యా కైక సుమిత్రలకు నమస్కరించి వారిచే దీవనలంది

అభ్యంజనస్నానంబు లాచరించిరి. అప్పుడు లక్ష్మణు డూర్మిళయంతఃపురంబునకు బోయి యామెను తలుపుదీయుమని యడుగగా నామె "అయ్యా! మీరెవ్వరు ? ఇట్టిసమయమున నిచ్చోటికి రాగతంబేమి. మారుపల్కక మీదారిని మీరు పొండు. పరస్త్రీల నాశింపకుడు. పరస్త్రీలను చేబట్టనెంచినవా రెందఱు నురణించలేరు. పరయువతిని గోరి నంభువలననే కదా యింద్రునికి యొడలంతయు తూట్లుబడినవి. మాజనకుండగు జనకమహారాజీసంగతి వినినయెడల మిమ్ముల నిజగంబున బ్రికుకనీయడు. బావగారుగాని, భర్తగారుగాని, మఱదులుగాని వినినయెడలమిమ్ము తత్క్షణమే వారిఖడ్గమున కెఱగానిచ్చియమసదనంబునకనిపెదరు. కావున మీరు వచ్చినదారినే వెనుకకుబొండు" అని చెప్పెనుగాని యావచ్చినయాతడు తనభర్తయేయని గ్రహించలేకపోయెను.

అంత లక్ష్మణుండు "నేను లక్ష్మణుండను; దశరథరాజపుత్రుండను. శ్రీరాముని తమ్ముడను. నీకు భర్తను. పదునాల్గేండ్ల రణ్యావాసము జేసివచ్చితిమి లెమ్ము" అనవిని యూర్మిళ యదరిపడి లేచి తలుపుదీసెను. లక్ష్మణు డామెనుజూచి యామె యూర్మిళ యగునా కాదా ? యని సందేహించి పదునాల్గేండ్లన్న పానాదులు లేనందునసట్లున్నదని గ్రహించి మిగుల యచ్చెరువందెను.

అటుపిమ్మట కౌసల్య సుమిత్ర కైకేయిాలు లక్ష్మణుని యూర్మిళను స్నానంబులు సేయించి తలలుదువ్వి కాటుక తిలకంబులు మొదలగు వానినుంచి నూతనవస్త్రముల ధరియింప జేసి నాటిరాత్రి కేళీమందిరమునకంపిరి. సతీపతులిరువురు నూతన వధూవరులవలె నున్నంతున మందిరమును బాగుగా నలంకరించి గులాబులు మొదలగువాని నుంచిరి. అచ్చోట సతీపతు లిరువు రేకశయ్యపైనుండగా యూర్మిళ లక్ష్మణునిట్లడిగెను " నాథా! సింహవ్యాఘ్రములవంటిశూరులు రామ

లక్ష్మణులు మీరుండ సీత యెట్లు చెఱబోయెను" అందులకు లక్ష్మణుడు ప్రాణేశ్వరీ యుక్కథవంతయు జెప్పెదను, సావధానచిత్తవై వినుమని యిట్లు చెప్పగడంగెను.

మే మాదినమున నయోధ్యానగరమును విడిచి యనేక నదులను, నగములను, అరణ్యములనుదాటి యనేక ఋషులను దర్శించుచు చిత్రకూటాద్రిపై నుండగా భరతుడు వచ్చి శ్రీరాముని తిరిగివచ్చి రాజ్యమేలుకొమ్మని ప్రార్థించెను. సీతావల్లభు డందుల కంగీకరింపక తనకుబదులుగా తనపాదుకల నుంచి రాజ్యమేలుచుండు మనియొప్పజెప్పి పంపెను. అంతమేము దండకారణ్యంబు బ్రవేశించి యందొక పర్ణశాల గావించుకొని యుండ రావణునిసోదరి యగుశూర్పనఖవచ్చి నన్ను వివాహ మాడవలసిన దనికోరెను. నే నామెముక్కు చెవులు గోసి పంప నామె మిగుల కోపగించుకొని తనయన్నయగు రావణుని యొద్దకుబోయి మొఱ్ఱబెట్టి యెట్లయిన సీతను వివాహముజేసికొనుమని ప్రోత్సాహము జేసెను. రావణుడు తనమంత్రి నొకమాయలేడి గమ్మని వారిద్దరును గలసివచ్చి పర్ణశాలసమీపమున దిగిరి. అంత మారీచు డొకమాయలేడియై పర్ణశాలముందరాడుచుండ నీయక్క దానిని పట్టితెమ్మని శ్రీరాముని బ్రార్థించెను. రాముడు దానిని పట్టబోవ నది యరణ్యమధ్యమునకు బోయి "హా లక్ష్మణా! హా సీతా" యని యరచెను. అంత సీత రామున కేదో యాపదవచ్చినది పోయి చూచిరమ్మని నన్ను బలపెట్టెను. నేనతని వెదకబోయిన వెంటనే రావణుడు సన్న్యాసివేషమున భిక్షుకై సీతయొద్దకువచ్చి యామె నెత్తికొని తనరథము మీదనుంచి లంకకు దీసికొనిపోయెను. మేము తిరిగి వచ్చునరికి సీత లేదు. అంత మిగుల విచారించి మేము కిష్కింధాపట్టణము జేరి వాలిని జంపి హనుమంతునితోను సుగ్రీవునితోను సఖ్యముజేసి వారధిగట్టి లంకకుబోయి రావణుని సంహరించి సీతను గొనివచ్చితిమి. సీత నిలువె

త్తుచితి పేర్పించుకొని నిప్పంటించియుందులోనుఱికినసునామెకు నిప్పంటనందున నామె నిర్దోషురాలని రాముడు నమ్మెను" చూచితిరా! చదువరులారా! ఊర్మిళ యెంతమహాపతివ్రతయో, కావున స్త్రీలు పతిసేవైన ముగ దలంపవలెను.

13 లీలావతీ చరిత్రము

అనేక వేల సంవత్సరముల క్రిందట స్వర్గలోకములో విష్ణుమూర్తి లోపలనుండి తనద్వారపాలకులతో నెవ్వరినిగూడ గొన్నాళ్లవరకు లోపలకు రానీయవలదని చెప్పగా వారు నట్లే దోమనైనను లోపలకు రానీయక పిచ్చుకత్తులతో ద్వారమువద్ద నిలబడియుండిరి. స్వర్గమన్నను, ఉత్తమలోకమన్నను, వైకుంఠమన్నను నొక్కటే. అచ్చోట కల్పవృక్షము, కామధేనువు, అమృతము మొదలగు విలువలేని వస్తువు లుండునట. మానవులలో పుణ్యాత్ములగువారు చనిపోయిన తరువాత వారి యాత్మలను ఆలచ్చిమగడే స్వయముగా బయలుదేరి వచ్చి తనబంగారు విమానముపై నెక్కించుకొని స్వర్గమునకు దీసికొని పోవుననిగూడ మఱియొక నమ్మకము.

మహావిష్ణువు లోపలనుండగా భటులిద్దరు ద్వారపాలకులై యుండిరి. అంత నొకదినంబున మహర్షి యొకండు విష్ణుదర్శనార్థమై వచ్చి ద్వారపాలకులతో సంభాషించకుండగనే బిరబిరలోనికరుగుచుండెను. అంత నాద్వారపాలకు లిరువురు వాని నీవలికి లాగి "స్వామీ! ఇప్పుడులోనికి బోవలదు. విష్ణుమూర్తి ఎవ్వరిని లోనికి రానీయవలదని మాకాజ్ఞాపించినాడు" అనవిని భటులారా! నేనొక మునిని. నన్ను

విడువుడు. తొందరగా మీయజమానునితో మాటాడవలసి యున్నదని యెన్ని చెప్పినను వినక యాఋషిపుంగవుని కఠినపుమాటలాడి, దూషించి, నిందించి, కొట్టి యావలకు గెంటివైచిరి.

అంత నాతాపసోత్తము "ఓ ద్వారపాలకులారా! మహాతపశ్శాలిని, భగవద్భక్తుడను, ముసలివాడను, కార్యార్థినై వచ్చినాడను. మీరు నన్నిట్లు మోటుమాటలాడి నిందించి కొట్టితిట్టి గెంటివైచినారు గావున మీరలిరువు రిద్దరురక్కసులై భూలోకంబునబుట్టి పెరిగి యాహరిచేతనే వధియింపబడి తిరిగి యిచ్చోటికి వచ్చెద"రని శాపం బిడి తన దారినిపోయెను;

అటుపిమ్మట కొలదికాలములోనే మునిశాపముప్రకార మాయిరువురుద్వారపాలకు లిరువురురక్కసులై భూలోకంబున జన్మించిరి. అందు మొదటివానిపేరు హిరణ్యకశిపుడు. రెండవవానిపేరు హిరణ్యాక్షుడు. (రక్కసులు, రాక్షసులు అనగా దుర్మార్గపు మనుజులని యర్థము) రెండవవాడగు హిరణ్యాక్షునికథ మనకిచ్చట నవసరము లేదు గావున హిరణ్యకశిపునిగూర్చియే చెప్పబడును.

హిరణ్యకశిపుడు పసితనమునుండియును పరమదుర్మార్గుడు. ఆతడు బాల్యమును వదలి పెద్దవాడైనకొలది నితరుల కపకారము జేయుట, భగవద్భక్తులను శిక్షించుట, అన్యాయము, నధర్మములగు పనులను జేయుట, సర్వజనులను బాధించుట మొదలగుదుర్గుణములును కలిగి యుండెను. ఆతడు లీలావతియను నొక పతివ్రతాశిరోమణిని వివాహముజేసికొని తనరాజ్యమునకు పట్టాభిషిక్తుడై రాజ్యమేలుచుండెను. పరరాజులరాష్ట్రముల నన్యాయముగా నాక్రమించుకొనుచు, దుష్టశిక్షణ, శిష్టరక్షణకుమారుగా దుష్టరక్షణ, శిష్టశిక్షణగావించుచు ప్రజల ననేకమందిని హింసింపుచుండెడివాడు. ఎవ్వరైన తన్ను బూజిం

పక భగవంతుని బూజించినయెడల వారిని నరికించివేయుచుండెడి వాడు గావున నాతని రాజ్యమందలి వారేమి, యాతని చుట్టుప్రక్కల రాజ్యమందలి ప్రజలేమి, హిరణ్యకశిపుడన్న మిగుల భయపడుచుండెడివారు.

హిరణ్యకశిపుని భార్యలీలావతి. ఈమె మిగుల సౌందర్యవతి మాత్రమేగాక సకలసద్గుణరాశియై యొప్పుచు, తనకు సాధ్యమయి నంతవర కన్నదానము మొదలగు సుకృతములు చేయుచు చేతనయి నంతవరకు భర్తను మంచిమార్గమునకు ద్రిప్పుచు భర్తకనురాగక భర్తయిష్టప్రకారము నడచుకొనుచుండెను.

ఇట్లుండ గొంత కాలమునకు హిరణ్యకశిపుడు రాజ్యమునంతయు మంత్రియధీనమున నొప్పజెప్పి భార్యందోడ్కొని యడవులకుబోయి యచ్చోట భగవంతునిగూర్చి ఘోరతపంబు సేయ మొదలిడెను. ఇట్లు చాలకాలము తపస్సుజేయునరికి యుప్పరమేశ్వరుండు ప్రత్యక్షమై "రాజా! నీతపస్సునకేను కడుంగడు మెచ్చితిని నీకువలయు వరమును వేడుము. ప్రసాదించి పంపివేసెదను. అన విని యాదంపతు లిరువురు శంకరునికి సాష్టాంగదండప్రణామంబు లాచరించిరి. అంత హిరణ్యకశిపుడిట్లు వరమడిగెను. స్వామీ! నేను రాత్రిజావకుండునట్లును పగలు జావకుండునట్లును, నరునిచేతిలో జావకుండునట్లును, మృగముచేతిలో జావకుండునట్లును, ఆయుధమువలన జావకుండునట్లును, ప్రాణముగల వస్తువుచేత మరణించకుండునట్లును, ప్రాణములేని వస్తువుచేత చచ్చిపోకుండునట్లును నాకు వరం బియ్యవేడెద"ననెను. అందులకు భగవంతుడు దీర్ఘముగ నాలోచించి సరే; యిచ్చితి పొమ్మని యంతర్ధానమయ్యెను.

పిదప హిరణ్యకశిపుడును దనసతియునుగలసి తమపురంబునకు వచ్చి చేరి యెప్పటియట్ల రాజ్యమేలుచుండిరి. హిరణ్యకశిపుని కిదివరలో

నెవ్వఁడైన నెవ్వరిచేతనయిన మరణింతునేమో యన్న భయమైననుండె డిది. ఇప్పుడాభయముగూడ దీరియున్నందున మిగుల దుష్టుడై యందరి రాజులను జయించి రాజ్యమంతయు నేకఛత్రాధిపత్యముగ నేలుచు కడుదుర్మార్గుండై ప్రవర్తించుచుండెను. కాని లీలావతి పతివ్రతామహాత్మ్యమేమని చెప్పవచ్చును. లేమితోనున్న సంసారమునీదిన యాఁడుదియును దుర్మార్గుడైన పతితో సన్మార్గముగా కాపురముచేసిన స్త్రీయును మహాపతివ్రతలేగదా! అట్లే లీలావతి, మహాపతివ్రతాశిరోరత్నమట్టి దుర్మార్గునికి భార్యయయ్యును నాతనికి మారాడక అయిష్టములగు పనులనొనరింపక భర్తనే దైవసమానునిగ దలంచియుండెను.

ఇట్లుండ నాలీలావతి గర్భవతియయ్యెను. అంత నారదమహాముని యొకదినంబున నాపతివ్రతవద్దకువచ్చి యేదియేనొకకథ జెప్పుచుండగా నామెనిద్రించెను. లోపలనున్న శిశువాకథ నాలకించుచు 'ఊ' అనుచుండెను. అంతగొంతసేపటికామెకు మెలకువరాగా నారదుడు అమ్మా! నీగర్భమున భగవద్భక్తుండును, సర్వగుణాభిరాముండును, తండ్రికి వైరుండును నగు నొకపుత్రకుం డుద్భవించునని చెప్పి వెడలిపోయెను.

నారదుని వచనప్రకార మా లీలావతి యొక శుభదినమున నొక పుత్రకుండు జన్మించెను. ఆతడు పుట్టుకతోనే నారాయణ నారాయణ యనుచుండెను. ఆతనికి ప్రహ్లాదుండని తల్లిదండ్రులు నామకరణం బొనర్చిరి. నారాయణ, నారాయణ, యని ప్రహ్లాదు డుచ్చరించుశబ్దము హిరణ్యకశిపునికి ములుకులకలుగులై యున్నందున నాతడు భార్యనుగాంచి యింతీ! మనపుత్రుం డింతపసితనంబుననే నావైరియగు నారాయణుని స్మరించుచున్నా డిదేమి కర్మము? పలవరించుచున్నాడు గాబోలు ఇకముందైన నీతడిట్లు పలుకకుండినమంచిదిగాని నేనాశబ్దము

ను విసజాలను. నాకది కర్ణకఠోరమై యొప్పును. అన విని లీలావతి చేయునది లేక పతినూరార్చి పంపెను.

అంత ప్రహ్లాదుడు శుక్లపక్ష చంద్రునివలె క్రమక్రమంబున వృద్ధిపొందుచు జ్ఞానము హెచ్చినకొలదిని హరినామస్మరణ మెక్కువగా జేయుచుండెను.

వలదని వారించినకొలందిని ప్రహ్లాదుడు హరిని స్మరించు చుండుట వలన నాతనితండ్రి యొకగురువున కప్పగించి ప్రహ్లాదునిచే హరి నామస్మరణమాన్పించి తన్నామంబు జపించునట్లు జేసిన యెడల నాతనికి గొప్పబహుమతు లిచ్చెదనని యాశపెట్టెను. అందువలన నాగురు వెన్ని విధముల హిరణ్యకశిపాయనమః యనియుచ్చరించుమన్నను ప్రహ్లాదుడుమాత్ర మది స్మరించక నారాయణాయనమః యనుచువచ్చెను. అంత గురువు ప్రహ్లాదుని దీసికొని హిరణ్యకశిపుని యొద్దకువచ్చి రాజా! నీకొమరునిచే నిన్నుపూజింప జేయుట నాతరముగాక పోయినదని జెప్పి వెడలిపోయెను.

పిదప హిరణ్యకశిపుడు లీలావతిని బిలిచి ప్రియురాలా! ప్రహ్లాదుడు నాగర్భమున పుత్రుడై జన్మించిన శత్రుడు. వీనినెట్లయిన చంప వలెను గాపున నీవిషపుగిన్నె నాగర్భవిరోధికిచ్చి నాతమార్పు మన విని యప్పతివ్రతాశిరోరత్నము చేయునది లేక భర్తమాట కెదురాడక కుమారుని బిలిచి " నాయనా! నీతండ్రి నీకీవిషమునిచ్చి త్రాగుమనెను " అని యెంతో దుఃఖముతో నీయగా ప్రహ్లాదు డదిపుచ్చుకొని "అమ్మా! నీవువిచారింపబనిలేదు. పుట్టినవాడు చావకమానడు. పుట్టుట గిట్టుటకొఱకే. ఎప్పుడైన చావు తథ్యము. అట్టిచావు నిప్పుడేల కోరరాదు. ఆభగవంతుడేయున్నాడు " అని గుటుక్కున మ్రింగివేయ నావిష మమృతమై వాని యుదరములోనికి దిగెను.

లీలావతి యీసంగతి తనభర్తకు జెప్పగా నాతఁడు మిగుల విచారించి తన నగరములోనున్న పాముల వాండ్రనురప్పించి యాపాములచే గరపించి ప్రహ్లాదుని జంపినయెడల గొప్ప బహుమాన మిచ్చెదనన వారును వల్లెయని ప్రహ్లాదుని నొకచోటనిలిపి తమగంపలోని యొక పామును వదలిరి. అనల్లత్రాచుపాము ప్రహ్లాదుని గఱవబోవ నాకసమునుండి హఠాత్తుగా గరుత్మంతుడు వచ్చి దానిని దన్నుకొనిపోయెను.

ఇట్లనేకవిధంబుల నాహిరణ్యకశిపుడు తనకుమారుని జంప ప్రయత్నించియు దనప్రయత్నములన్నియు వ్యర్థమైనందున నొకనాటి సాయంకాలము ప్రహ్లాదుని బిలిచి "ఓరీ దుర్మార్గుడా! నీ వెల్లకాలంబులందు హరి హరి యని హరిని స్మరించుచున్నావు. నీహరి యెచ్చోట నున్నాడో చూపరాయని యడుగ నాప్రహ్లాదుడిట్లు ప్రత్యుత్తరమిచ్చెను.

క. ఇందుగల డందు లేడని । సందేహమువలదు చక్రి సర్వోపగతుం
డెందెందు వెదకిచూచిన । నందందే గలడు దానవాగ్రణి వింటే.

అనవిని ఓరీదుష్టా! యీయుక్కుస్తంభమున నీచక్రిని జూపగలవా యనియడుగ నాబాలు డాస్తంభముచుట్టు ముమ్మారుదిరిగి ప్రదక్షిణము జేసి భగవంతుని ప్రార్థించి, తండ్రీ! యాత డిందున్నాడన,. అందులకు హిరణ్యకశిపుడు ఏదీ చూపుమని తనఖడ్గముతో దానిని నఱికెను. అంత నాయుక్కుస్తంభము రెండుబ్రద్దలుగా జీలగా నందుండి యసురసంధ్యవేళ నరసింహావతారముతో నాచక్రివెలువలకువచ్చి ప్రాణముండియు లేని తనగోళ్లతో హిరణ్యకశిపుని పొట్ట జీల్చివైచి యాతని ప్రేవులను దనమెడయందు జన్నిదముగా వేసికొనెను అంతనాహిరణ్యాకశిపుడు మృతినొంది స్వర్గమునకరిగెను.

హిరణ్యాకశిపు డసురసంధ్యవేళ మృతినొందినాడు గావుననే పెద్ద లసురసంధ్యవేళ నేపనియును జేయరాదందురు. హిరణ్యాకశిపు

ఇట్లు వరములనొందెనో అందులకు దగినవేషముతోనే యామహావి
ష్ణువు నరసింహావతారముతో వచ్చియారక్కసుని సంహారించెను. చూచి
తిరా చదువరులారా! ఆలీలావతి దుర్మార్గుడగుతనభర్తను బెట్టుకొని
మిగుల యోర్పుతో గాపురముసేయుచు భర్తమాట కెదురాడక భర్తనే
పూజించుచు కాలము గడపెను. తనకుమారునికిసహితముభర్తయాజ్ఞచే
విషమునిచ్చుటకు సాహసించెను గావున యువతులు తమ భర్తలను
దైవముగ దలంచి వారినే నిత్యమును పూజించుచు భర్తనామమే తిరు
మంత్రముగ దలంచి ప్రార్థించవలెను.

14 సుభద్రాదేవి చరిత్రము

పంచపాండవులుదమతల్లియగు కుంతిని దోడ్కొనిపాంచాలనగరము
నకు జని ద్రుపదరాజపుత్రికయగు ద్రౌపదిని వివాహము జేసికొని
యామెనుగూడ దోడ్కొని హస్తినాపురంబునకు బోయిరి. అచ్చట
దమ యర్ధరాజ్యంబు దాము బుచ్చుకొని యింద్రప్రస్థపురమును రాజ
ధానిగా జేసికొనిరి. పిమ్మట అర్జునుడు తీర్థయాత్రకై పోయి చిత్రాంగ
దను వివాహంబు జేసికొని ద్వారకానగరంబునకు బోయి భగవంతుని
ప్రార్థింప కృష్ణుడొక్కరుండె ప్రభాసతీర్థమునకు వచ్చి యర్జునునకు
ప్రత్యక్షమయ్యెను.

ఇట్లు దనకడకువచ్చిన యాదిదేవుండగు దేవకీనందనునకు నమ
స్కరించి అర్జునుండిట్లనియె "కృష్ణా! నేను ద్వాదశమాసికవ్రతము
ధర్మరీతిగా జేయదలంచి బయలుదేరి గంగ, మహానది, హిమవత్పర్వ
తము, మహాగిరి యాదిగాగలనదులును పర్వతములును దర్శించి, మీ

పాదములనుగూడ దర్శించుకొంటిని. అందువలన నాపాపంబులన్నియు నశింపఁగంటినని విని నవ్వుచు కృష్ణుండప్పార్థుని పతిస్నేహంబునఁ గౌఁగిలించుకొని యెల్లవారిక్షేమంబడిగి యతని తీర్థాభిగమన నిమిత్తంబును విని దేవకీవసుదేవులకు కొమరితయై తనకు సహోదరియైయున్న సుభద్రయం దానరుఁడు బద్ధానురాగుండగుట నుపలక్షించి ద్వారకకుఁ దోడ్కొనివెళ్లి మిగుల సుందరమగు గృహపంక్తులతోడను, విచిత్రవేదికలతోడను కడురమ్యమై యొప్పియున్న రైవతకాచల మను నుపర్వతమున నర్జునునుంచి యారాత్రి తానుగూడ కిరీటివద్దనుండి యిష్టాలాపము లాడుచు కాలముగడపెను. ప్రభాతంబున వాసుదేవుండు వాసవనందను నందేయుంచి బంగారురథమెక్కి నగరమునకు వెళ్లి పౌరజనప్రధానసమక్షంబున రైవతకపర్వతముమీఁద మహోత్సవంబు ఘోషింపఁబంచిన నాపురమందలి జనులెల్ల కాంస్య, మృదంగ, శంఖభేరి, కాహళ, పటహధ్వనులు సెలఁగునట్లు ఆడుచు, పాడుచు జని రైవతాద్రి కీర్తనలుచేసిరి.

ద్వారకాపురకాంతలు దమకాంతులు జూచునట్లుగాను, దమకుచద్వంద్వము గదలునట్లుగాను జడలయందలి కొప్పులయందలి పుష్పములూడిపోవునట్లుగాను, శరీరము పరవశమగునట్లుగాను, పాడుచు, తాళముగూడ గొట్టుచు సంతోషముగ నాయద్రివద్ద నాడిరి. మఱియు యాదవు లనేకులును తదితరులును దమ తమ భార్యలతో దమ తమ యిష్టవాహనంబుల నెక్కి ముదంబుగ నచ్చోటికివచ్చిరి. కృష్ణుడు దానుగూడ రుక్మిణీదేవి మొదలుగాగల తనదేవు లందఱిని దీసికొని సకల జనులకు దెలియునట్లుగా నాపర్వతమునకుం బోయెను. అంత జనార్దనుండు ధనంజయుం దలంచి యాతనివద్దకుజని తోడ్కొని, యాతనికి నప్పర్వతరమణీయప్రదేశంబులం జూపి విహరించి యిద్దఱు నొక్క స్వచ్ఛమణివేదికయం దిష్టాలాపంబు లాడుచు గూర్చుండిరి.

దేవకీవసుదేవులకువార్త యగు సుభద్ర యర్జునుని ధైర్యసాహసబలపరాక్రమరూపవిభవములను జూర్చి పలుమారువిని యున్నందున నర్జునుడే తనకు భర్త గావలయునని మనంబున దలంచుచు మిగుల భక్తితో బాదచారిణియై కన్యకాజనంబుల గూడి యాకొండమీద పూజనప్రణతులు సేసెను. అర్జును డామెనుగాంచి సుభద్రయని గ్రహించి మోహపరవశుడై యుండుటగని శ్రీకృష్ణుడు "మునీంద్రా! నళినాక్షులయందు మనస్సునిల్పుట నీకు న్యాయమా?" యని మందహాసము చేసి "నీవు సుభద్రను మోహించియున్నట్లు నేను వెనుక నే యెఱుగుదును. భయపడకుము. నీకోరిక వసుదేవ దేవకులకుం జెప్పి సఫలంబు సేయుదునని" పార్థునకు సంతోష ముప్పతిల్లునట్లు పలికి తత్క్షణమె చారులను బిలిపించి ద్వారవతియం దర్జునుడున్నాడని ధర్మరాజునకు జెప్పిరండని యింద్రప్రస్థపురంబునకు బంపెను. పిమ్మట నచ్చోటికి బలదేవాదియాదవు లతిభక్తులై వచ్చి యతిరూపమునను న్న యర్జునునకు నమస్కరించి యాతనివలన సర్వతీర్థకీర్తనంబులు విని సంతోషించి వర్షాకాలము నాలుగుమాసములు మాగృహంబున నుండి మమ్ము గృతార్థులం జేయుడని వేడి శ్వేతవాహనుని దోడ్కొనివెళ్లి వానికి నన్నపానాదివిధులం బూజింప సుభద్రనుబంపి కన్యాంతఃపురమున నివాసమేర్పరచిరి. సుభద్రచేతనే పరిచర్య చేయించుకొనుచు నామెసమక్షమున నేయున్న యర్జునుని సంతోషమునకు మేర లేదు.

పిదప మురారి "యతిరూపంబున నున్న యాతడర్జునుండే" యని సత్యభామకును రుక్మిణికిని జెప్పెను. సుభద్ర సవ్యసాచికి ఒక దినమొకంటె మరియొక దినము మంచిమంచి పంచభక్ష్యపరమాన్నములు బెట్టుచున్నకొలదిని వాతనికి గామవికారము హెచ్చుచుండెను. ఇట్లుండ సుభద్ర యతిని బాగుగ బరీక్షించిచూచి యీతడర్జును డైయుండునేమోయని సంశయించి యిక వాగలేక యొక్కనాడు భోజనావసాన

కాలమందు సన్న్యాసీంద్రునితో నిట్లనియెను. "మునీంద్రా! మీరాయె ల్లంగని ధరణీశులును, మీరాడని తీర్థంబులును, మీచూడని పురంబులును నుండవు. అమరావతీపురముతో సమానమై యొప్పు ఇంద్రప్రస్థపురమున పాండురాకుమారుల్లను జూచితిరా? వారు సుఖంబుగనున్నారా? మాయత్తగారగు కుంతీదేవి క్షేమమా? అర్జునుండు తీర్థయాత్రకు వెడలినట్లు వింటిని. తిరిగి వచ్చెనేమో? మీరెరిగియున్న యెడల నాకుం జెప్పుడు" అని ప్రార్థించగా అర్జునుడు మందహాసయుతవదనుండై "యువతీ! నేనే యర్జునుండను. యతిరూపంబున నిట్లుంటిని. జలజభవుడు మనకిట్లు సంగమంబు జేసినాడు. వివాహము లెనిమిది రకములు. అందు గాంధర్వరాక్షసంబులు క్షత్రియుల కుత్తమంబులు గనుక నిది గాంధర్వవివాహమునకు మంచిసమయం బనిన సుభద్ర లజ్జావనతవదనయై "నాచుట్టము లిందు చాలమంది గలరు. వారే వివాహముచేయుదురు" అని తనయంతఃపురంబున కరిగెను. అర్జునుండును తనలతాగృహమున కరిగెను.

సుభద్రార్జునులయన్యోన్యానురాగంబులు గ్రహించిన పురుషోత్తము డర్జునునకు భోజనవిధులొనర్ప రుక్మిణినిబంపి యొకదినంబున దేవకీవసుదేవప్రద్యుమ్న సాంబసంకర్షణసారణసాత్యకులకు సుభద్రార్జునులనుగూర్చి బోధించిన దమపూర్వపువిచారంబున కనురూపంబగుటకు సంతసిల్లి బలదేవుడు లెఱుంగకుండ సుభద్రార్జునులకు వివాహం బొనర్ప నిశ్చయించి తమతలం పయ్యెరువురకుం జెప్పి యందరిందోడ్కొని యంతర్ద్వీపంబునకుంజని మరల సుభద్రార్జునులకు వివాహమొనర్చుటకై తిరిగి వచ్చిరి. ఇంతలో విజయుండును సుభద్రయు మన కెప్పుడు వివాహమగునో గదా! యెన్నండు సుఖంబుచేకూరునో గదా! యని యువ్విళులూరు చుండిరి. వాసుదేవుడు వసుదేవ, అక్రూర,

సారణ, సాంబ, సాత్యకి సహితుండై రాగానే అష్టదిక్పాలురును సప్త మహామునులును, వారి వారి భార్యలతో వచ్చి సత్యారుక్మిణులుకూడ నుండ, నప్సరగణంబులతో సుభద్రార్జునుల వివాహం బతిరమ్యంబుగ జరపిరి.

అంత యింద్రుడు తనకుమారుడగు నర్జునునికి వలసినన్ని యాయుధములను రత్నాభరణముల నిచ్చి యాశీర్వదించి తనపట్టణంబున కరిగెను. అట్లే తక్కినవారుకూడ వధూవరుల నాశీర్వదించి జనిరి. అంత నారాయణుండు తనకోరిక నెఱవేరినందుల కెంతయు సంతసించి సంప్రాప్త మనోరథుండగు నయ్యర్జునుని కౌగిలించుకొని యక్షయబాణ తూణీర బాణాసన నాథంబగునట్టియు వాయువేగముతో బోవుగుఱ్ఱములనుగట్టినట్టియుబంగారురథ మెక్కి సుభద్రను దోడ్కొనియింద్రప్రస్థ పురంబున కరుగుమనియర్జునునంపివేసి తానంతర్ద్వీపంబునకు బోయెను. హరి పంపించిన మార్గంబుననే యర్జునుడు సుభద్రను దోడ్కొని పోవ గోపురపరిశోధకులు జూచి "అర్జును డూరులకు దెలియకుండగ సుభద్రనెత్తికొని పోవుచున్నాడు. ఈతని బోనిచ్చినయెడల కృష్ణబల దేవులు మనల శిక్షింతురేమో" యంచు నడ్డమై యర్జునునితో బోరాడ నాతడు వారి నందఱిని దనశరములతో జంపివైచెను. మఱియు నాపురంబంత కొల్లగొని తనకు సుభద్ర రథము నడపుచుండగ శత్రుసైన్యంబుల గూల్చి జయంబును బొంది వెడలి పోయెను.

అంత సభాపాలుం డావృత్తాంతంబు నంత ద్వీపంబున నున్న బలదేవాదియాదవు లందఱికి జెప్పిన వారు పురంబునకు వచ్చి సభాస్థలి నలంకరించి తమలో దా మిట్లనుకొనిరి. "యాదవులను నిర్లక్ష్యపరచి సుభద్రను దోడ్కొనిపోయిన కిరీటి కెంత గర్వమని కొందఱనిరి. మఱికొందరు శూరులు మీయాజ్ఞయైనచో వాని నిప్పుడే పట్టి తెచ్చెద మనిరి. అట్టియాదవవీరులను శాంతింపజేసి వాసుదేవుం జూచి బల

దేవుండు "కృష్ణా! నీయెరుక లేకుండగ విజయుం డంతసాహసముతో బలిమిని సుభద్రను దోడ్కొని పోగలడా!" అనెను. అందులకు గృష్ణుడు రామునితో నిట్లనెను. భరతవంశంబులో శ్రీకృష్ణుండై, పాండవులలో సింహమై, సర్వధర్మములు దెలిసియున్న యాసవ్యసాచి తన మేనమఱదలి నెత్తికొని పోవుట కనర్హుడా? ఫల్గునుని వెనుక మీరు వెడలిన మీ కాతడు సాధ్యుడగునా? ఆతడు ద్రోణాచార్య శిష్యుండనియు, అఖిలాస్త్ర విదుడనియు మనము వినలేదా? పోవల దాగుడు." అన విని వారూరకుండిరి.

అర్జునుం డింద్రప్రస్థపురంబున కభిముఖుండై యానర్తక దేశంబులం గడచి పుణ్యతీర్థంబుల నాడుచు నానాజనపదంబుల విహరించుచు వచ్చి యింద్రప్రస్థ సమీపమున నొక్కయెడ విశ్రమించి మిగుల ప్రేమతో సుభద్ర కిట్టులనియె. "యువతీ! మన మిట్లువోయిన మొదల నిన్నుజూచి ద్రౌపది యప్రియంబులు పలుకునేమో? అపరమపతివ్రతపలుకులు నిజమగును. కాబట్టి నీవొంటరిగా గోపాలబాలికలతో ముందుబోయి అక్కమలి పాదములం బడు"మని పంచిన సుభద్రయు నాధుని సెలవు ప్రకారము పోయి మొదట కుంతీదేవికి మ్రొక్కి తరువాత ద్రౌపదీదేవికి మ్రొక్కెను. అంత ద్రుపదరాజపుత్రిక సుభద్రను "పంకజాక్షీ! నీభర్త వీరవిజయు డయ్యెనుగదా! నవు వీరమాతవగు"మని దీవించెను. ఇట్లు సవతిచే యాశీర్వాదంబంది సుభద్ర కుంతియొద్ద నుండగా నర్జునుడును బ్రాహ్మణాశీర్వాదంబులతోను సైన్యములతోను నింద్రప్రస్థపురంబు ప్రవేశించి ధౌమ్యునకు, ధర్మరాజునకు, భీమునకు, గుంతికి మ్రొక్కి నకులసహదేవులను గాగిలించుకొనెను.

సుభద్రార్జునులు తమ నగరంబునకు జని సుఖంబున నున్న వా[illegible]ని విని కృష్ణుడు మిగుల సంతుష్టుండై బలదేవుని, సాత్యకిని, ప్రద్యు

మ్ను వసుదేవులను తదితరులను దీసికొని ధన కనక వస్తువాహనంబులను బట్టించుకొని, తన చెల్లెలికరణమిచ్చుటకై యింద్రప్రస్థంబున కరుగుచుండెను. వారిరాక యెఱింగి యుధిష్ఠిరుడు గవలను కృష్ణున కెదురు పంపెను. కృష్ణుండు మహావైభవముతో పురంబు ప్రవేశింపగనే ధర్మనందనుడు వసుదేవాది యాదవవృద్ధులకందఱికిని మ్రొక్కి తక్కుంగలవారికి సత్కృతులం జేసెను. పిదప యేడుదినంబు లేకపూజనల్పి మహోన్నతుల పండువుగా నుత్సవంబులు గావించిరి. అంత వరదుడు కిరీటికిని సుభద్రకును వేలకొలది యాభరణంబులను నింకను విలువలేని యనేక ధనకనకవస్తువాహనముల నిచ్చెను.

అటుపిమ్మట బలదేవాది యాదవులెల్ల సుభద్రార్జునులం బూజించి పాండవులచేతం బ్రతిపూజితులై ద్వారవతికిం జనిరి; ఉపేంద్రుండును నింద్రనందనుంగూడి యిష్టవినోదముల నింద్రప్రస్థనగరంబున నుండెను.

మఱికొన్ని దినంబులకు సుభద్ర గర్భముదాల్చి యొకసుదినంబున నొక మగశిశువుం గనెను. అతని నామధేయ మభిమన్యుడు. అతడనన్యసామాన్య పరాక్రమ ప్రబలమాన్యుడును, పుణ్యచరిత్రుండును, రాజన్యభయంకరుండును, రణశౌర్యుడును, నయ్యెను. అభిమన్యుని జన్మదినమున సుతజననోత్సవమునకై యుధిష్ఠిరుండు బ్రాహ్మణోత్తములకును, వేదవేద్యులకును, నిరంతరవ్రతులకును భూదాన, గోదాన సువర్ణదాన, అన్నదానాదులను లెక్కింపని గావించెను. అభిమన్యుం డుదయించి జననీ జనకులకు, సర్వజనులకు నానందం బొందించుచు శుక్లపక్షచంద్రునివలె పెరిగి పెద్దవాడై యుక్తవయస్సు రాగానే బలరాముని కొమార్తెయగు శశిరేఖను వివాహమాడెను.

చదువరులారా! చూచితిరా సుభద్ర పతివ్రతా మహాత్మ్యము! మొదటినుండియు నామె అర్జుననే వివాహము జేసికొనవలెనని తలంచి

యిట్లు తనకోర్కె నెరవేర్చుకొని పతియిష్టప్రకారంబుగ తనపతి యగు ద్రౌపదికి మ్రొక్కుచు, కుంతిమాట జవదాటక నిరంతరము, సర్వకాల సర్వావస్థలయందును పతినే స్మరించుచు పతిపదారవింద సేవజేయుచు భర్తకయిష్టంబగుపనుల జేయుక కాలముగడపి చివరకు విష్ణుసాయుజ్యం బందెను.

---

15 దేవకీదేవి చరిత్రము.

———:o:———

చాలకాలముక్రిందట మధురాపురమను పట్టణమును ఉగ్రసేనుడను మహారాజు పరిపాలించుచుండెను. అతనికి దేవకయను భార్య గలదు. వారికి కంసుడు అనుపుత్రుడును దేవకియను పుత్రికయు గలరు. ఉగ్రసేనుడు బ్రిదికియుండగానే కంసుడు రాజ్యమేలవలెనను దుర్బుద్ధితో తండ్రిని చెఱసాలయందుంచెను. కంసుడు చాలక్రూరాత్ముడై రాజ్యమేలు చుండెను.

అంత గొన్నాళ్లకు తనసోదరియగు దేవకిని వసుదేవుడను నొక రాజకుమారునికిచ్చి వివాహం బొనర్చెను. అంత కంసుడు తనస హోదరియగు దేవకిని తనబావయగు వసుదేవుని రథముపై దీసికొని పోయి తానే స్వయముగా దేవకి యత్తవారింట విడువవలెనని తలంచి యుండెను. అంతకు ముందే తండ్రిని చెఱయందుంచి తానురాజ్యమేలు చున్నందున కంసుడు మిగుల దుష్టచిత్తుడనియు శాతుసకృత్యుడనియు పేరు వడసియుండెను.

ఇట్లుండ నొకదినంబున కంసుడు తనసహోదరియగు దేవకిని నామె భర్తయగు వసుదేవుని తనరథంబున నెక్కించుకొని సంతోష ముప్పతిల్ల తానే స్వయముగా రథమును నడపుచు నంతరిక్షమున

వాయువేగ మనోవేగంబున బోవుచుండెను. అట్టి సమయంబున నాకాశవాణి యిట్లు పలికెను.

"కంసుడా! నీవు నీ చెల్లెలగు దేవకిని బావయగు వసుదేవుని రథంబున నెక్కించుకొని మహాసంతోషంబున నొడలెరుంగకుండ బోవుచున్నావుగాని నీ చెల్లెలి గర్భంబుననుండి పుట్టుబిడ్డలలో నేడవవాడగు శ్రీకృష్ణునిచేత నీకు జావు నిక్కము గావున పొంగి గర్వపడకుము" ఈమాటలు విని కంసుడదరిపడి శరీరము వడ వడ వడంక దిగులు పొంది భయకంపితుడై యెట్టకేలకు ధైర్యమవలంబించి రథమునాపి తన ఖడ్గము నూడబెరికి దేవకిని జూచి యిట్లనియెను "ఓసీపాపీ! వింటివా యాకాశవాణి పలుకులు! నీవుగను బిడ్డలలో నేడవవాడు నా పాలిటి మృత్యువట. నిన్నిప్పుడ నాఖడ్గమున కెరగా జేసిన యెడల నాకట్టి భయముండనేరదు గావున నిన్నునటికి సుఖంచెద" నని యామె కొప్పు పట్టి యీడ్వబోయెను.

అంత దేవకి కంసుని పాదంబుల పయింబడి "అన్నా! నిష్కారణముగా నన్నేల జంపివైచెదవు! నేను నీకేమపకారము జేసి యుంటిని. మన మిద్దరము నేకోదరులముగదా! నన్నుజంప నీకు చేతులెట్లాడుచున్నవి. నాకుబుట్టెడి యెనిమిదవ బిడ్డగదా నీకు వైరి? ఆబిడ్డ జన్మించినతోడనే నీకిచ్చివేసెదను. ఆతని నీయిష్టము వచ్చినట్లు జేసికొనవచ్చును. అంతియ కాని నీసహోదరినైన నన్ను జంపిన నీకేమి లాభము?" అని పరిపరి విధముల ప్రార్థింప నాతడు పూర్తిగా దనయంగీకారము నూపనందున వసుదేవుడుగూడ నాతని పాదంబులబడి "బావా! పుట్టిన వెంటనే యాబిడ్డను నీయధీనము గావించెదముగదా, యిక నీకేమి యాపదవాటిల్లును; గావున నీ చెల్లెలియొక్కయు నాయొక్కయు మొత్తాలించి మమ్ములను రక్షించు"మని బతిమాలెను.

అంత కంసుని రాగుండెలపై నంటుకొని యున్న వెన్న యించుక గఱుగ నాతఁడా సతీపతులను జూచి యిట్లనెను " దేవకీ వసుదేవులారా ! మీ ప్రాణంబుల విడచితిని గాని మిమ్మిక్కడ నా పట్టణమునకు గొనిపోయి చెఱయందుంచెదను. మీరలందుండి కాలక్షేపము జేయుచు పుట్టినబిడ్డనెల్ల వెంటనే నాకిచ్చివేయవలయును. నేనట్టి బిడ్డను నఱికివేసిన గాని మనోధైర్యముండదు " అనవిని వారందుకు దుఃఖించి మొట్టకేల కియ్యకొనిరి. వెంటనే కంసుడయ్యిరువురను తన నగరునకు గొనిపోయి యచ్చోట కారాగృహమున వారినునిచి తగిన కట్టుదిట్టము జేసి దాసదాసీజనంబుల నొప్పగించి భటులను కావలి యుంచి తనయంతఃపురంబునకు బోయెను. కాని వాని కించుకైనను మనస్సు శాంతింపలేదు. దృష్టియంతయు నటువైపుననే యుండెను. నిద్రబోవుదమన్న నిద్రబట్టదు. నిద్రలో యులికిపడి లేచుచుండును. దీర్ఘముగ నాలోచించుచుండును. బందిఖానాకువచ్చి దేవకీ వసుదేవులనుజూచి పోవుచుండును.

ఇట్లుండ కొన్నాళ్లకు దేవకీదేవి బందిఖానాలోనే గర్భంబుదాల్చెను. అంత కంసుడు మఱికొందఱ దాసీయువతుల నప్పగించి తన సహోదరి ప్రసవమైనతోడనే తనకు వర్తమానము జేయవలసినదని చెఱసాలాధికారులకును దాసీయువతులకును గూడ గట్టడిచేసెను. నాటనుండియును భటులు చీమనేనియు లోనికిబోనీయక రాత్రింబవళ్లు భద్రముగా నాబందిఖానాను గనిపెట్టుకొని యుండిరి. అంత నొకసుముహూర్తంబున దేవకి ప్రసవమై యొకమగశిశువుం బడసెను. తత్క్షణమే దాసీయువతు లీవర్తమానమును గొనిపోయి కంసునకు విన్నవించగా నాతడాయుధపాణియై చెఱసాలలోనికి బరుగెత్తుకొని వచ్చి యాశిశువును తనకిమ్మని యడుగ వసుదేవుడు మిగుల దుఃఖించి శిశువు నాతని కిచ్చుటకు చేతులురాక యూరకుండెను, అంత కంసు డాతని యొద్ద

నున్న శిశువు నూడలాగికొని శయనాంతఃపురంబునకు గొనిపోయి పై కెగురవేసి క్రింద దనఖడ్గమును సూటిగాబట్టెను. ఆశిశువా ఖడ్గమునిూద బడి రెండుఖండములుగా తెగిపోయెను.

పురిటిలోనుండిన దేవకీదేవి దుఃఖమునకు మేరయే లేదు. పాపమూ సతీపతులిరువురు గొన్నాళ్ల వరకు నిద్రాహారములు మాని కృష్ణపక్షచంద్రునివలె నానాటికి కృశించి పోయిరి. పిదప వారు తమ దుఃఖమును దిగమ్రింగి తిరిగి యథాప్రకారము కాలమును గడపుచుండ గొన్నాళ్లకా దేవకి తిరిగి గర్భమును దాల్చి మఱియొక మగశిశువును బడసెను. కంసుడు తిరిగి యాశిశువునుగూడ సంహరించెను. ఇవ్విధంబున నా దేవకీదేవి యారుపర్యాయంబులు గర్భంబుదాల్చి యార్వురు శిశువులను గనెను. కంసుడా యార్వురు శిశువులను (మొదట జన్మించిన యిద్దఱుగూడ గలుపుకొని) కూడ నఱికివేసెను.

పిదప దేవకి యేడవసారి గర్భంబుదాల్చెను. కంసుడు మిగుల భయపడుచు జైలులోనికి క్రొత్తజనుల నెవ్వరిని బోనీయక లోనివారిని బయటికి రానీయక దేవకీ వసుదేవుల కన్న పానీయంబులందిచ్చు దాసీలను మాత్రమే లోనికిబోనుత్తరువిచ్చి తొల్లిటికంటె నెక్కువ గట్టడిసేసి బహుజాగరూకుడై యుండెను. తాను ప్రతిదినము చెఱసాలలోనికి వచ్చి పరీక్షించిగూడ బోవుచుండెను. దేవకీ వసుదేవుల కన్నపానీయంబులను గొనిపోవు దాసీజనంబులను చెఱసాలలోనికి బోవునప్పుడును చెఱసాలనుండి బయటికి పోవునప్పుడును గూడ వారిని బరీక్షింపజేయుచుండెను.

ఇట్లుండ నొకనాడు వసుదేవుని మిత్రులుగొందఱు చెఱసాలకు రొట్టెలంగొనిపోవు దాసీయువతులనుమంచిమాటలాడి యొకయుత్తరమును లిఖించి యొకరొట్టెయందా యుత్తరమునుంచి చెఱసాలకు బంపిరి. పరి

శోధకు లవి రొట్టెలుగదా యని వారిని విడిచిపెట్టిరి. వారును లోనికరిగి దేవకీ వసుదేవుల కారొట్టెలనిచ్చి తిరిగివచ్చిరి. వసుదేవు డా రొట్టెను గోయుచుండగా నొక యుత్తరమాతని కంటబడెను ఆతడాశ్చర్యమగ్నుడై దానిని విప్పిచదువ నందిట్లున్నది.

"మీకీసారి బిడ్డజన్మించినతోడనే యాబిడ్డ నొకగంపలో నిడుకొని నదినిదాటి రేపల్లెవెళ్లి యచ్చట యశోదయింటియందు రహస్యముగానుంచి యామెకుబుట్టిన బిడ్డ నప్పుడే గొనివచ్చి మీవద్దనుంచుకొనుడు. మీరట్లు గావించిన కంసు డా బిడ్డను నఱకును గాని మీబిడ్డను నఱుకజాలడు"

ఈ లేఖను జదివికొని యాసతీపతు లిరువురునుగూడ గొంచెము ధైర్యమవలంబించి యట్లే చేయ నెంచిరి. అంత గొన్ని దినములలో ఆదివారమురోజున నష్టమిదినమందున నొకశిశు వర్ధరాత్రమున నెదురుగాళ్లతో జన్మించెను. ఆనాటిరాత్రి విష్ణుమాయచే నందఱును గాఢనిద్రాపరవశులైరి. చెఱసాలంతటను నొకవిధమగు కాంతి హెచ్చెను. ఆశిశువే శ్రీకృష్ణుడు. వసుదేవు డా శిశువు నొకగంపలో బెట్టుకొని యాగంపను తనతలపై బెట్టుకొని చెఱసాలనుండి బయటికి బోవుచుండ చెఱసాల యొక్క తాళములన్నియు విడిపోయి ద్వారములు వాటియంతటనవి యే తెఱచుకొనబడియెను.

వసుదేవుడట్లా శిశువును దీసికొని యేటినిగూడ నయ్యర్ధరాత్రంబుననే యీది యవతలి యొడ్డునకుబోయి మార్గమధ్యంబున రేపల్లెకు నమీపమున యశోదకుబుట్టిన యాడుబిడ్డను దీసికొనివచ్చి మాటలాడుకొనుచుండిన మనుష్యుల సంభాషణవలన నాశిశువు యశోదకుమార్తెయని గ్రహించి తనవద్దనున్న శిశువును రహస్యముగా నచ్చోటబెట్టి యచ్చోటనుండిన యాడుశిశువును తానెత్తికొనివచ్చి తెల్లవారకమునుపే తిరిగి వసుదేవుడు చెఱసాలం బ్రవేశించెను. అంత చెఱసాలద్వా

రము లెప్పటివలె నాటియంతటనవియే మూయబడి తాళములు వేయ బడినవి.

మరునాడుదయముననే దాసదాసీజనంబులు బోయి దేవకి కాడుబిడ్డ జన్మించిన దని చెప్ప కంసుడు మిగుల విచారించి "ఆహా ! యేమిది, మగబిడ్డపుట్టునని నేననుకొంటిని. తానొకటి తలచిన దైవము తానొకటి తలచెనన్నట్లు ఆడుశిశువు జన్మించినది. అయిననేమి ? నే బోయి యయ్యాడుశిశువునే దెచ్చి నఱికివేసెదను" అని లోనికిబోయి తన సహోదరియగు దేవకినిగాంచి తనబిడ్డనిమ్మని యడుగ నామె దుఃఖాక్రాంతచిత్తయై అన్నయ్యా ! ఈయాడుబిడ్డ నీకేమపకారము జేయగలదు. దీనినైన బ్రదుకనిమ్మని కాళ్లమీదబడియు చేతులను బట్టికొనియు నెన్నివిధముల బ్రతిమాలికొన్నను వినక కంసుడామెను ద్రోసివైచి యాశిశువును దీసికొనిపోయి పూర్వపురీతిగా నామెను పైకెగురవేసి తనఖడ్గమును క్రింద పట్టగా నిదివరలోవలె నాశిశువు ఖడ్గముమీదబడి తెగిపోలేదు. గాని యేమిజరిగినదో వింటిరా ! ఆయాడు శిశు వాకసమున నెత్తుగా పీఠము వైచికొని కూర్చుండి యిట్లు పలికెను. "ఓరీకంసుడా ! నీవు పరమదుర్మార్గుడవు. నీదికఠినహృదయుడవు. నీవింత మంది శిశువులను జంపియు నేమి ప్రయోజనము. నాయన్నయును, నిన్ను జంపువాడును నగు శ్రీకృష్ణుడు రేపల్లెలో యశోదయింట పెరుగుచున్నాడు. భద్రముగానుండుము"

ఈపలుకులు విని కంసుడదరిపడిలేచి రేపల్లెలో బెరుగుచున్న శ్రీకృష్ణునెట్లయిన సంహరింపవలెనని యనేక ప్రయత్నములు జేసెను. ఒకనాడొక మాయరథమును గల్పించి యారథము నాకసమునుండి నడపుచు రేపల్లెకు జని హఠాత్తుగా నారథమును కృష్ణుడున్న యింటిమీద బడునట్లుచేయ యింటిసహితముగా నది కృష్ణునిమీద బడెను. శ్రీకృష్ణుడొక శిశువయ్యును గూడ దానినవలీల తనయొడను కాలితో

డన్ని వేసెను. కంసుడు మరియొక రక్కసినిబంపి కృష్ణునిజంపి రమ్మ
న నామెయు నొకసుందరరూపమును ధరించి స్తనముల విషము
పూసికొని మార్గస్థులవలె పోయి యశోదయింటి ముందర ర్చుండి
యాశిశువుం జూచి ముద్దులాడ నారంభించి పాలీయవచ్చు యని
యడిగి తనకుచముల నాకృష్ణునినోట నుంచెను; మొదటిగుక్క కావి
షమును రెండవగుక్క కారక్కసియొంటినిండనున్న రక్తము నాశిశువు
పీల్చివేయుగా నారక్కసి మరణించెను. ఇట్లే వాయుదేవుని బంపియు,
యింక ననేకులను బంపియు నెట్లయిన నాకృష్ణుని హతమార్పవలెనని
కంసుడు తలంచెనుగాని వాని ప్రయత్నములన్నియు వ్యర్థమై పోయెను.
పిదప శ్రీకృష్ణుడు పెరిగి పెద్దవాడై తనసోదరుడగు బలరామునిగూడ
దోడ్కొని పోయి కంసునివధించితల్లిదండ్రులను చెఱనుండివిడిపించెను

చూచితిరా చదువరులారా! దేవకీదేవి యెంతకష్టపడినదో వివాహ
మైనది మొదలు చాలకాలము పతితోనుగూడ చెఱసాలయందే కాలము
గడపినది. ఆమెపడిన కష్టము లోకులు పడలేరు; ఆమెకు గలదుఃఖము
మరియొకరి కుండదు; పుత్రశోకమునకంటె కష్టముగలదా ! అందున
నొక్కపుత్రుడా ? ఆర్వురుపుత్రులను తనయన్నయగు కంసుడు వధించు
చుండ కన్నులార జూచి మిగుల దుఃఖించెను. అట్టి కష్టముల యందు
న్నను చెఱసాలయందున్నను గూడ దేవకీదేవి పతివ్రతామాహాత్మ్య
మేమని చెప్పవచ్చును! సర్వకాల సర్వావస్థలయందును భర్తతోడనే
కాలముగడపుచు, భర్తనోదార్చుచు, పతిభక్తిగలిగి పతిని దైవముగ
దలంచికొని పూజించుచు, పతిమాట కెదురాడక, నాతనికి హిత
ములు జెప్పుచు, పతినామమే తిరుమంత్రముగను నారాయణమంత్ర
ముగను దలచి కాలముగడపెను.

16 చారుమతీదేవి చరిత్రము

పూర్వము కల్యాణపురము నేలు మహారాజునకు జయంతుడను కుమారుడుండెను. అతనికి పాంచాల పురాధీశ్వరుని పుత్రికారత్నంబగు ప్రభావతిని వివాహము చేసిరి. జయపాలుడను జయంతునిమిత్రుడు ఒకమంత్రికుమార్తె చారుమతి యనియెడు కన్యకను వివాహంబాడెను. జయంతుడును జయపాలుడును వివాహంబులు జేసికొన్నను దమ యత్తవారిండ్లకేగక ఒకరియందొకరు బద్ధసఖ్యము, ప్రాణస్నేహము గలిగి యింటికైన సరిగ బోక యుండందు విహరించుచుండిరి.

జయపాలుని మైత్రి వలన నత్తవారింటికేగక గృహంబునకైన సరిగ రాక తనయిచ్చవచ్చినట్లు దిరుగుచున్న పుత్రుని గాంచి యాతని జనకుడు "జయంతా! నీవు జయపాలుని స్నేహమును వీడి యింటనుండు" మన నాతడట్లే చేయుదుననెను గాని తనమిత్రుని బాయకుండెను. అందువలన మహీపతి కల్యాణపురమందున్న మోహినియను వేశ్యను బిలిచి "మోహినీ! నీవెట్లయినబోయి జయంతజయపాలులకు గల మిత్రిత్వమును బాపి శత్రుత్వమును" అనవిని యవ్వారకాంత "ప్రభూ! అట్లనే సేయ ప్రయత్నించెదనని వనమునందుచల్లగాలికి విహరించుచున్న జయంత జయపాలురవద్దకు నిండు భూషణాలంకృతయై తళుకుచు తారుచు బోయి దూరమున నిలిచి మంత్రికుమారుని, చేసైగ జేసి బిలిచెను. మంత్రికుమారుడు వేశ్యవద్దకు బోగానే యామె యాతని చెవిలో "వారమునకు దినములు యేడు" అని చెప్పి తన దారిని బోయెను.

అంతజయపాలుడు జయంతునివద్దకు బోగా నాతడా వేశ్య యేమి చెప్పినదని యడిగెను. జయపాలుడామెను దూషించుచు "మిత్రుడా!

యామె వారమునకు దినములు యేడు అని చెప్పెను" అనవిని రాకు మారు డత్యుగ్రుడై "ఓరీ! దుర్మార్గుడా! చిన్ననాటనుండి నీవు ప్రాణ మిత్రుడ వనుకొంటినిగాని యిట్టినివురుసడాగునివ్వవనియు, గోముఖ వ్యాఘ్రమనియు దలంచనైతిని; నాకు దెలియకుండగనివామెను బొంద గూడితివిగాబోలు; సరే; యట్లనే గాని"మ్మని మిత్రుడెన్ని ప్రమాణ ములు జేసి చెప్పినను వినక తనభార్యయైనప్రభావతీగృహంబున కేగద లంచి పాంచాలపురమునకు బోవుచుండెను.

అంత జయపాలుడు తనమిత్రుడు తన్ను విడనాడి యెచ్చటికో బోద లంచినాడని తాను గూడ వాని ననుసరించిపోవలెనని యొక సన్యాసి వేష మునుధరించుకొని పోవుచుండెను. జయంతుడు తిన్నగా ప్రభావతి సౌధ మునకు బోయెను. జయపాలుడు ప్రభావతిసౌధమునకుపోయెను. జయ పాలుడు ప్రభావతి సౌధముయొక్క యరుగు మీద బరుండి యుండెను, కాని యర్ధరాత్రియైనను నాతనికి నిద్దురపట్టలేదు. స్నేహితుడు తన్ను విడిచి పోయినాడు; తిరిగి తన్ను గలిసి కొనునా యని యాతడాలో చించుచుండ తలుపు తీయుశబ్ద మాతనికి వినబడెను. అతడుకదలనైనకద లక యరుగుమీద నొకమూలగూర్చుండియే యుండెను. అంత నొక యువతి సౌధమునుండి యావలికి వచ్చి రాజవీధింబడి పోవుచుండెను. ఆమె ప్రభావతి చెలికత్తెయో దాసియో యైయుండవలెనని తలంచి అయి నవిట్టినిశాసమయమున బయటికేగబోవుటకు కారణం బేదియైయుండున నిసంశయించి జయపాలు డామెకంట బడగనే చూపుమేర దూరములో నామెను వెంబడించి వచ్చుచుండెను.

ఆమె పురంబుదాటి పురబాహ్యముననున్న యొఱుకల గూడెము ప్రవేశించి యందుగల యొఱుకలవెంకడియింట బ్రవేశించెను. అంతనా వెంక డామె నింతయాలస్యముగా వచ్చినావేమని యడుగుచుం డెను.

ప్రభావతి—ఓయీ! మేదరనాయకా! ఈరోజున నాపతి వచ్చుటవలన యాలస్యమైనది. కనుక క్షమింపవలయును.

వెంకడు—ఏమీ! నీ మొగుడొచ్చాడా? జయంతుడేనా?

ప్రభా—అవును.

వెంక—నీ మొగుడే వొస్తే ఇంక నువ్వు నాదగ్గిరికి రావడ మెందుకు ఈయేలనుం చొవరిదారారిడే.

ప్రభా—యెఱుకునాయకా! చిరకాలమునుండి నిన్ను నమ్మియున్నందుల కిట్లు చేయుట నీకు ధర్మమా?

వెంక—అవునుగాని నీ మొగుడు నిన్ను తనయింటికి తీసికొని పోతూంటే నీకూ నాకూ యింకెలాగ?

ప్రభా—నాభర్త నన్నిప్పుడు రమ్మనిన యెడల నేను మరియొకప్పుడు వత్తునని యొప్పుజెప్పి పంపివేసెదను.

వెంక—సరే; యెప్పుడేనొకప్పుడయినా నీ వత్తోరింటికే పోతావుగదా!

ప్రభా—ఆలాగైన నీవద్దనున్న కత్తిని నా కిమ్ము. నిర్భీతిగా నిదురించుచున్న నాభర్తనునఱికి వచ్చెదను. అంతమనము స్వేచ్ఛగాయెన్నటికి నుండవచ్చును.

వెంక—(కత్తినిచ్చి) సరే; యిదిగో. నువ్వు పనియెల్లా చేస్తావో జాగ్రత్తసుమా! నీమాటెలాగున్నా ముందు నాపుట్టిమునుగుతుంది. నీ మొగుడ్ని జంపేస్తే మనయిష్టంవచ్చినట్లుండొచ్చును.

ఈసంభాషణనంతయు యెఱుకలవానిగుడిసె వెనుకనుగూర్చుండి వినిన జయపాలుడు "ఆహా! స్త్రీలెంతటికైన దగినవారుగదా! నేనీమె యెవ్వరో యని మొదట దలంచితినిగాని వారి సంభాషణనుబట్టి చూడ నీమె నాప్రాణమిత్రుడగు జయంతుని భార్యయగు ప్రభావతియని స్పష్టపడినది, ఇప్పుడీ

మెక త్తినిదీసికొని జయంతుని జంపుటకై ముందుగ పోవుచున్నది. నేని ప్పుడేమి జేసినను నాకే ముప్పువాటిల్లునుగావున నేనీమె వెంటనంటి పోయి నామిత్రుని జంపకుండ గాపాడివలయును" అని యామె వెంటనంటి పోయి జయంతుడునిద్రించుచున్నగదిని ప్రవేశించుసరికి ప్రభావతి జయంతుని జంపివైచెను. అంతజయపాలుడు ప్రభావతివద్దనున్న ఖడ్గమును లాగుకొనబోగా నామె "యెవ్వడో సన్యాసినాభర్తను జంపివైచినాడని కేకలిడ రాజభటులువచ్చి వానింబట్టుకొని చెఱసాలయందుంచిరి.

మఱునటిదినమున నాకేసువిచారణకు బెట్టెదనని చిత్రకేతుడు పలుక నాతనికొమరుండగు వీరసేనుడు "జనకా! జంపినదీసన్యాసియా? లేకయితరులెవ్వరైననా? యనినాకు సందేహము గల్గినది గావున దానిని గూర్చి నిజంబారయువరకుమూడు దినములు గడువిమ్ము" అనగా రాజందులకంగీకరించెను అంత చిత్రసేనుడు కారాగృహమున నున్న జయపాలుని వద్దకు బోయి "ఓయి సన్యాసీ! నీవేకారణంబున నీచెఱయు"దుంపబడితివని యడుగ నాతడు "స్వామీ మీరెవ్వరు" అన రాకుమారుడు నేను వీరసేనుడనువాడను. చిత్రకేతునికుమారుడను" అనిచెప్పెను. అంత జయపాలుడు నేను జయంతుని కంఠంబు నఱికినందున నిట్లుంపబడితినని చెప్పవీరసేనుడు దుందులకొప్పుకొనక నిజము జెప్పుమని పలికెను. అంత జయపాలుడు "స్వామీ! మీరు నేటిరాత్రినాతోరండు సంగతి యంతయుమీకేవిశదము కాగలదు" అనవిని రాకుమారుడును సన్యాసియుకలిసి ప్రభావతి సౌధముయొక్క యరుగుమీద నొక్కమూలగూర్చుండిరి.

అర్ధరాత్రి సమయమున ప్రభావతి లేచి వీధింబడి యొఱుకలవాని యింటికిబోయెను. జయపాలుడును వీరసేనుడును గలిసి యామెను వెంబడించిరి. వీరసేనుడామె నచ్చోటనే నఱికివేసెదనని పండ్లు పట పట గొఱుకుచుండెను గాని జయపాలుడు కథయంతయు సావధాన

ముగా నెలయింగువరకును, మాట్లాడక యుండుమని నొక్కి వక్కాణించెను. అంత మేదటి పొరకనితో ప్రభావతి కడచిన రాత్రి జరిగిన వృత్తాంతం బెల్లను పూసగ్రుచ్చినట్లు జెప్పుచుండగా వీరసేనుడును సన్యాసియు చాటున గూర్చుండి వినుచుండిరి.

తనయక్క యొక్కయు వెంకడు యొక్కయు సంభాషణవిని తత్క్షణమే భటులను బిలిచి వారిని తీసికొనిపోయి చెఱనుంచుడని యాజ్ఞాపించి వీరసేనుడు సన్యాసిని దనతో నుంచుకొనెను. విచారణదినమున, సన్యాసిని, మొఱకల వెంకని, ప్రభావతిని నిండుసభలో నిలబెట్టి జయంతుని వధియించిన దెవ్వరని చిత్రకేతు డొక్కొక్కరి నడిగెను. అందులకు వారెవ్వరును దామేపాప మెరుగమని జెప్పిరి. కాని వీరసేను డెఱుకలవానిని భయపెట్టగా నాతడు జరిగిన దంతయు పూసగ్రుచ్చినట్లు జెప్పగా విని రాజుమిగుల దుఃఖించి కుమారునిబిలిచి "నాయనా! నీవు వారిద్దరికి తగినశిక్ష యొనర్పుమని" తాను లేచిపోయెను.

చిత్రసేనుడు తన యక్కగారగు ప్రభావతి నురిదీయించి వెంకని జన్మఖైదువేయించి సన్యాసిరూపంబున నున్న జయపాలుని విడిపించి "జయపాలా! నీకువలయు బహుమతిని గైకొని యింటికేగు"మన జయపాలుడును "రాకొమరా! మదీయ ప్రాణ మిత్రుడైన జయంతుని యస్తికలనైన బహుమతిగా నీయుడని" వేడిన నరీ వాటినిదీసికొని వెళ్లుమని వీరసేను డస్తికల నిచ్చెను. జయపాలుడా యస్తికలను బుచ్చుకొని యొక తెల్లని వస్త్రమున మూటగట్టుకొని యామూట నొక పెట్టె యందుంచి దానిని భుజమున నిడికొని తనభార్య యెట్టిస్త్రీయో గని పెట్టవలయునని చారుమతివద్దకు బయనమై పోయెను.

చారుమతి మహాపతివ్రతాతిలకము. మూడుసంవత్సరములైవివాహమాడిన తనభర్త యెన్నటికి రాకుండుటగని యామె యొకరోజున నొకయోగిని బిలిచి తనభర్త యెప్పుడువచ్చునని యడిగెను.

యోగినియు "కొలదికాలములో నీభర్త వచ్చి నిన్ను గలిసికొనును. ధైర్యముగ వంతయుడిగి యుండుమని" చారుమతితో జెప్పెను. ఒక దినంబున చారుమతి తనచెలికత్తెయగు నర్మదతో పతివ్రతలుండు విధానమును గూర్చి యిట్లు చెప్పదొడంగెను.

ఓనర్మదా! పతిభక్తికిసాటియగు వస్తు వీధరణిపైలేదు. నిరంతరము పతిసేవసల్పు తరుణులకు దుస్తరమగు కార్య మొక్కటేనియు నుండదు. పతి క్రూరుడైనను, జారుడైనను, యవివేకియైనను సరే సతి దైవసమానునిగ దలంపవలయును. పతినిదైవంబువలె భజించెడి కాంతనే పతివ్రతారత్నంబని యందురు. పతిమనస్సు నెఱిగి యారీతినివర్తించుచు హరికథ లాలకించుచు, నతిథులను బూజించుచు గాలంబుగడపెడి యువతి పతివ్రతయనంబఱగు. మఱియు నట్టికాంత పరపురుషులను సోదరులుగను, పరధనంబు నిర్లక్ష్యముగను, జూచును. ప్రాణేశ్వరుని పదసేవాపరాయణురాలు ప్రాణహానికైనను, నోర్చుగాని మానహాని కోర్వదు. పతినిసేవింపని నాతికిని కోతికిని భేదములేదు. ఒకనిముషమైనను భర్తను విడనాడక యతనికష్టములను దానుగూడ పాల్గొనుచు కీర్తిసంపాదింపవలయును. పతిభక్తిగల స్త్రీ భర్తకంటె ముందుగా నిద్రలేచి యతనిపాదములకు నమస్కరించి యత్తమామల మాట జవదాటక గృహకృత్యంబులన్నియు దీర్చి స్నానంబాచరించి పరిశుభ్రమగు వలువను ధరించి వంటగావించి యతిథుల బూజించుచుండును. ఒకవేళ భర్త పరదేశవాసుడై యుండెనేని సతియెప్పుడును బువ్వులు ముడవక, తాంబూలచర్వణ మాచరింపక భర్తరాక కెదురు జూచుచు కాలక్షేపము జేయవలెను.

ఇదంతయు నర్మదకు బోధించి తనభర్తను జ్ఞప్తికి దెచ్చుకొని తాను నిరంతరము గొలుచుచున్న కాళీదేవి నుద్దేశించి "ఓతల్లీ! భగవతీ! నీవు నాయందు దయయుంచి నాభర్తను నాకు సందర్శనము

జేయక పోయిన యెడల నేను ప్రాణంబులు బాయుట నిజంబని ప్రతిజ్ఞ చేసెను. అంతకాళి ప్రత్యక్షమై "భక్తురాలా! చారుమతీ! నీపతిమూడు దినంబులలో వచ్చును. నీభక్తికిసంతసించి నీకొకవరంబొసగుచున్నాను. నీవు నీకుడిహస్తముతో మరణించిన వారిని ముట్టితివేని వారు తిరిగి బ్రతుకుదురు. ఇక విచారింపవలదు." అన విని యామె మిగుల సంతసించి భర్త రాక కెదురు జూచుచుండెను.

అంత నొకనాటి సాయంకాలమునకు జయపాలుడు తనభార్యయగు చారుమతియింటికి విచ్చేసెను. ఆతనిజూచి భార్య సంతోషమునకు మేర లేదు. మూడు సంవత్సరములనుంచి రానందుకు జయపాలుడు తనకొక జయంతుడను రాకొమరుని స్నేహమువలన యని కారణము జెప్పి భార్యను మన్నింప వేడెను. ఆమె "నాథా! మీపాదసేవకురాలినిల్లు గోరవచ్చునా? నేనందిన యారాటంబంతయు మీముఖసందర్శనంబున దగ్గిపోయెను. మీపాదసేవజేయు భాగ్యంబు నాకు లభించినది. దీనికేమిగాని భవన్మిత్రుండగు జయంతుడకారణముగ మరణించుటకు గతంబేమి?" అనియడుగ నాతడు "తరుణీ! లోకములో డబ్బుకాశించి పతులను జంపువారును జారులపొందుకై పతులను జంపువారును ననేకులు గలరు." అన విని చారుమతి "నాథా! ప్రపంచమున గల యువతులందఱు నిట్టివారనియేనా మీయభిప్రాయము?" అన విని జయపాలుడు "తరుణీ! సద్గుణంబులు గల నారీమణు లరుదని నా యభిప్రాయము. ఆమాటలన్నియు రేపటిదినంబున మాటలాడుదము. మార్గాయాసమున బడలికగా నున్నందున నేటిరాత్రికి నిద్రించెదను గాని నీవు మంచము అడుగున నున్న పాపెట్టెలో చేయిబెట్టకు సుమా! యని చెప్పి గాఢనిద్రజెందెను.

అంత చారుమతి భర్తపాదములను చాలసేపు యొత్తి యాతనికి బాగుగా నిద్రపట్టగానే భర్త తనకేదియో దెచ్చి పెట్టెయందుంచి

పరిహాసమునకై తన్ను ముట్టవలదని జెప్పినా డనుకొని పెట్టెనుదీసిచూడ వందస్త్రీకలమూట గాన్పించెను. అంతదానిని యథాప్రకారముగా బెట్టి పెట్టెమూతవేసి తానుగూడ బరుండి నిద్రించెను. అంత గొంతవడికి మహాపతివ్రతాతిలక మగు చారుమతి కుడిహస్తము తగిలినందున చనిపోయిన జయంతుడు మంచముక్రింద కూర్చుండెను. పిదప నాతడు మంచముక్రింద నుండి యీవలకువచ్చి నిద్రించుచున్న పతీపతులను గాంచి యీపరుండిన నాతడు జయపాలుడని గ్రహించి "ఓరీ! దుర్మార్గుడా! నీవు నన్ను విడనాడినావని దలంచితిని గాని నీవునన్నువిడిచి పెట్టక నీయర్ధరాత్రింబున నాసౌధమునకువచ్చి నాభార్య ప్రక్కను బరుండి యుంటివా" యని యచ్చటనున్న నొక ఖడ్గమునుదీసియాతని మెడను గోసివైచెను.

పిమ్మట గొంతవడికి చారుమతి లేచిచూడ యామెభర్తను యెవ్వరో జంపివైచి నిలబడియుండెను. అంత జయంతుడు తానున్నది తనభార్య సౌధము గాదనియు నామె తనభార్యగాదనియు గ్రహించి తనస్నేహితుని నిష్కారణముగా జంపివైచితినని విచారించు చుండెను. జయంతుని జూచి చారుమతి "ఓరీ! దురాత్మా! నీవెవ్వడవురా! అర్ధరాత్రింబున నాసౌధంబుజొచ్చి నిద్రించుచున్న నాభర్తకంఠంబు నఱికితివి" అనియడుగ జయంతుడు భయపడుచు కాంతాశిరోరత్నమా! నేనేమిచెప్పుటకును నోరురాకున్నది నీనాథునకు నేను ప్రియమిత్రుడను." అని తనవృత్తాంతంబంతయు నామెకు వినిపించి తన్ను నఱికి పుణ్యము గట్టుకొమ్మని యామెను ప్రార్థించెను అంకులకు చారుమతి రాకుమారా! నామనోహరుండు నీవు మరణించితివని చెప్పినాడు. గతించిన వాడవు తిరిగి యెట్లువచ్చితివి?అని యడుగ తరుణీ! నేను మాయత్త వారింట బరుండి యిచ్చటలేచితిని. అని చెప్పగా నామె రాకుమారా! నీవు భీతిల్లకుము. నాభర్తను నేను బ్రదికించెదను. అని తనభర్తను కుడి

చేతితో దడవి పునర్జీవితుని జేసెను. అంత జయపాలుడు మేల్కొని జయంతుని జూచి మిత్రుడా! నీవు భూతమై తిరిగి బ్రదికినావుగాబోలన వారు ముప్వురునుగలిసి గావత్తు సంగతులను విశదముగా జెప్పుకొని సంతసించి సుఖంబుండిరి. చూచితిరా చదువరులారా! చారుమతి మహాపతివ్రితయగుటం జేసి జయంతుడు జయపాలుడునుగూడ పునర్జీవితులైరి.

సతీసోనారాణిచరిత్రము

సోనారాణి చంపరాజు భార్య. ఈమె మహాపతివ్రతాశిరోమణి గావున రాష్ట్రమందలి జనులెల్లరు నీమెను మిగుల గొనియాడుచుండిరి. ఈమె మిగుల పతిభక్తిగలిగి ప్రవర్తించుచుండుటచే పతిమాట జవదాటక పతినే దైవముగా దలంచుచు పతిపాదములు కడిగి ఆనీరే దాహాము పుచ్చుకొనుచుండెను.

ఈదినములలోనే అక్బరు రాజ్యపరిపాలనము చేయుచుండెను. ఏదోయొక యుద్ధములో అక్బరున్ను చంపరాజున్ను సంధి యేర్పాటు గావించుకొనవలసివచ్చెను. కావున వీరబలుడను అక్బరుమంత్రి చంపరాజువద్దకు బోయి సంధివిషయమై మాట్లాడెను. తరువాత వీరబలుడు అక్బరుదర్బారునకు బోయి తాను చంపరాజుతో సంధిగావించినట్లును సంధి యేర్పాటుప్రకారం చంపప్రభువు వచ్చి యారుమాసములు అక్బరు దేశమునకు రాజధానియు, ముఖ్యపట్టణము నగుఢిల్లీపురము నందుండుటకొప్పుకొని,తగిన ప్రయత్నములు చేసినట్లున్ను వచించెను.

అందులకు చక్రవర్తియగు అక్బరు తనమంత్రి గావించిన యేర్పాటునకు మిగులసంతసించి చంపరాజును తనతోగూడ ఢిల్లీకి

తీసికొని రమ్మని యొకభటుని బంపెను. అటుపిమ్మట నేదోయొక దేశము నుండి యొకానొక పేదబ్రాహ్మణుడు అక్బరు దర్శనార్థమై వచ్చి తొలుదొల్త వీరబలుని జూచి తనకెట్లయిన చక్రవర్తి దర్శన మిప్పించుమని ప్రార్థించెను. వీరబలు డాభూసురోత్తముని మొగ్గాలించి తనచేతి వ్రేలి నున్న యొక యుంగరమును దీసి యాపుణ్యమూర్తి దైవమునకిచ్చి యిట్లు చెప్పెను, "బ్రాహ్మణోత్తమా! నీవీయుంగరమును భటులకు జూపించిన వారు నిన్ను లోనికి విడుతురు. అంత నీవు పోయి చక్రవర్తి దర్శనము పొంది తిరిగిరమ్ము" అన విని యాతడట్లే గావించెను.

ఈసమాచార మిట్లుండచక్రవర్తిచే పంపబడినభటుడు తిన్నగా చంపరాజువద్దకు బోయి తానువచ్చిన కార్యము విన్నవించెను. అంత చంపరాజు తనభార్యయగు సోనారాణిని బిలిచి "సతీ! నేను ఢిల్లీనగరమునకు బోయి సంధి వ్రతుప్రకార మూరుమాసము లచ్చోట అక్బరు చక్రవర్తిగారివద్ద నుండి వచ్చెదను. నిన్నువీడి పోవుట కెంతయు విచారముగానున్నను తప్పక పోవలసి వచ్చిన విధివచ్చినది. ఎవెంతమాత్రమును నేనులేనని విచారము పెట్టుకోక ధైర్య మవలంబించి దైవమును నమ్మి పతిభక్తిగలిగి కాలక్షేపము జేయుచుండుము. కష్టసమయముల యందు ధైర్యముతోనున్న స్త్రీయే మహాపతివ్రతగా నుండుటొక గొప్పకాదు ప్రాణేశ్వరీ! సర్వమెఱింగిన దానవగుటచే నికజెప్పుట కేమున్నది. అయినను యీఖడ్గమును, చేతిరుమాలును నీకిచ్చివెళ్లెదను. వానిని నీయొద్దనే యుంచుకొని నన్నుదలంచుకొని కాలము గడుపుచుండుము. ఇక నే బోయివచ్చెద" నని చెప్పి యామెను విడిచిపెట్టివెళ్లెను.

అప్పటినుండియు సోనారాణి మిగులపతిభక్తిగలిగి పతినేదైవముగ దలంచుచు, పతినామమే నారాయణమంత్రముగ దలంచుచు, అనుదినమున్ను సర్వకాల సర్వావస్థలయందున్ను పతియిచ్చిపోయిన ఖడ్గమునకు చేతిరుమాలునకు పూజలుగావించుచు వానిని మిగుల జాగ

రూకలతో గాపాడుచు నిత్యమును వాటిని జూచుకొని భర్తనుజూచి నట్లుగానే సంతసించుచు కాలక్షేపము జేయుచుండెను.

ఇదియిట్లుండ నొకనాడు చంద్రరాజుమొదలగు వారందరు ద్బరుకొలువునందు గూర్చుండియుండగా నిదివరలో జెప్పిన ముసలివిప్రుడు అగ్బరు దర్శనార్థమై వచ్చి యుచితాసనముపై గూర్చుండి మహాచక్రవర్తీ. నేను బీదబ్రాహ్మణుడను, యాత్రకుబోవుచున్నాను గాని నావద్ద ధనము లేదు. గావున తమరనుగ్రహించి ధనసహాయము జేసిన నాకోరిక నెఱవేరగలదు. నాకుభార్యగలదు గాని నేనొంటరిగా యాత్రకేల పోవుచున్నానని మీరడిగెదరేమో? అందుకుగల కారణము మనవి చేసెదవినుడు. పతిభక్తిగల సతియొక్క పతి యాత్రకు వెళ్లినను మరే యితరపుణ్యకార్యములు జేసిన నాపుణ్యమామెకు గూడ దక్కును."

ఈమాటలు అక్బరుచక్రవర్తి విని మిగుల సంతోషహృదయుండై "విప్రోత్తమా! మీరు స్వయముగ మక్కాకు వెళ్ళకుండగనే పుణ్యము లభించునుపాయముగూడ నేదియైన నున్నచో నుడువుడు." అన విని బ్రాహ్మణుడు "మహాచక్రవర్తీ! దానికిగూడ సూత్రము లేకపోలేదు; చెప్పెద వినుండు. దేశమందలి పతివ్రతలలో గొప్ప యామెచేత దీవింపబడిన తమ కంతకంటె నెక్కువఫలమే దక్కగలదు." అనవిని చక్రవర్తి మిగులసంతోషించి తనదర్బారునం దున్న సభ్యులెల్లరిని గాంచి "సభ్యులారా! ఇప్పుడే పేదవిప్రుడు నుడివినపలుకులు మీరు వినియున్నారుగదా! అట్టిమహాపతివ్రతాశిరోమణి యగుస్త్రీని మీలో నెవ్వరైన నెఱుగుదురేమో యానతిండు!" అన విని సభ్యులెల్ల రొకరిమొగములొకరు జూచుకొనుచు నేలవ్రాయుచు, కొందరు నేలవైపును మఱికొందఱు కప్పువంకను జూచుచుండిరి.

అంత సభలో నొకచోటను గూర్చుండియున్న వర్ బెక్ ఖాన్ అనుమహమ్మదీయుడు "పాదుషాజీ! స్త్రీజన్మ యెత్తుటయే మిగుల

పాపము. అందువలన మిగులపతివ్రతలై యుండుట మిగులకష్టము గావున దేశములో పతివ్రతలే లేరని నాభావము!" అని చెప్పెను. ఈ మాటలు సభయం దొకమూల గూర్చుండియున్న చంపరాజుచెవిని జొరగానే యాతడు లేచి యక్బరువైపుజూచి "అయ్యా! ఇప్పుడే షర్ బెక్ ఖాన్ జెప్పినమాటలన్నియు నసత్యములే. పొత్తిగా పతివ్రతలు లేరనుటకు వీలులేదు. రాజపుత్రస్త్రీలలో ననేకమంది పతివ్రతా స్త్రీలు గలరు. నాభార్యగూడ మహాపతివ్రతయే యని నొక్కి వక్కాణింతును." అని చెప్పెను.

ఈమాటలు షర్ బెక్ ఖాన్ అనుతురక విని "పాదుషాజీ! చంపరాజుభార్య సోనారాణి మిగులచపలస్వభావము గలది. ఆమె యెంత మాత్రమును మహాపతివ్రతగాదు. ఆమెచపలత్వమును ఋజువుచేయుమన్న యెడల ఆరుమాసములు గడు విచ్చినయెడల ఋజువుచేయుటకు సిద్ధముగా నున్నాను. సోనారాణి మిగులచపలత్వము గలస్త్రీ యని నేను ఋజువు చేయనియెడల తమరు నాతల దీయించి వేయవచ్చును. ఋజువుచేసిన చంపరా జేశిక్షకర్హుడో కనుగొనుం డన చంపరాజిట్లు చెప్పెను. "అయ్యా! షర్ బెఖాన్ నాభార్య చపలత్వము గలస్త్రీ యని ఋజువుచేసినచో నేను నాతల నరికించుకొనుటకు సిద్ధముగా నున్నాను."

వారిరువు రీరీతిని పంతములు బలికికొన్నతరువాత చక్రవర్తి షర్ బెక్ ఖాన్ అనువానిని సోనారాణి చపలస్వభావము గలస్త్రీయని ఋజువుచేయు మనెను. పిమ్మట షర్ బెక్ ఖాన్ అనుతురక తనదాసీ యువతియగు చబిలిని పిలిచి యిట్లు చెప్పెను. "చబిలిసీ! నేనును చంపరాజున్ను అక్బరుయెదుట పంతములు బలికికొంటిమి. అందు నేను చంపరాజుభార్యను చపలత్వము గలస్త్రీయని రుజువుచేయుట కొడంబడితిని. అట్లు రుజువుచేయనిచో నాతల నరికివైతురు; గావున నా కిట్టి సమయమున నీవుదక్క యితరులెవ్వరు సహాయులు లేరు. నీ వన్నివిషయములలోను మిగులనేర్పరివి. ఇదిగో యీధనమును గైకొని మారు

వేషముతో నామెవద్దకు బోయి యామెచపలత్వమును రుజువుచేయుము. అని యెన్నోవిధముల జెప్పెను.

చబిలినియు యాతనిప్రార్థన మంగీకరించి యాత డిచ్చినధనమును స్వీకరించుకొని యొకరాజపుత్రస్త్రీవేషమున బ్రవేశించి యిట్లు చెప్పెను. "అమ్మా! నేను నీపెనిమిటికి మేనత్తను; మీయింట గొన్ని దినంబులుండి వెళ్ళవలయునని వచ్చితిని. నీపతి యొచ్చట కరిగెను?" అని యడుగ ఆమెయు తనభర్త డిల్లీపురములో నున్నట్లు తెలియజేసి తనభర్తకు మేనత్తయున్నట్లు తా నిదివరలో యెఱుగకపోయినను నామె మేనత్తయేగాబోలు నని నమ్మి "అమ్మా! తమరు మాయింట తమయిష్టమువచ్చినన్నిదినము లుండవచ్చు ననెను. అప్పటినుండియు చబిలిని సోనారాణిచే నెక్కుడుగ గౌరవింపబడుచు యామెపతిభక్తి కచ్చెరువందుచు కాలక్షేపము జేయుచు సమయమునకై యెదురు చూచుచుండెను.

పిమ్మట నొకదినంబున సోనారాణి తన చెలికత్తెలతో జలక్రీడ లాడుచుండ చబిలినిగూడ నచ్చోటికి బోయి సోనారాణియొక్క కుడితొడపై పుట్టుమచ్చ యున్నట్లు గుర్తించెను. సోనారాణికిని చబిలినికిని క్రమక్రమముగా స్నేహ మెక్కువగుచుండెను. ఇట్లుండ సోనారాణి తనభర్త తనకు ఆనవాలుగా నిచ్చినకత్తిని రుమాలును పూజించుచుండగా చూచి చబిలినియవి తనకిమ్మని ప్రార్థించెను. అవి యివ్వరాదని సోనారాణి యెన్నిరీతుల జెప్పినను యామె వినదయ్యెను. చబిలిని యొక్క నిష్ఠురపుమాటలు పడజాలక ప్రాణము విసిగి చివరకు సోనారాణి ఖడ్గమును చేతిరుమాలు నామెకిచ్చివేసెను. చబిలిని వానిని గొని పోయి డిల్లీపురమం దున్నషర్ బెక్కు కివ్వగా నాత డామె తెలివికి మిగుల సంతసించి వెంటనే యామెకు గొప్పబహుమానము గావించి

అక్బరుదర్బారుకు పోయి ఖడ్గమును శేబురుమాలును దర్బారులో నందఱకు జూపించి పుట్టుమచ్చనుగుఱించికూడ వెల్లడించెను.

పిదప అందఱును ఆశ్చర్యమగ్నులై సోనారాణి చపలత్వము గలస్త్రీయే గాబోలని నమ్మిరి. అంత షర్‌బెక్ చంపరాజుయొక్కతల నఱుకుట కనుజ్ఞయిమ్మని అక్బరును కోరెను. అక్బరుపాదుషా అందుల కొప్పుకొనెను; గాని తనమరణదినమునకు ముందుగా తనభార్య నొక్కసారి చూచివచ్చుట కనుజ్ఞ నిమ్మని చంపరాజు కోరగా అక్బరు యెవ్వరైన హామీయున్నచో విడిచెద ననెను. ఆసంగతి విని పహార్‌సింగ్ అనురాజపుత్రుడు హామీగా నుండుట కొప్పుకొని యిరువదిదినములు గడువిప్పించి చంపరాజును విడుదలచేయించెను. పిదప పహార్‌సింగ్ తనకుమారుడగు విజయసింగును చంపరాజుతో గూడ పంపించి ఢిల్లీదర్బారులో జరిగినయావత్తుసంగతులు చంపరాజుయొక్కమంత్రితో చెప్పుమని యాజ్ఞాపించెను. చంపరాజు తనభార్యవద్దకువెళ్ళి జరిగినవృత్తాంత మేమియు నామె నడిగి తెలిసికొనకుండగనే యామెను పరిపరివిధముల నిందించి లేచిపోయెను.

పహార్‌సింగ్‌కుమారుడగువిజయసింగుజరిగినవృత్తాంత మంతయు చంపరాజుమంత్రికి దెలియజేసెను. మంత్రి సావధానముగా విని సోనారాణికి జరిగినవృత్తాంతమును గురించి వినిపించెను. సోనారాణి తాను భంగపడిపోయినందుల కెంతయు జింతిల్లి ధైర్యమవలంబించి తనచెలికత్తెల నిరువురను దీసికొని యొంటెనెక్కి ఢిల్లీనగరమునకు వెడలెను. ఇంతలో యిరువదిదినములగడువును అంతమయ్యెను. చంపరా జింకను వెళ్ళలేదు. అందుచే అక్బరు పహార్‌సింగుతల నఱికింపు డని యుత్తరువిచ్చెను. భటులు పహార్‌సింగుతల నఱుకుటకు యత్నము చేయుచుండగా సోనారాణి యొకవేశ్యకాంతవేషముతో అక్బరుమంత్రి యగువీరబలునివద్ద యనుమతిగైకొని చెలికత్తెలతో దర్బారునందు ప్రవేశించి

నృత్యము జేయుచుండెను. వీరబలునితో అంతకుముందే చంపరాజును రక్షించుట కామెకు కొన్నిసంగతులు తెలియునని చెప్పెను.

పహార్ సింగుతల నఱుకుటకు సిద్ధముగా నున్న సమయమున చంపరాజు వచ్చుటచే పహార్ సింగు విడుదలచేయబడెను. ఇంతలో వీరబలుడను అక్బరుమంత్రి పాదుషాతో మాటలాడి చంపరాజుయురి మరునటిదినమువరకు కాపుచేయించెను. సానివేషముతో నున్న సోనారాణి అక్బరుపాదుషాదర్బారులో నతివినోదముగ నాట్యముచేయ అక్బ రామెను కావలసినదానిని కోరుకొమ్మని చెప్పెను. అందుకు సోనారాణి తనకు న్యాయము దయచేయవలెనని కోరెను. అక్బ రామెను "నీకేమి యన్యాయము జరిగినదో చెప్పు" మన నామె యిట్లు చెప్పెను. పాదుషాజీ! దర్బారులోని షర్ బెక్ బూందీనగరము వచ్చి నాయింట గొంత కాలముండి తానున్న కాలమునకు లక్షరూప్యములిత్తునని నలువదివేలరూప్యములుమాత్రమే యిచ్చి పారిపోయివచ్చినాడు. దయచేసి తాను మిగతసొమ్మిప్పించెదరని నాప్రార్థన." ఈ మాటలు విని షర్ బెక్ ఆమెనెప్పుడు జూచియైన నుండలేదని తన శిరస్సుపై ఖురాను అను మహమ్మదీయులమతగ్రంథము నుంచుకొని దైవముయెదుట ప్రమాణముచేసెను.

అంత సోనారాణి తననిజవేషమును వేసికొని "పాదుషాజీ! నేను చంపరాజుభార్య యగుసోనారాణిని; నాభర్తమేనత్తయని యెవ్వరో యొకస్త్రీ యాతనిప్రోత్సాహమువల్ల వచ్చి నావద్దనున్న ఖడ్గమును చేతిరుమాలును బ్రతిమాలి తీసికొనివచ్చి షర్ బెక్ ఖాన్ కిచ్చినది. గాని యాతనిమొగము నేనెఱుగను; నామొగ మీతఁ డెఱుగఁడు!" అని చెప్ప అందరును ఆశ్చర్యమగ్నులైరి. షర్ బెక్ కూడా నేరము తనదే యని యొప్పుకొనెను. అక్బ రామెపాతివ్రత్యమునకు మిగులసంతసించి యేబదియూళ్ళామెకిచ్చి యామెచే దీవనలు పొందెను. అంత అక్బరు

“చంద్రరాజా! వర్‌బెక్కును నీయిష్టమువచ్చినట్లు గావించవచ్చుననగా చంద్రరాజు మిగులకనికరించి క్షమించి పంపివేసెను. చూచితిరా! చదువరులారా! అక్బరువంటిమహాచక్రవర్తులుగూడ పతివ్రతలచే దీవెన లొందవలసినవారైరి. కావున స్త్రీలు తమభర్తనే దైవముగనమ్మి పదారవిందపూజ జేసిన తప్పక మోక్షమును బడయుగలరు.

సక్కుబాయిచరిత్రము

సక్కుబాయి దైవభక్తిగలిగినయొక రాజపుత్రికన్యక. చిన్ననాటనుండియుగూడ నీమెకు దైవభక్తి మెండు; అందుచేత నీమె దైవభక్తికిసంబంధించినయనేకపుస్తకములను బారాయణముజేసి దైవమననెట్టివాడో యెచ్చోటనున్నాడో యెట్టిమనస్సుకలవాడో నరులాయన సముఖమున కెట్లు జేరెదరో మొదలగుసంగతు లన్నియు గ్రహించియుండెను. దైవభక్తితో డామె మిగులసౌందర్యవతియై రూపమున రతీదేవిని ధిక్కరించుచుండెను. అంత గొంతకాలమున కామెకు యుక్తవయసు రాగా తల్లిదండ్రు లామె నొకరాజపుత్రున కిచ్చి వివాహము గావించిరి. వివాహమైనకొన్ని దినముల కామె యత్తవారింటికి వెళ్ళి పతిని దైవసమానునిగ దలంచుచు నిత్యము పూజించుచు దైవభక్తి కూడ మరచిపోకుండుటకై యొక కృష్ణవిగ్రహమును జేయించుకొని నిత్య మావిగ్రహమును తనయొద్ద నేయుంచుకొని భర్తనుపూజించినట్లె యావిగ్రహమునుగూడ బూజించుచువచ్చెను.

సక్కుబాయికి అత్తమామ లున్నారు. ఆమెయత్తగారు వంట చేయుమని కోడలి కాజ్ఞాపించి తాను మరొకపనిమీదనుండెను; అంత కోడలు వంటచేయుచు కృష్ణవిగ్రహమునుజూచి మురియుచు ముద్దు

బెట్టుకొనుచు పొయివద్దనే కాలక్షేపము జేయుచుండెను గాని దైవభక్తిలో మునిగియున్నందున వంట యేమైనదో చూడకుండెను. అందువలన వంటకములన్నియు మాడిపోయెను.

ఇంతలో అత్తగారు వచ్చి కోడలిని కృష్ణవిగ్రహమును గాంచి "ఓసీ! వంటకములన్నియు నిట్లు మాడబెట్టుచు కృష్ణవిగ్రహమును ముద్దులాడుచు గూర్చుంటివా? దుర్మార్గురాలా! నిన్నేమిచేసెదనో చూడుమని సక్కుబాయివద్దనున్న కృష్ణవిగ్రహమును లాగుకొని పొయిలో బడవేసి యవ్వలికి బోయెను. పిమ్మట సక్కుబాయి పొయ్యిలో కాలుచున్న కృష్ణవిగ్రహము నీవలికి దీసి చల్లార్చి తిరిగి దానిని తనయొద్దనే దాచుకొనెను. అత్తగారీసంగతి సక్కుబాయి పతితో జెప్పగా నాతడామెను మెల్లగా మందలించెను. అందువలన నాతనిమీదగూడ మిగుల కోపపడి సక్కుబాయివద్దనుండి యావిగ్రహము నూడలాగికొని యామెయత్తగారు దానిని నూతిలో బడవేసెను.

పిమ్మట సక్కుబాయి మిగులవిచారములోనుండ అత్తగారామెను గొట్టి పిండి విసరుమని యొక తిరుగలివద్ద గూర్చుండబెట్టెను. ఆమె వలసినంతపిండి విసరలేకపోయినందున తిరిగి అత్తగారామెను గొట్టి యొకబిందెనిచ్చి యేటికిబోయి నీరమును గొనిరమ్మని పంపెను. సక్కుదైవమును భర్తనుగూడ దలచుకొనుచు నదికి బోయి నీరమును దెచ్చుచుండగా నొకచోట చాలమంది దైవభక్తులు స్త్రీలు పురుషులుగూడ గుడిలోనికి వెళ్లుచు, వచ్చుచు భజనచేయుచుండిరి. అంత సక్కుబాయి తానుగూడ దేవాలయములోనికి బోయి స్వామిదర్శనార్థమై పోవ దలచి తనభుజముపైనున్న నీళ్ళబిందె నొకగోడమీద బెట్టి గుడిలోనికి బోయెను. సక్కుబాయి లోనికి బోయినవెంటనే బిందెమాట మఱచి పోయెను.

ఈబిందె నాగోడమీద నుంచుచుండగా నొకవిధవరాలు జూచి సక్కు దేవాలయములోనికి వెళ్లి వెళ్ళుచుండగానే తానాబిందెను తిరస్కరించుకొని పారిపోయెను అంత సక్కు అత్తగారింటివద్దకు తనకోడలెంతకును రాకుండుటగని సక్కుతో వెళ్ళిన స్త్రీలను కనుగొనవారు దామెరిగిన సంగతియంతయు నుడివిరి. వెంటనే సక్కు అత్తగారు తనకుమారునితోగలిసి కోడలిని వెదకికొనుచువచ్చిగుడిలో బట్టుకొని యీవలికి లాగికొనివచ్చి బిందె యెక్కడనున్నదని యడుగ సక్కుబాయి తానుబిందెనుంచినచోటికి దీసికొనివచ్చి చూడగా నచ్చోట బిందె లేకపోయెను. అందువలన అత్తగారు కోడలిని గొంటుకొనుచు తన్నుచు దీసికొనిపోవుచుండ మార్గములో నొకచోట దొంగతనముగా బింధె నెత్తుకొనిపోయిన స్త్రీవితంతువు వారికంటబడి వారికందరికి నమస్కరించి తననేరము నొప్పుకొని యాబిందె తనకంటుకొనిపోయి రాకున్నది. క్షమించి రక్షించండి యని వారిని వేడికొనగా సక్కు మిగులకరుణించి భగవంతుని ప్రార్థించి యాబిందె యామెవద్దనుండి తీసికొని అందరితోనుగలిసి యింటికిబోయెను.

అటుపిమ్మట గొన్నిదినంబులకు పాండురంగపురమునందు పాండురంగయు తీర్థమువచ్చెను. ఆతీర్థమునకు భగవద్భక్తులనేకులు స్త్రీపురుషాదులు గలిసి భజనజేసికొనుచు బోవుచుండిరి. అదిచూచి సక్కుబాయి తానుగూడ వారింగలసి పాండురంగని తీర్థమునకు బోవుచుండెను. ఈసంగతి సక్కుబాయి భర్తకుగాని, అత్తగారికిగాని, మామగారికిగాని దెలియనందున వారామెను వెదకికొనుచుండిరి. అప్పుడే యొకానొక పురుషుడు వచ్చి సక్కుబాయి యెవరినో దీసికొని పోవుచున్నట్లామె యత్తగారితో జెప్ప సక్కుబాయి యత్తగారీసంగతి తనకుమారునకు జెప్పి మిగులకోపగించుకొనెను. అంతవారందరును గలిసి పాండురంగని తీర్థమునకుబోయెడి భజనసమాజమునుగలిసి

కొని సమాజమువారందరిని బట్టుకొని తిట్టి కొట్టి సక్కుబాయినిగూడ దిట్టి కొట్టి తన్నుకొనుచు నీడ్చుకొని తమగృహంబునకుఁ దెచ్చిరి. సక్కుబాయిని రెక్కలు (చేతులు) విఱిచి యొకలావుపాటి పగ్గముతో నొకస్తంభమునకు గట్టివైచిరి.

ఈసంగతి సర్వవ్యాపకుండును, సర్వశక్తిమంతుడునగు యాభగవంతుఁడు శ్రీమహావిష్ణువువీక్షించి తాను సక్కుబాయి భర్తరూపమును దాల్చి సక్కుబాయి కడకేగి సక్కుబాయిని గారవించి యామె త్రాళ్లను విప్పివైచి పాండురంగపురమునకు బోయి స్వామిదర్శనము చేసికొని తిరిగివచ్చుటకు తానుసెలవిచ్చినట్లు చెప్పి యామెను బంపివైచి మహావిష్ణువు తిరిగి సక్కుబాయి రూపమును దాల్చి సక్కుబాయి విడిపింపబడినత్రాటితో నాస్తంభమునకే తాను తనమహాశక్తివలన కట్టుకొనెను. అంత నాయింటివారంద రామెయే సక్కుబాయి యని తలంచుచుండిరి.

ఇట్లుండ పాండురంగపురమునకు బోయిన భజనసమాజములోనివారొక్కొక్కరు దేవాలయములోనికి బోయి పాండురంగని దర్శనము జేసికొని బయటికి వచ్చుచుండిరి.

అట్లు సక్కుబాయిగూడ లోనికిబోయి స్వామికి నమస్కరించు సరికామెకు స్వామిప్రత్యక్షమయ్యెను. అంత నామె మరణించగా నామెకళేబరమును దీసికొనిపోయి భజనసమాజమువారుమిగులవిచారముతో దహనముచేయుచుండిరి. అంత మహావిష్ణువు తనమాయచే నామెను బ్రతికించగా నామె వారందరితోను గలిసి తిరిగి తననిజస్థానమునకరిగెను. తిరిగి బ్రతికినసక్కునుగాంచిభజనసమాజమువారందరు మిగుల నాశ్చర్యపడి యామెను దీసికొనిపోయి యింటివద్దసక్కుభర్తకప్పగించి వైచిరి. సక్కుబాయి భర్తయింటిలో నొక సక్కుబాయి

స్తంభమునకు గట్టబడియుండుట బయటనుండి మరియొక సక్కుబాయి వచ్చుటగని నిజమైన సక్కుబాయి యెవ్వరో దెలియనేరక యిదియంతయు భగవంతునిమాయగా దలంచి మిగులభయకంపితుడై భగవంతుని ప్రార్థింప శ్రీమహావిష్ణువు స్తంభమునకు గట్టబడియే తన నిజరూపమును గనబర్చెను. అంత సక్కుబాయిభర్తయు, అత్తగారును, మామగారును. నామహావిష్ణువు పాదముల వ్రాలి "స్వామీ! యెఱుకలేమిచే జేసినమాయపరాధములనుక్షమించిమమ్మురక్షించుభారము మీయది" యని పరిపరివిధముల వేడికొనిరి. అంతవిష్ణుమూర్తి మిగుల కరుణించి వారి మువ్వురతో నిట్లుజెప్పెను. "మీరు మిగుల దుర్మార్గులు. పతిభక్తిగల్గి, దైవభక్తి గలిగిన యీసక్కుబాయిమిగులపుణ్యాత్మురాలు. మీరు మిగుల దుర్మార్గులై యీమెను పరిపరివిధముల బాధించితిరి." ఇంతటినుండి యీమెనుదైవసమానురాలినిగదలంపుడని వెంటనే యంతర్ధానమొందెను. అంతవారు మువ్వురు సక్కును జూచి "సక్కుబాయీ! నీవలనమాకు విష్ణువుగూడ ప్రత్యక్షమైనాడు. మాతప్పులు క్షమించి మమ్ములను రక్షించుము" అని వేడికొనగా "మీరింతగావేడికొనుటకు పనిలేదు నేను మీకందరికి గూడ దాసురాలను నాతప్పులే మీరు క్షమించవలయునని వారి మువ్వురిపాదములబడెను. అంతవారు సుఖించుచుండిరి.

వీరరాఘవదేవి చరిత్రము.

హిందూదేశము సిరులకు నాలవాలమైపాడిపంటలకునికిపట్టై భగవద్భక్తులకు స్థానమై యొప్పుచుండుట మీరందఱెఱిగినదియే. అట్టి హిందూదేశమునకు పడమటివైపున పడమటి కనుమలు (Western ghets) అనుకొండల పంక్తి గలదు. ఈపడమటికనుమలలో పుట్టి నాశి

కాత్ర్యింబకము మీదుగా నెన్నియో కొండలను, అడవులను దాటుచు శబరి, పిన్నగంగ మొదలగు నుపనదులను తనలో జేర్చికొనుచు సమస్త జీవజంతువులకును ప్రాణదానము సేయుచు తానుప్రవహించెడి పల్లపు నేలలు మైదానములు మొదలగు వానినన్నిటిని మిగుల సారవంతముగ సేయుచు గోదావరి సముద్రమును జేరుటకు ముందుగా ధవళగిరి విఘ్నేశ్వరముల మధ్య యేడు పాయలగుచున్నది. ఈయేడుపాయలను సప్త మహాఋషులు దీసికొని వెళ్ళినట్లును, ఆపాయలకు వారి పేర్లే పెట్టబడినట్లును అనేకమంది చెప్పుచుండగా మీరు వినియే యుందురు. అందులో నొక పాయకు వైనతేయమని పేరు.

పూర్వమొకప్పుడీవైనతేయపు గోదావరీతీరమం దొక నూతననగరమను పల్లెగలదు. ఆపల్లెయందొక పేదక్షత్రియుడు గలండు. ఈతడు తన గ్రామములోనే యొక క్షత్రియకన్యను వివాహము జేసికొనెను. అంత తనభార్యతాలూకు కొంతస్థిరాస్తి యాతడనుభవించుచుండెను. ఆక్షత్రియునిపేరు సులోచనుడు. ఆతనిభార్యపేరు శేషాంబ; సులోచనుడు మిగులమంచిదృష్టిగలవాడు. దానధర్మాదిగుణములు గలిగి పరులకెప్పుడుపకారము నే జేయుచు నపకారమన్న మాటయెదలంచకుండెను. శేషాంబ మిగులయమాయకురాలు; మిగుల పతిభక్తి గలిగి పతినే దైవముగ దలంచి పతిమాట కడుగుడాటకుండెను.

ఇట్లుండ కొంతకాలమున కాసతీపతుల కొక కుమారీరత్నము జననమయ్యెను. ఆమెకు వీరరాఘవదేవి యని జననిజనకు లాగ్రామదేవతపేరే నామధేయముగానిడి మిగుల నల్లారు ముద్దుగా బెంచుకొనుచుండిరి. ఇట్లుండ గొంతకాలమునకు వీరరాఘవదేవితల్లియగు శేషాంబ భర్తను బిడ్డనువిడచిభూలోకంబును విడిచి స్వర్గస్థురాలయ్యెను. పాపము తండ్రి రెండేండ్లు దాటినబిడ్డయైనను ఆమె నెట్లు పెంచగలడు. “ఆడుదానిచేతి అర్థము, మగవానిచేతి బిడ్డ నిలువజాల”

వనితాలోలు సులోచనుడు తనపినతల్లిగారింట నాబిడ్డను ఒప్పుజెప్పి తాను వెంటనే మాణిక్యాంబయను మఱియొక క్షత్రియకన్నియను పరిణయమాడెను.

వివాహమైన యొక సంవత్సరాంతమందే మాణిక్యాంబ యత్తవారింటికిఁబోయి పతితో కాపురము జేయుచుండెను. అందువలన సులోచనుడు తనచుట్టముల యింటివద్దనున్న తనకుమారీరత్నమును దీసికొని వచ్చి తనభార్యకప్పగించి జాగ్రత్తగా బెంచుమని చెప్పి తానుగూడ యామెవిషయమై బహుశ్రద్ధగా గనుగొనుచుండెను. మాణిక్యాంబ గూడ పతిమాట జవదాటక పతిని దైవసమానునిగ దలంచికొని నిత్యము నాతనినే స్మరించుచు రాఘవదేవిని గూడ జాగ్రత్తగా బెంచుచువచ్చెను. వీర రాఘవదేవితండ్రిగాని తల్లిగాని పినతల్లిగాని తానుగాని విద్యాగంధములేని వారైనను మిగుల మంచివారు. అందువలన వారినందరు మిగుల సన్మార్గులనియు దైవభక్తులనియు జెప్పుకొనుచుందురు. ఈకాలపువారివలె రాఘవదేవి చదువుకొనుట కాపూర్వకాలపు రోజులలో తమస్వగ్రామమునందు ప్రాథమికపాఠశాల లేకపోయెను. అందువలన నామె విద్యాగంధములేనిదే గాకుండ నవనాగరికురాలుగూడ గాదు. అయినప్పటికామె తనపినతల్లి వచ్చినప్పటినుండియు నామెమాటనుగాని తండ్రిమాటనుగాని జవదాటక మిగుల భయముతోను సకల వినయాదిసద్గుణములతోను ప్రవర్తించుకొనుచు తనయీడుబాలికలలో మెప్పుగాంచెను.

అంతకొన్నాళ్లకు రాఘవదేవికి యుక్తవయస్సు వచ్చినందున సులోచనుడామెకు వీలయినంత త్వరలో కల్యాణము జేయదలంచి తగిన వరునికొఱకై వెదకుచుండెను. ఇట్లుండ సులోచనునకుగల యిద్దరు సహోదరీమణులలో పెద్దయామెకు నారాయణసింగు అను కొమరుండుగలడు. నారాయణసింగుయొక్క తల్లి తఱచు సులోచ

మని వద్దకుబోయి యాతనికుమార్తెను తనకొడుకునకిచ్చి వివాహము జేయుమని ప్రార్థించుచుండెను. కాని సులోచనుడు తన ద్వితీయవివాహసమయమప్పుడే మాణిక్యాంబసోదరునకే తనకుమార్తెనిచ్చెదనని మాణిక్యాంబతండ్రికి వాగ్దానముచేసియుండెను. అయినప్పటికి సులోచనుడును మాణిక్యాంబయు గలసి తిరిగి తమకుమార్తెయగు రాఘవదేవిని నారాయణసింగునకిచ్చిన బాగుండునా లేక మాణిక్యాంబ సహోదరుడగు భాస్కరసింగున కిచ్చిన బాగుండునా? యని దీర్ఘముగ నాలోచించి యెట్టకేలకు కొంచెము విద్యగల భాస్కరసింగునకే యిచ్చి వివాహము జేయనిశ్చయించిరి. అందువలన సులోచనుని సోదరసోదరీమణులకును, అతని తదితరచుట్టములకును మిగులకోపము వచ్చినది. వివాహమునకుగూడ వారు రామనిరి. రామన్నసరేయని యా సతీపతులిరువురు దమకుమార్తె యగు రాఘవదేవిని భాస్కరసింగునకిచ్చి వివాహము జేసిరి.

వివాహమైనదాదిగ రాఘవదేవి పతినే దైవముగదలచుచు కొన్నినాళ్ళు పుట్టింటికడను మరికొన్ని దినంబు లత్తమామలకడ నుండెను. భర్త మహేంద్రివరములో విద్యయింకను నభ్యసించుచుండెను. అందువలన నాతడప్పుడప్పుడుమాత్రమే భార్యవద్దకు బోగల్గుచుండెను. ఒకసారి భాస్కరసింగునకు మిగుల జబ్బుచేసి చాలబాధపడెను. అప్పుడు రాఘవదేవి మిగుల చింతించి సరిగా అన్నపానీయాదులు ముట్టక అహర్నిశములు భర్తనే దైవముగ దలచుచు భర్తనామమే తిరుమంత్రముగ స్మరించుచు నత్తమామలకు పూజసేయుచు కాలక్షేపము సేయుచుండెను. రాఘవదేవి మిగులపతిభక్తి కలిగిన స్త్రీ యగుట వలన చుట్టుప్రక్కల యాడువాండ్రందరును మిక్కిలిగా బొగడుచుండెడివారు అత్తమామలకుగూడ పూజసేయుచు పుట్టినయింటికి మెట్టినయింటికి గూడ వన్నెతెచ్చుచుండెను. ఆమెకు పదునాఱవయేడు

రాగానే భర్తసహాయమువలనను తదితర బాలికల స్నేహమువలనను కొలదిగా అక్షరజ్ఞానము సంపాదించెను.

పిదప కొన్నాళ్ళకు భర్తయాజ్ఞానుసారముగ తనకున్న యావదాస్తియు సులోచనుని కిచ్చివైచెను. అటుపిమ్మట తనభర్త కెన్ని యోకష్టములు వచ్చెను. ఆకష్టములువచ్చినపుడు గూడభర్తతోపాటు దానుగూడ పాల్గొనుచు భర్తనే దైవముగ దలంచి భర్తనామమే తిరుమంత్రముగ స్మరించుచు భర్త దగ్గరనున్నను దూరముగానున్నను మిగుల ధైర్యముగనుండెను. భర్త ధనముగలవాడై సుఖముగనుండగా నొకస్త్రీ భర్తతో కాపురము సేయుట యొక లెక్కలోనిది కాదు. భర్త దూరముగానున్నప్పుడును, కష్టములువచ్చినప్పుడును, చేత డబ్బు లేనప్పుడును, భర్తకు జబ్బుచేసినపుడును, యెన్నియిక్కట్లు పొంది వీరరాఘవదేవివలె భర్తనే దైవముగదలంచి నిరంతరము భర్త పాదములొత్తి కాలక్షేపము జేసిన యాడుదియే మహాపతివ్రతాశిరోమణి యనందగు. ఇట్లాదంపతులవలెనే సతీపతులిర్వురును యొకరికష్టము లొకరు పాల్గొనెదరుగాక.

సతీలీలావతి చరిత్రము.

పూర్వమొకానొకప్పుడు రాజపుత్రస్థానమున నొకపట్టణములో రత్నచంద్రుడను నొక రాజపుత్రు డుండెను. అతడు కోటీశ్వరుడు. అతనిభార్య మిగుల సుగుణవంతురాలు, ఆమెపేరు లక్ష్మి. లక్ష్మిరత్నచంద్రులగర్భమున రూప్‌సింగను నొక పుత్రరత్నమును ముక్తయను నొక పుత్రికారత్నమును జన్మించిరి. లేక లేక పుట్టినబిడ్డలగుటచే జననీజనకులు వారిసిద్దరి నతిగారాబముతో బెంచుకొనుచుండిరి. తన

కుమారునియందు రత్నచంద్రునికిగల ప్రేమాతిశయములకు మేరయే లేదు. అందువలన రూప్‌సింగాగర్భశ్రీమంతునివలె మిగుల నల్లారుముద్దుగా బెరుగుచుండెను

పిదప నొకదినమున నొకసన్యాసి రత్నచంద్రునిగృహమునకు విచ్చేసి యిట్లుచెప్పెను. “రత్నచంద్రుడా! నీవు నీకొమరుని నతిగారాబముతో బెంచుచు భూమిమీదనైన దించుటలేదు. నీవెంత కోటీశ్వరుడవైనను నీకుమారుడగు రూప్‌సింగు నంతయెక్కువ ప్రేమతో బెంచిన నీకు ముప్పుతప్పకవచ్చును. నామాటలు నమ్ముము” ఈమాటలు పరిపూర్ణముగావిని రత్నచంద్రుడు దత్యుగ్రుడై కండ్లెఱ్ఱజేసి మండిపడి ద్వారమువద్దనున్న నౌకర్ల నిద్దరినిబిలిచి వారిచే యాసన్యాసి నవతలకు గెంటించివైచెను. అంత క్రమక్రమమున రూప్‌సింగున్ను ముక్తయున్ను దినదినప్రవర్ధమానులై శుక్లపక్షచంద్రునివలె బెరుగుచు నెల్లవిద్యలయం దారితేరుచుండిరి.

ఇట్లుండ గొంతకాలమునకు రూప్‌సింగునకు వివాహకాలమాసన్నమయ్యెను. అంత మఱియొక రాజపుత్రునికొమార్తెయగులీలావతిని, మిగుల సౌందర్యవతిని, పరమపతివ్రతను, సకలసద్గుణవంతురాలిని, యెల్లవిద్యలయందాఱితేరినయామెను వివాహము జేసిరి.

ఆగ్రామములోనే కామకళయను నొకవేశ్యారత్నముండెను. వేశ్యలెంతెంతపనులుజేసి సంసారులను సన్యాసులుగాను పాదుపాలను ఫకీరులనుగాను జేసెదరో మనమందరమెఱిగిన సంగతియే. అటులే కామకళగూడ ననేకులను తనవలలోవేసికొనుచు నున్నంతవరకు డబ్బుతోడివైచుచు, డబ్బంతయు సెలవైపోగానే పెండ్లాము మెడలోని పుస్తెపూసలనుగూడ నమ్మించుచు చివరకు డబ్బంతయు లాగివేయబడిన వానిని తనయింటికి రానీయక తిరిగి క్రొత్తస్నేహితులను తనవద్దకు రప్పించుకొనుచు వారినిగూడ నట్లే ప

బాధవించి పంపుచువచ్చుచుండెను. ఇవ్విధంబున నామె యనేకుల యాస్తులనమ్మించి ఫకీరులనుగా జేసినది. వారిలో స్వార్థుడను వాడొకడు. ఈస్వార్థుడు రూప్‌సింగునకు బరమమిత్రుడు. స్వార్థుడు తనడబ్బంతయు కామకళకు బెట్టివేసినందున తనచేత నొక్క-దమ్మిడిగూడ లేక కామకళయింటికి రానివ్వనందున నామెయనుగ్రహము తిరిగి సంపాదించుటకై కోటీశ్వరుని కొమరుండగు రూప్‌సింగు నామెయొద్దకు దోడ్కొనిపోయి యామెమాయ యనువలలో దగుల్కొనజేసెను.

కామకళయొక్క మోహావికారపుచేష్టలున్న నామె మందిరమున్న జూచినంతనే రూప్‌సింగునకు శరీరము పరవశమైపోయెను. అప్పటినుండియు రూప్‌సింగు కామకళకు బానిసీడై వర్తించుచు తన నతిని, జననీజనకులను గూడ మరచిపోయి యావెలయాలియింటిలోనే కాలముగడపుచు తనయొడలినున్న యాభరణాదులనెల్లనమ్మి యామెకిచ్చుచు దుష్టబుద్ధియగు స్వార్థుడను తనస్నేహితునిమాటలకు గూడ లోనై సొమ్మంతయు దుర్వ్యయము చేయుచు వచ్చెను.

ఇది యిట్లుండ నొకనాడు మనోహరుడను నొక గొప్పవర్తకుడు తనవ్యాపారమునందు సొమ్మంతయు గోలుపోయి తనవృత్తాంతమును తనసొమ్ముపోయినవిధమునంతయు పూసగుచ్చినట్లు రత్నచంద్రునితో మనవిజేసి యకోటీశ్వరునివద్ద నూడిగము సేయుటకై ప్రవేశించెను. అప్పటినుండియు గొప్పవర్తకుడైన మనోహరుఁడొక బానిసవానివలె రత్నచంద్రునియొద్ద నౌకరీచేయుచుండెను.

ఈకథ యిట్లుండ మనము మరియొకసారి రూప్‌సింగువద్దకుపోవలసి యున్నది. అచ్చట రూప్‌సింగు వేశ్యాలోలుడై కామకళవలలో జిక్కి స్వార్థుని యాలోచనలకు లోనై తనవద్దనున్న డబ్బంతయు వెచ్చించివేసిన ట్లిదివరలోనే మీకు జెప్పియుంటిని. పిదప రూప్‌సింగు వద్ద నొక్క-కానుగూడ లేకపోయెను, అంత కామకళ సొమ్ముతీసికొని

వచ్చినగాని తనయింటికి రావలదని పంపివేయగా రూప్‌సింగునకు తుదకు సొమ్ము మెక్కువవసరమైనందున తనయింటికే యొకయర్ధరాత్రింబున దొంగతనమునకై పోయెను. అట్లుపోయి రూప్‌సింగు తనగృహమందే దొంగతనమునకై ప్రయత్నముచేయుచుండగా తండ్రియగు రత్నచంద్రుడు లేచి ఎవరోదొంగయని తరుమబోగా రూప్‌సింగు, భార్య గదిలో బ్రవేశించి భార్యపాదములంబడి యెట్లులైన తన్ను దాచుమని బ్రతిమాలుకొనెను. మహాపతివ్రతాశిరోమణియగు లీలాపతి తానప్పుడు తన పతిని దాచినచో దొంగతనమునకు తాను తన పతికి సహాయము జేసినట్లగునని హితబోధచేసి తనవద్దనున్న యాభరణములలో నెక్కువఖరీదు గలదియగు తనకంఠహారము తీసియిచ్చి రూప్‌సింగును వెడలిపొమ్మని బ్రతిమాలుకొనెను.

ఇంతలో తండ్రియగు రత్నచంద్రుడు దొంగను వెదకుచు వచ్చి రూప్‌సింగును బట్టుకొని తనచేతనున్న ఖడ్గముతో వానిని బాదబోయెను. అంత రూప్‌సింగు సహోదరియగు ముక్తయున్ను తల్లియగు లక్ష్మియున్ను రత్నచంద్రుని పరిపరివిధముల ప్రార్థించి వానిని పొడువకుండజేసిరి. గాని తండ్రి ప్‌సింగును తత్క్షణము యింటినుండి వెడలగొట్టించి యిక యెన్నటికిని తనగుమ్మ మెక్కవలదని యాజ్ఞాపించెను.

రూప్‌సింగు స్నేహితుడగు స్వార్థుడు తానుగూడ రూప్‌సింగుతో వాతనియింటికి దొంగతనమునకైపోయి బయిట వేచియుండి రూప్‌సింగుయొక్క భార్యను, చెల్లెలగు ముక్తను, జననీజనకులను గాంచినాడు గావున ముక్తనుమోహించెను. అయినప్పటికిని అప్పుడాతడేమియు చేయక తనయింటికరిగి యెట్లయిన ముక్తనెత్తుకొనిపోవుటకై తగినప్రయత్నము జేయుచు, కొన్నాళ్లకొక యాలోచన జేసెను. ఆయాలో

చన యెద్దియున, రూప్‌సింగువకు ప్రాణముమీదికివచ్చినట్లును తత్‌
ణామే బయలు దేరి రావలెననియును ప్రయాణమై సిద్ధముగానుండిన
యెడల స్వార్థుడను తన స్నేహితునిచేత మోటారుకారు పంపుచున్న
ట్లును, యిందున కెంతమాత్రమును సు స్తీచేయనలదనియును, రూప్‌సిం
గిచ్చినట్లొక దొంగ జెల్ళిగామిచ్చి, యామరునాడొక మోటారుబండిని
తానేదీసికొనిపోవునట్లును నిర్ణయించుకొని అట్లే రూప్‌సింగుజబ్బుగా
నుండి యామెనురమ్మన్నట్లు దొంగజెలిగాత్రముకల్పించి యామెను
మోసపుచ్చుటకై మరునాడొక మోటారుబండిమీద తానే బయలు
దేరివచ్చి తనవద్దనుంచి యింకొక యుత్తరమునుగూడ తీసియిచ్చి తత్‌
ణామే బయలుదేరుమని ముక్తను ప్రోత్సహించి తన మోటారుకారుపై
గూర్చుండబెట్టుకొని తీసికొనిపోయెను.

రత్నచంద్రునినౌకరగు మనోహరుడు యీసంగతి తెలిసికొ
తానొక మోటారునువేసికొని స్వార్థుని బట్టుకొనుటకై వెనుకనే
బయలుదేరెను. ముందు స్వార్థుడు, ముక్తయున్నకారును, వెనుక మ
నోహరునికారును పోవుచుండగా యేలాగుననో కష్టపడి స్వార్థునికా
రునాపించి ముక్తను తన మోటారుబండిపై గూర్చుండబెట్టుకొని తిరిగి
వడిగావచ్చుచుండగా తనకారొక బ్రిడ్జిపైనుండిపోవలసివచ్చెను. అప్పు
డు మనోహరుడు మోటారుసహా బ్రిడ్జిపైనుండి నదిలో పడిపోయెను
గాని యింతయెరిగిన వాడగుటవలన ముక్తనుగూడ దీసికొనియొట్టులో
వచ్చి యొడ్డు జేరుకొని అచ్చటనుండి యొక అద్దెకారుమీద యింటికి
బోయి ముక్తనామెతండ్రి వశమునకప్పగించెను.

పిమ్మట గొన్నిదినంబులకు రూప్‌సింగు నెట్లయిన బాగుచేయ
దలంచి మనోహరుడు రత్నచంద్రునితో తన మనస్సులోనిసంగతి
జెప్పి యాతని యనుమతిపైని మారువేషముతో రూప్‌సింగువద్ద నౌక
రుగా జేరెను.

అట్లు జేరి మనోహరుడు రూప్‌సింగున కనేకహితబోధలను జేయుచు నెట్లయిన కామకళను విడిచి తనభార్యయగు లీలావతివద్దికి వెళ్ళుమని బోధించుచువచ్చెను గాని యాతడు వినడయ్యెను. తిరిగి తనవద్దనున్న ధనమంతయు నెలవుజేసినందున కామకళ యాతని తిరిగి వెడలగొట్టెను. అప్పుడట్టకేలకు మనోహరుడాతని నొప్పించి తనభార్యయగు లీలావతి మిగుల పతివ్రతామణియు అట్టిపతివ్రతలను హింసించినవారు తప్పక నరకమున కేగుదురనియు జెప్ప యాతడందులకొంతయు సంతసించి తాను తిరిగి యింటికి వెడలినచో తన జననీజనకులు నిందించెదరని చెప్ప భయపడవలదని మనోహరుడు ధైర్యముజెప్పి రత్నచంద్రునియింటికిగొనిపోయి విడిచిపెట్టెను. మహాపతివ్రతాశిరోమణియగు సతీలీలావతి యింతవరకెంతయో నోపికతో తనభర్తయొక్క గుణమును మంచిమార్గమునకు రప్పించుమని యనేకదినములు నిద్రాహారపానీయములు మాని భగవంతునిగురించి తపస్సుచేసినందుననే తనభర్తకు గుణముమరలి తిరిగివచ్చి యామెనికపీడకుండెను.

పద్మినీదేవిచరిత్రము

మనహిందూదేశమున మొట్టమొదట నార్యులు ద్రావిడులు నివసించుచుండిరి. పిమ్మట మొగలాయీలు, సిక్కులు, తురకలుగూడ వచ్చి వారే రాజులై పరిపాలించుచుండిరి. మహమ్మదీయులు రాజ్యమేలుకాలములోనే రాజపుత్రులుగూడ కొన్నికొన్నిప్రదేశములకు రాజులైయుండిరి. ఆదినములలో హిందూమహమ్మదీయులకు గలిగిన కక్షలకు మేరయేలేదు. మహమ్మదీయప్రభువులలో గొందఱు హిందూదేవాలయములను నాశనముజేసి వాటిస్థానమందు మసీదులను గట్టించియు పట్టణములను కొల్లగొనియు హిందూకన్యకలను చెఱబట్టి

యు, హిందువులను తమమతములో గలియుటకై మొదల శిక్షించియు జుట్టు పన్ను (జిజియా) వేసియు హిందువుల ననేకవిధముల హింసించు చుండిరి.

తరువాత గొన్ని వందలసంవత్సరములకు ఐరోపాఖండమునుండి యాంగ్లేయులు, ఫ్రెంచివారు, డచ్చివారు, పోర్చుగీసువారు మొదలగు ననేకులు వర్తకమునకై మనహిందూదేశమునకు వచ్చిరి. కాని ఆంగ్లేయవర్తకసంఘమువారి బలపరాక్రమములవలనను యుక్తివలన ను వారినందరిని బాఱదోలి తామే ప్రభువులై దేశమం దెల్లెడలను శాంతిని నెలకొల్పిరి. బ్రిటిష్ ప్రభుత్వము వలన హిందువులు సుమారు మూడువందల యేబది యేండ్లనుండి యనుభవించుసుఖము లిన్ని యన్నిగావు. ఇంగ్లీషువారు హిందూదేశమునకు వచ్చినతరువాతనే గాదా మనము కలనైనజూడని వింతలనేకములు జూచుచున్నాము. పొగబండ్లు, పొగయోడలు, గ్రామఫోనులు, మోటారుబండ్లు, సైడ్ కారులు. బియ్యపుఫేక్టరీలు, ట్రాంబండ్లు, విద్యుచ్ఛక్తిదీపములు, ఎల క్ట్రిసిటీపంకాలు, కాగితములు, ఫౌన్ టెన్ పెనిలు పేపరుమిల్సు, బట్టల మిల్లులు, పిండిమిషనులు, బట్టలుకుట్టుయంత్రములు, రాజబాటలు, వంతెనలు, ఆనకట్లు, పోస్టాఫీసులు, టెలిగ్రామాఫీసులు, పోలీసుస్టేష నులు మొదలగు వింతవింతలగు తదితరము లెన్నియో తెల్లదొరలు వచ్చినతరువాతనే గాంచుచుంటిమి. ఇవిగాక నూతనముగా వాయు విమానములు, ఫొటోగ్రాఫులు, తీగలేనితంతులు. నీళ్లలో మునిగిపో యెడియోడలు గూడ గనిపెట్టిరి.

ఇది యిట్లుండ ఉత్తరహిందూస్థానమున మేవాడ్ అను దేశము నకు ముఖ్యపట్టణమగు చిత్తూరును పదమూడవశతాబ్దము చివర భీమ సింగు అను రాజపుత్రుడు పరిపాలించుచుండెను. చిత్తూరు రాణాను జాగరూకతతో ప్రజలసౌఖ్యములరయుచు రాజ్యముచేయు భీమసింగు

యును రాజపుత్రస్త్రీని వివాహము చేసికొనెను. పద్మిని మిగుల ందర్యవతి. రూపమున రతీదేవిని జంపి జన్మించినట్లుండెను. ఆమె ముగము చంద్రబింబమువలె నుండెను. కన్నులు పద్మములవలె నుండెను. చెవులు శ్రీకారములవలె, ముక్కు తిలపుష్పమువలెను, పలువరుస మంచిముత్యములవలెను, గాన్పించుచుండెను. ముంగురులు నవమేఘునివింటివారివలె నుండెను. పానీయము గ్రోలునప్పు డామె కంఠంబునందునీడ గాన్పించుచుండెను. నడుము బహుసన్నమై యొప్పుచుండెను. తొడ లరటిబోదెలను మించి యుండెను. అనాతినడకలం దేనుగుగున్ను గోలియుండెను. ఇదియుదియనవేలయామె సౌందర్యమును వర్ణించుటకు వేయినాలుకలుగల యాదిశేషునికైనను తరముగాదు. అట్టిసమయమున పద్మినిని వర్ణించగలుగుటకు నేనెంతటివాడను ? ఆవిగ్రహమును చూచి తీరవలయునే గాని వర్ణించనాకలవిగాదు. ఇట్టియందము తనపట్టపు దేవితో భీమసింగు సుఖముగ కాలము బుచ్చుచు రాజ్యమేలుచుండెను.

అంత గొన్నాళ్లకు ఢిల్లీసుల్తాను అగు అల్లా—ఉద్—దీన్ను తురక తేడా భీమసింగుపైకి యుద్ధమునకుబోయి చిత్తూరును ముట్టడించెను. అట్టిసమయములో నాసుల్తాను భీమసింగుభార్యయగు పద్మిని మిగుల చక్కనిది యని యెఱింగి యెట్లయిన నామెను జూడ గోరిక వొడమినందున భీమసింగును బిలిచి "రాజా! నీభార్యయగు పద్మిని నొక్కసారి నాకు జూపినచో నే నీకోటముట్టడివదలి నాసైన్యములను కల్పికొని ఢిల్లీకి బోయెదను. మఱియు శత్రులు నీమీదికి దాడి వెడలినప్పుడు ఢిల్లీనుంచి నేను సైన్య సమేతుడనై వచ్చి నీకు సహాయము జేయుచుండును" అనిచెప్ప భీమసిం హ్యుగ్రుడై మండిపడి తన భార్య నాసుల్తానుకు జూపించుట కొప్పుకొనలేదు. అంత సుల్తాను నిముఖము ప్రత్యక్షముగ జూపుటకు పాతివ్రత్యభంగ మని

ల్లకీ యొక్కంటికి 12 మంది వంతున 700 పల్లకీలను 8400మంది మో
కొని వచ్చిరి. యుద్ధనిపుణులైన నాచెలికత్తెలు 700 మంది ప్రాణము
కుదెగించి యుద్ధముచేయుటకుసిద్ధమై నావెంటవచ్చిరి. ఇప్పుడు నను
సాగనంపుటకువచ్చిన చెలికత్తెలను కొందరినితిరిగిపంపి వేయుచున్నా న
మీరొకనారీమణివేషము వేసికొని తప్పించుకొని కోటలోబ్రవేశిం
యర్ధరాత్రింబున హఠాత్తుగా అల్లాయుద్దీనుయొక్క సైన్యముమీద
డవలెను. మేమును ఇక్కడనుండి వారిని దాకెదము. ఈవిధమున మ
ము జేసినచో మనసైన్యములమధ్యబడి తురకసైన్యములు మడియుగ
వు. నాథా ! కానికాలమువచ్చినప్పుడు కొంచెమొదిగియున్న కార
హాని లేదు గావున మీరీపట్టుచీరనుధరించి యీనగలను బెట్టుకొనుచు

ఈమాటలన్నియు విని భీమసింగామెపన్నుగడకు సంతసించి
వాడయ్యెను. తానుస్త్రీవేషముధరించుట కిష్టపడకపోయెను. ఎటు
పద్మినియొప్పించెను.

పిదప వారుదన్నిన వ్యూహముప్రకారము భీమసింగు తప్పిం
కొని పారిపోయెను. ఈసంగతి అల్లాయుద్దీను కోటనెక్కువ కట్టుదిట్ట
గా ముట్టడి వేసియుండెను. ఆనాటిరాత్రి 12 గంట లగునరికి పద్మి
హెచ్చరిక చేతను బయటనుండి భీమసింగుహెచ్చరిక చేతను రాజపుత్రసై
న్యము మహమ్మదీయసైన్యములపైబడి హాహాకారముగా బోరాడి మహ
మ్మదీయసైన్యములను చెల్లాచెదరుగావించిరి. అల్లాయుద్దీను తనసైన
ముల విడనాడి ప్రాణమున్న నువ్వుతిని బ్రతుకవచ్చునని పారిపోయెను
అంత పద్మినీ భీమసింగులు సుఖంబుగ రాజ్యమేలి కొన్నాళ్లకు స్వ
మందిరి.